మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక :201 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మంగళవారం 20-10-2026 పేజీలు 15 వెల 5/-

త్వరలోనే పారిస్ ముస్లిం నగరంగా మారుతుంది

ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 18 :మీడియా టుడే

ఫ్రాన్స్‌లో నిరసనలు, హింసాత్మక ఘటనలు కొనసాగుతున్న నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పారిస్ త్వరలో ముస్లిం నగరంగా మారుతుందని వ్యాఖ్యానించారు. ఫ్రాన్స్‌లో చోటుచేసుకుంటున్న అల్లర్లకు వలస విధానాలే కారణమని ఆరోపించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ సరిహద్దులను కట్టుదిట్టం చేయాలని సూచించారు. ఫ్రాన్స్‌లో ఇటీవల జరిగిన నిరసనలు, హింసాత్మక ఘటనలపై ట్రంప్ స్పందించారు. ఈ పరిణామాలకు పాఠశాలలు లేదా ఇతర అంశాలు కారణం కాదని, వలసలే ప్రధాన కారణమని పేర్కొన్నారు. ఫ్రాన్స్‌లోకి ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలను అనుమతించడం పెద్ద తప్పిదమని గతంలోనే మాక్రాన్‌కు చెప్పినట్లు వెల్లడించారు. 'పారిస్ త్వరలోనే ముస్లిం నగరంగా మారబోతోంది. అది మనం కోరుకున్నది కాదు' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. అమెరికా తన సరిహద్దులను కట్టుదిట్టం చేసుకుందని, ఫ్రాన్స్ కూడా అదే విధంగా వ్యవహరించాల్సి ఉందని అన్నారు. యూరప్ దేశాలు తమ సరిహద్దులను కట్టుదిట్టం చేయాలని ట్రంప్ సూచించారు అక్రమ వలసలను అరికట్టడంతో పాటు నేరాలకు పాల్పడేవారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. లేదంటే యూరప్ తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఫ్రాన్స్‌లో జీవన వ్యయం, ధరల పెరుగుదల వంటి అంశాలపై ఇటీవల నిరసనలు జరిగాయి. పారిస్‌తో పాటు ఇతర నగరాల్లోనూ ఆందోళనలు చోటుచేసుకున్నాయి. కొన్ని ప్రాంతాల్లో నిరసనలు హింసాత్మకంగా మారడంతో దుకాణాలు, ఇతర ఆస్తులకు నష్టం వాటిల్లింది.

సైన్యానికీ సొంత సమాచార ఉపగ్రహం

2028లో 'జీశాట్-7బీ' ప్రయోగం

మారుమూల ప్రాంతాల్లోనూ నిరంతర సమాచారం

యుద్ధం, సరిహద్దు ఉద్రిక్తతల వేళ ఉపయుక్తం

న్యూఢిల్లీ, అక్టోబరు 19: మీడియా టుడే

మారుమూల సరిహద్దు ప్రాంతాల్లోనూ మన సైనికులకు నిరంతర సమాచార వ్యవస్థ అందుబాటులోకి రానుంది. భారత ఆర్మీ కోసం ప్రత్యేకంగా రూపొందిస్తున్న తొలి కమ్యూనికేషన్ ఉపగ్రహం 'జీశాట్-7బీ' త్వరలోనే అంతరిక్షంలోకి దూసుకెళ్లనుంది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) 2028 మధ్య నాటికి ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించనుంది. ఇది అందుబాటులోకి వస్తే మారుమూల సరిహద్దు ప్రాంతాలు, అత్యంత క్లిష్టమైన భూభాగాలు, పర్వత ప్రాంతాల్లోనూ సైనికులకు అత్యంత సురక్షితమైన, నిరంతర సమాచారాన్ని అందించవచ్చని ఉన్నతాధికారులు సోమవారం తెలిపారు. వైమానిక దళం, నౌకాదళంలా భారత సైన్యానికి ప్రత్యేకంగా కమ్యూనికేషన్ శాటిలైట్ లేదు. ప్రస్తుతం సైన్యం తన కమ్యూనికేషన్ అవసరాల కోసం వాయుసేనకు చెందిన జీశాట్-7ఏపైనే ఆధారపడుతోంది. జీశాట్-7బీ అందుబాటులోకి వస్తే ఆర్మీకి పూర్తిగా సొంత నెట్‌వర్క్ లభిస్తుంది. 2023 మార్చిలో రక్షణ మంత్రిత్వశాఖ ఈ ప్రాజెక్టు కోసం ఇస్రో వాణిజ్య విభాగమైన 'న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్'(ఎన్ఎస్ఐఎల్)తో సుమారు రూ.3వేల కోట్ల విలువైన ఒప్పందం కుదుర్చుకుంది. దాదాపు 5 టన్నుల బరువుండే ఈ జియోస్టేషనరీ ఉపగ్రహం భారత్‌కు చెందిన అత్యంత భారీ కమ్యూనికేషన్ శాటిలైట్లలో ఒకటిగా నిలవనుంది. యుద్ధ సమయాల్లో లేదా సరిహద్దుల వద్ద ఉద్రిక్తతల వేళ బలగాల మధ్య సమర్థవంతమైన కమ్యూనికేషన్ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఇది దోహదపడుతుంది.

వాయుసేనకు కోసం జీశాట్-7సీ

గతవారం రక్షణ మంత్రిత్వ శాఖ భారత వాయుసేన అవసరాల నిమిత్తం మరో ప్రత్యేక కమ్యూనికేషన్ ఉపగ్రహం 'జీశాట్-7సీ' కోసం ఎన్ఎ?సఐఎల్‌తో రూ.2,563 కోట్ల విలువైన ఒప్పందం చేసుకుంది. ఈ ఉపగ్రహం వైమానిక దళానికి నిరంతరాయ కమ్యూనికేషన్ సామర్థ్యాన్ని కల్పిస్తుంది. కాగా, ఇస్రో గత నవంబరులో నేవీ అవసరాల కోసం 'జీశాట్-7ఆర్' కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని ప్రయోగించింది. స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన ఈ శాటిలైట్ యుద్ధనౌకలు, విమానాలు, జలాంతర్గాములు, సముద్ర కార్యకలాపాల కేంద్రాల మధ్య నిరాటంకమైన, సురక్షితమైన సమాచారాన్ని చేరవేయడంలో సహాయపడుతోంది.

'సర్'లో బీజేపీ వ్యతిరేక ఓట్లే తొలగిస్తున్నారు

ఇప్పటికే 13 కోట్ల మందివి తొలగింపు: మల్లు రవి

హైదరాబాద్, అక్టోబరు 19 మీడియా టుడే

సర్ ప్రక్రియలో బీజేపీ వ్యతిరేక ఓట్లను మాత్రమే తొలగిస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి ధ్వజమెత్తారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించారన్నారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మల్లు రవి మాట్లాడుతూ.. ఎల్‌నినో పరిస్థితి ప్రభుత్వం సృష్టించింది కాదని, ఇలాంటి సూపర్ ఎల్‌నినో 150 ఏళ్ల కిందట వచ్చిందన్నారు. ఎల్‌నినోను ప్రభుత్వం, ప్రజలు కలిసి ఎదుర్కొనాలని, రైతులు పంటలను ఆచితూచి వేసుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ రోజుకో ప్రెస్‌మీట్‌తో ప్రచార ఆర్భాటం చేస్తున్నారని.. నిజంగా ఆయన దగ్గర ఆధారాలుంటే కోర్టులను లేదా దర్యాప్తు సంస్థలను ఆశ్రయించాలని పశుగణాభివృద్ధి సంస్థచైర్మన్ డాక్టర్ చరణ్ కౌశిక్ యాదవ్ అన్నారు. మ్యాక్సిబియాన్, మైండ్‌వాల్స్, మెడికోవర్ అంశాల్లో సీఎం రేవంత్ కుటుంబ సభ్యులపై క్రిశాంక్ చేస్తున్న ఆరోపణలు నిరాధారమని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

భారత్‌ను అరాచకత్వం నుంచి కాపాడండి

భారత సంతతి విద్యార్థులు, పరిశోధకుల పిలుపు

సీఈసీ వ్యతిరేక నిరసనలకు ఖండన

న్యూఢిల్లీ, అక్టోబరు 19 : మీడియా టుడే

భారత ఎన్నికల కమిషనర్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు జరుపుతోన్న నిరసనలను 27 దేశాల్లోని పలు విశ్వవిద్యాలయాలకు చెందిన 400 మంది విద్యార్థులు, పరిశోధకులు, మాజీ విద్యార్థులు ఖండించారు. ఈ నిరసనలు భారతరాజ్యాంగ సంస్థలు, ప్రజాస్వామ్య ప్రక్రియలకు విశ్వసనీయత లేకుండా చేసే ప్రయత్నమేనని పేర్కొన్నారు. 'భారత్‌ను అరాచకత్వం నుంచి కాపాడండి' అని పేరు పెట్టిన ఒక సంయుక్త ప్రకటనపై సంతకం చేసిన వీరంతా.. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలను నాశనం చేసేందుకే కొందరు వీధుల్లోకి వచ్చి అరాచకంగా నిరసన ప్రదర్శనలు జరుపుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్నామనే నెపంతో కూలగొట్టే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇందుకు కోర్టుల పరిధిలో ఉన్న అంశాలను ఆయుధాలుగా చేసుకొని దేశ ప్రజాస్వామ్యంపై విష బీజాలు నాటుతున్నారని ఆరోపించారు. ఆపై ప్రజాస్వామిక పాలనపై ఎప్పుడూ నమ్మకం లేని అరాచక శక్తులు వీధుల్లోకి వచ్చి అల్లరి చేస్తున్నాయని విమర్శించారు. అదీ ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్నామనే నెపంతో చేయడం విచిత్రమని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. భారతీయులుగా ఈ

పరిస్థితులపై తాము తీవ్రంగా ఆందోళన చెందుతున్నామని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం గత ఏడు దశాబ్దాల్లో భారత ప్రజాస్వామ్యం తన బలాన్ని అనేక సార్లు నిరూపించుకుందని, ఆయా రాజ్యాంగ సంస్థలు తమ బాధ్యతలను ఎంతో మెరుగ్గా నెరవేర్చుతూనే ఉన్నాయని వివరించారు. దేశంలో ఎప్పుడూ శాంతియుతంగా అధికార మార్పిడి జరగడమే దీనికి స్పష్టమైన నిదర్శనమని(హాల్‌మార్క్) ఆ ప్రకటనలో తెలిపారు.

కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద కాఫర్ డ్యామ్ నిర్మించండి

రైతులకు మేలు చేయకపోతే పోరాటాలు తప్పవ్ : కవిత

మహదేవపూర్, అక్టోబరు 19: మీడియా టుడే

రాష్ట్రంలో కరువు పరిస్థితులను ఎదుర్కొని రైతులకు మేలు చేయాలంటే.. కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద 93 మీటర్ల ఎత్తులో కాఫర్ డ్యామ్ నిర్మించి ప్రాణహిత నీళ్లను మళ్లించాలని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధినేత్రి కల్వకుంట్ల కవిత ప్రభుత్వానికి సూచించారు. నవంబరులోగా కాఫర్ డ్యామ్ నిర్మించాలన్నారు. రైతుల తరఫున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని, వినకపోతే ప్రభుత్వం మెడలు ఎలా వంచాలో తమకు తెలుసని వ్యాఖ్యానించారు. భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సోమవారం ఆమె సందర్శించారు. గోదావరి నీటి ప్రవాహాన్ని పరిశీలించిన అనంతరంపవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కాఫర్ డ్యామ్ నిర్మాణం ఎక్కడ చేపట్టవచ్చో... దాని ద్వారా ఎలాంటి ప్రయోజనం ఉంటుందో వివరించారు. కేవలం రూ. 25 కోట్లు ఖర్చు చేస్తే నెలన్నర రోజుల్లో నిర్మాణం పూర్తి చేయొచ్చన్నారు. మేడిగడ్డ బూచిని చూపి రైతులకు నష్టం చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. కరువు కోరల్లో చిక్కుకున్న రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు నిపుణులతో మాట్లాడి కాఫర్ డ్యామ్ నిర్మాణమే సరైన పరిష్కార మార్గమని గుర్తించామన్నారు. సంబంధిత సాంకేతిక అంశాలను ప్రభుత్వానికి వివరిస్తామన్నారు. తమ సూచనను ప్రభుత్వం పరిశీలించాలని, ఏవైనా మార్పులు ఉన్నా తాము అంగీకరిస్తామని అన్నారు.

వియత్నాంకు రాహుల్!

'సర్' ఆందోళనలు జరుగుతుండగా వెళ్లడంపై బీజేపీ ఎద్దేవా

న్యూఢిల్లీ, అక్టోబరు 19: మీడియా టుడే

కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ వియత్నాం పర్యటనకు వెళ్లారు. ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ (సర్)కు, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్‌కు వ్యతిరేకంగా ఆయన పార్టీ దేశవ్యాప్తంగా ఉధృత స్థాయిలో ఆందోళనలు చేస్తుంటే.. ఆయన మాత్రం విదేశాలకు విహార యాత్రకు వెళ్లారంటూ బీజేపీ ఎద్దేవాచేసింది. ఆదివారం గోవాలో సర్‌కు వ్యతిరేకంగా జరిగిన బహిరంగ సభలో రాహుల్ పాల్గొన్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం ఢిల్లీ నుంచి ఆయన వియత్నాం రాజధాని హనోయ్‌కు బయల్దేరి వెళ్లినట్లు విశ్వసనీయంగా తెలిసింది. అక్కడకు వ్యక్తిగత పర్యటన నిమిత్తం వెళ్లారా.. ఏవైనా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్లారా అనే విషయమై కాంగ్రెస్ ఎలాంటి అధికార ప్రకటనా విడుదల చేయలేదు. ఈ ఏడాది జనవరిలో కూడా ఆయన వియత్నాం వెళ్లివచ్చారు. వాస్తవానికి ఆయన విదేశీ పర్యటనలు ఎప్పుడూ

చర్చనీయాంశమే. అక్కడ ఆయన ప్రధాని మోదీ, ఎన్‌డీఏ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తే.. విదేశీ గడ్డపై దేశ ప్రతిష్ఠను మసకబారుస్తున్నారని బీజేపీ విమర్శిస్తుంటుంది. తాజా పర్యటననూ తప్పుబట్టింది. 'పనిచేయడం కంటే విహారాలపైనే ఆయనకు మక్కువ ఎక్కువ. అక్కడ సెలవులు బాగా ఎంజాయ్ చేసి వస్తారు. వచ్చాక ఓట్ల చోరీ అని కేకలు వేస్తుంటారు' అని ఆ పార్టీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ సోమవారం 'ఎక్స్'లో ధ్వజమెత్తారు. ఈ నవరాత్రి సమయంలో ఆయన విదేశాలకు విహారానికి వెళ్లారా.. లేక కుట్రదారులతో భేటీకి వెళ్లారా అనేది కాంగ్రెస్ బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

గ్రామాల్లో తాగునీటి సమస్య రావొద్దు: సీతక్క

హైదరాబాద్, అక్టోబరు 19 : మీడియా టుడే

రాష్ట్రంలో కరువు పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించి... గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా కృషి చేస్తానని మంత్రి సీతక్క తెలిపారు. ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు తగిన చర్యలపై సిఫారసు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీలో తనను సభ్యురాలిగా నియమించిన నేపథ్యంలో... పల్లెల్లో జల సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని సోమవారం మంత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వేసవికి ముందే నీటి సమస్యలు గుర్తించడం, అందుబాటులో ఉన్న నీటివనరులను సమర్థంగా వినియోగించుకోవడంతో పాటు... ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందేలా అన్నిశాఖల సమన్వయంతో పనిచేస్తామని సీతక్క వెల్లడించారు. కాగా, ఎల్‌నినో ప్రభావంతో తాగునీరు, విద్యుత్తు కొరత రాకుండా జిల్లా, మండల స్థాయిల్లో ప్రత్యామ్నాయ ప్రణాళికలను రూపొందించుకోవాలని సీఎస్ సంజయ్ జాజు సూచించారు. ఎల్‌నినో నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలకు ప్రభుత్వం నియమించిన సీనియర్ ఐఏఎస్ అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పరిశ్రమలకు ఎలాంటి విద్యుత్తు కోతలను అమలు చేయడం లేదని, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్తును పొదుపుగా వినియోగించాలని ఆయన సూచించారు.

ఆర్టీసీ చైర్మన్‌గా బొంతు రామ్మోహన్!

దసరా తర్వాత ఉత్తర్వులు వెలువడే అవకాశం

హైదరాబాద్, అక్టోబరు 19 : మీడియా టుడే



రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) చైర్మన్‌గా బొంతు రామ్మోహన్‌ను నియమించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆర్టీసీ చైర్మన్ పదవీ ఖాళీగానే ఉంది. త్వరలో ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ చేపట్టాల్సి ఉన్నందున సంస్థ చైర్మన్ నియామకంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఒకటి, రెండు పేర్లు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నప్పటికీ బొంతు రామ్మోహన్‌వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలిసింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు దసరా పండుగ తర్వాత వెలువడే అవకాశం ఉంది. కాగా, ప్రస్తుతం ఆర్టీసీ వైస్ చైర్మన్, ఎండీ ఆధ్వర్యంలోనే కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. అయితే, సంస్థకు, ప్రభుత్వానికి మధ్య కీలకంగా ఉండే చైర్మన్ పదవి ఖాళీగా ఉండడం, గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతిచ్చిన కార్మిక సంఘం ఆశించిన ఫలితాలు సాధించకపోవడం వంటి పరిణామాల దృష్ట్యా చైర్మన్ నియామకం తర్వాతే ఉద్యోగుల విలీనం చేపట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది.

సద్దుల బతుకమ్మ ఆడుతూ.. వేర్వేరు ఘటనల్లో ఇద్దరి మృతి

ఖమ్మంలో 55 ఏళ్ల మహిళ... డీజే హోరే కారణం?

ఆసిఫాబాద్ రూరల్‌లో తీవ్ర అస్వస్థతతో యువతి

ఆసిఫాబాద్ రూరల్, అక్టోబరు 19: మీడియా టుడే

సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా ఆదివారం రెండు వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మహిళలు మృతిచెందారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం అప్పలనర్సింహాపురం గ్రామానికి చెందిన యలగాల భారతి (55)కి భర్త, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. పండుగకు తమ పుట్టిల్లయిన చెర్వుమాధారం గ్రామానికి భారతి వచ్చింది. ఆదివారం రాత్రి ఊర్లో నాలుగు వర్గాల వారు డీజేలతో పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఓ వర్గానికి చెందిన సద్దుల బతుకమ్మ ఉత్సవాలకు తమ బంధువులతో కలిసి భారతి హాజరైంది. తోటి మహిళలతో కలిసి భారతి డ్యాన్స్ చేస్తూ ఒక్కసారిగా కింద పడిపోయింది. వెంటనే ఆమెను నేలకొండపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు చెప్పారు. నాలుగు వర్గాల వారు ఒకేసారి పెద్ద శబ్దంతో డీజేలు పెట్టడంతోనే భారతి మృతిచెందిందన్న చర్చ జరుగుతోంది. ఆసిఫాబాద్ రూరల్ బూర్గుడ గ్రామంలో బతుకమ్మ ఆడుతూ ఓ యువతి అస్వస్థతకు గురై ప్రాణాలు విడిచింది. మృతురాలు చింతలమానేపల్లి మండలం బాబాసాగర్ గ్రామానికి చెందిన

ఎల్కా వెంకటేశ్-సువర్ణ దంపతుల పెద్ద కుమార్తె శ్రీవాణి(25). ఆమె చెన్నైలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తోంది.

మీడియా టుడే

మంగళవారం,అక్టోబర్ 20, 2026

టీజీపీఎస్సీ TGPSC అసమర్థత మళ్ళీ మొదలైంది!

టీజీపీఎస్సీ ఉద్యోగ అభ్యర్థులు


IMPORTANT NOTICE

TELANGANA STATE PUBLIC SERVICE COMMISSION : HYDERABAD

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 19: టీజీపీఎస్సీ ౦౼రాజ, అభ్యర్థులను నిందించే ముందు లేదా వారి ఆందోళన లను రాజకీయ ఎజెండాలకు ఆపాదించే ముందు, దయచేసి మీ సొంత వ్యవస్థ స్పష్టంగా, స్థిరంగా మరియు జవాబుదారీగా ఉండేలా చూసుకోండి అని టీజీపీఎస్సీ ఉద్యోగ అభ్యర్థులు సోషల్ మీడియా వేదికగా తెలిపారు.అభ్యర్థులు నిజమైన ఆందోళనలను వ్యక్తం చేసినప్పుడల్లా, వారికి రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయని తరచుగా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు అని అన్నారు. గ్రూప్-1 నియామక ప్రక్రియలోనే అనేక వివాదాలు చోటుచేసుకున్నాయి, ఇది పరీక్షల నిర్వహణ మరియు పారదర్శకతపై కమిషన్ వైఖరిపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తింది. మీరు గతంలో ఎంత పారదర్శకంగా ఉన్నారో, ఇప్పుడు కూడా ఎంత పారదర్శకంగా ఉంటారో, భవిష్యత్తులోనూ ఎంత పారదర్శకంగా ఉంటారో మా అందరికీ తెలుసు. ఏడాదికి పైగా గడిచినా, మీరు ఇప్పటికీ అభ్యర్థులందరి 'గ్రూప్1' ప్రిలిమ్స్ మార్కులను విడుదల చేయలేదు. వాస్తవాలను, స్పష్టతను అందించి ఆందోళనలను పరిష్కరించడానికి బదులుగా, అభ్యర్థులపై బురద చల్లే ప్రయత్నాలు ప్రజల నమ్మకాన్ని మరింతగా దెబ్బతీస్తాయి అని అన్నారు.ముఖ్యమంత్రి సారూ , టీజీపీఎస్సీ యూపీఎస్సీ ప్రమాణాలను పాటించాలని మీరు అన్నారు. కానీ ఈ గొప్ప పీఎస్సీ వైఖరి ఏమిటో అభ్యర్థులకు తెలుసు.లిఅనలిస్ట్ గ్రేడ్-2 పరీక్ష సూచనలు మరియు హాల్ టిక్కెట్లలో ఇటీవల వెలుగులోకి వచ్చిన వ్యత్యాసాలు ఇందుకు ఒక ఉదాహరణ:లి(1): నోటిఫికేషన్‌లో 150 మార్కులు అని పేర్కొనగా, హాల్ టిక్కెట్‌లో 300 మార్కులు అని ఉంది.(2): పరీక్ష సూచనలలోని ఒక విభాగంలో అభ్యర్థులను పెన్నులు తీసుకురమ్మని కోరగా, మరో విభాగంలో పెన్నులు అనుమతించబడవని పేర్కొనబడింది.(3): పరీక్షా అభ్యర్థులు ఆశించే పరీక్షా నిర్వహణ ప్రమాణం ఇదేనా?పోటీ పరీక్షలకు స్పష్టమైన సూచనలు, స్థిరత్వం, పారదర్శకత మరియు జవాబుదారీతనం అవసరం. అభ్యర్థులు సన్నద్ధత కోసం సంవత్సరాల తరబడి కష్టపడతారు; పరీక్షలను నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన సంస్థే సృష్టించిన అనవసరమైన గందం ˇగోళంతో వారు ఇబ్బంది పడకూడదు.టీజీపీఎస్సీ అభ్యర్థులను నిందించడం ఆపి, బాధ్యత తీసుకోవడం ప్రారంభించాలి. ముందుగా వ్యవస్థను సరిదిద్దండి. అభ్యర్థులకు సమాధానాలు కావాలి, ఆరోపణలు కాదు అని టీజీపీఎస్సీ ఉద్యోగ అభ్యర్థులు అన్నారు.లితెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ౦౼రాజ చైర్మన్ బుర్రా వెంకటేశం,దీబతీఖ ఎవఅన్ఫ్వంష్తుఎ, ౫ూూ సారుకు విజ్ఞప్తిలినవంబర్ 6వ తేదీన జరగాల్సిన ౼ాజుజు పరీక్ష, అదే రోజున ౼ాజ జీజు పరీక్షతో ఒకే సమయంలో వస్తున్నందున, ఆ పరీక్షను వాయిదా వేయవలసిందిగా మిమ్మల్ని వినయపూర్వకంగా కోరుతున్నాము.చాలా మంది అభ్యర్థులు ఈ రెండు పరీక్షల కోసం శ్రద్ధగా సిద్ధమవుతున్నారు, మరియు ఈ తేదీల సంఘర్షణ వారికి తీవ్రమైన ఇబ్బందిని కలిగిస్తూ, రెండు ముఖ్యమైన వృత్తి అవకాశాలలో ఒకదాన్ని ఎంచుకోవలసిన పరిస్థితిని కల్పిస్తోంది.వేలాది మంది అభ్యర్థుల ప్రయోజనాల దృష్ట్యా, ఈ విషయాన్ని పరిశీలించి, ౼ాజుజు పరీక్షను వేరొక తేదీకి మార్చవలసిందిగా మిమ్మల్ని వినయపూర్వకంగా కోరుతున్నాము.మీ సానుకూల పరిశీలన ఎంతో మంది అర్హులైన అభ్యర్థులకు గొప్ప ఉపశమనాన్ని కలిగిస్తుంది అని అన్నారు.

సరూర్ నగర్ మినీ ట్యాంక్ బండ్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి,) అక్టోబర్ 19 న్యూస్
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు సరూర్ నగర్ మినీ ట్యాంక్ బండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ కందికంటి ప్రేమ్ నాథ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ బతుకమ్మ సంబరాలు పండుగ వాతావరణంలో ఉత్సాహంగా సాగాయి.ఈ వేడుకల్లో డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్, కర్మన్‌ఘాట్ హనుమాన్ టెంపుల్ మాజీ డైరెక్టర్ బబ్బూరి ఆనంద్ కుమార్ గౌడ్, లింగోజిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కందికంటి శ్రీధర్ గౌడ్, జగన్ యాదవ్, పండరి గౌడ్, పురుషోత్తం రాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.అలాగే కొత్తపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రజినీ రావు, రాజేశ్వరి సహా పలువురు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ బతుకమ్మ చుట్టూ ఆడిపాడారు.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అందరూ కలిసి జరుపుకోవడం ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పారు. మహిళల సందడి, బతుకమ్మ పాటలతో సరూర్ నగర్ మినీ ట్యాంక్ బండ్ పరిసరాలు పండుగ శోభను సంతరించు కున్నాయి.ఈ వేడుకలు తెలంగాణ

సంస్కృతీ సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని నాయకులు, మహిళలు పేర్కొన్నారు.

దుర్గామాతకు ప్రత్యేక పూజలు

మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

బాలాపూర్, బడంగ్‌పేట్, సరూర్‌నగర్ డివిజన్లలో ఘనంగా దసరా, బతుకమ్మ వేడుకలు

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 19 న్యూస్
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని జీహెచ్ఎంసీ ప్రాంతాల్లో విజయదశమి, సద్దుల బతుకమ్మ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. బాలాపూర్, బడంగ్‌పేట్, సరూర్‌నగర్ డివిజన్లలో జరిగిన పండుగ వేడుకల్లో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు శ్రీమతి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయా డివిజన్లలో ఏర్పాటు చేసిన దుర్గా మాత మండపాలను సందర్శించిన ఆమె అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం సరూర్‌నగర్ చెరువు వద్ద నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొని స్థానిక మహిళలతో కలిసి ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. పండుగ సందర్భంగా మహిళల్లో నెలకొన్న ఆనందోత్సాహాలు, సంప్రదాయాల పట్ల వారికున్న అభిమానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.బతుకమ్మ వేడుకల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమాల్లో ఆమె మహిళలకు బహుమతులు అందజేసి వారిని అభినందించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, ఆత్మీయతకు నిదర్శనమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ సందర్భంగా చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రజలందరికీ, ముఖ్యంగా మహిళామణులకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే విజయదశమి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు, సంతోషం, శాంతి, సమృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, నిరుడు శ్రీరాములు, బంగారి అశోక్, నల్లంకి ధన్‌రాజ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పండుగ వేడుకలు సంప్రదాయబద్ధంగా, ఆనందోత్సాహాల మధ్య కొనసాగాయి.

బతుకమ్మ సంబరాల్లో మారుమోగిన కేసీఆర్ పాటలు

'సారే కావాలంటున్నారే' అంటూ సందడి!

కేసీఆర్ పాలనలోనే బతుకమ్మ పండుగకు ప్రపంచవ్యాప్త గుర్తింపు లభించింది: ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి,),అక్టోబర్ 19 న్యూస్
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ సంబరాలు మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని చందనం చెరువు వద్ద ఘనంగా జరిగాయి. మాజీ కార్పొరేటర్ మదారి రమేష్, లార్డ్స్ విద్యాసంస్థల చైర్మన్ సిద్ధాల బీరప్ప, జ్ఞానదీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆడపడుచులకు సద్దుల బతుకమ్మ, విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ ప్రతీక

తెలంగాణ ఆడపడుచులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబమని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.

బతుకమ్మకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తీసుకొచ్చింది కేసీఆరే

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పాలనలో బతుకమ్మ పండుగకు ప్రత్యేక గుర్తింపు లభించిందని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పేందుకు కేసీఆర్ ప్రభుత్వం కృషి చేసిందని పేర్కొన్నారు. గతంలో ప్రతి ఇంటి ఆడపడుచుకు బతుకమ్మ చీరలు అందించారని గుర్తుచేస్తూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. బతుకమ్మ చీరల పంపిణీ విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆమె ఆరోపించారు.

బతుకమ్మ వేడుకల్లో 'సారే కావాలంటున్నారే' పాటతో సందడి

వినాయక నిమజ్జన వేడుకల నుంచి బతుకమ్మ సంబరాల వరకు పలు ప్రాంతాల్లో 'సారే కావాలంటున్నారే' వంటి కేసీఆర్‌కు సంబంధించిన పాటలు వినిపిస్తున్నాయని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ప్రజల్లో కేసీఆర్ పట్ల అభిమానం, బీఆర్ఎస్ పాలనపై ఆదరణకు ఇవి నిదర్శనమని ఆమె అభిప్రాయపడ్డారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

సంప్రదాయబద్ధంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

చందనం చెరువు వద్ద జరిగిన ఈ సంబరాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూల బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పండుగ వాతావరణంలో మహిళలు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నారాయణపురంలో ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అవగాహన

పట్టభద్రుల ఓటరు నమోదుకు యూత్ కాంగ్రెస్ ప్రచారం

అర్హులైన పట్టభద్రులు ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకోవాలని పిలుపు

నడిగూడెం, అక్టోబర్ 19. మీడియా టుడే:
ఉమ్మడి నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదు ప్రక్రియపై నడిగూడెం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండు మహేందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు పగిళ్ల ఉపేందర్ ఆధ్వర్యంలో నారాయణపురం గ్రామంలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా

గ్రామంలోని అర్హులైన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని నాయకులు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అట్లూరి పుష్పావతి నాగేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటరెడ్డి, వార్డు సభ్యుడు దాసరి శ్రీను, యూత్ కాంగ్రెస్ కోశాధికారి శీను, మన్యం వీరారెడ్డి, అట్లూరి రవీందర్ రెడ్డి, అంబటి నాగేందర్ రెడ్డి, నర్సిరెడ్డి, వినయ్‌తో పాటు కాంగ్రెస్ గ్రామ, మండల కమిటీ నాయకులు, యువజన నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా పోలీసు ఆయుధాగారంలో ఆయుధ పూజ నిర్వహించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్

సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, అక్టోబర్ 19.
దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా పోలీసు ఆయుధాగారం, మోటర్ వెహికిల్ సెక్షన్ లలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్., ఆయుధ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు శాఖలో విధులు నిర్వహించేందుకు ఉపయోగించే ఆయుధాలకు సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి, జిల్లా ప్రజల శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల రక్షణకు పోలీసు శాఖ నిరంతరం కట్టుబడి ఉంటుందని తెలిపారు.దసరా పండుగ సందర్భంగా ఆయుధ పూజ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని, ఆయుధాలు పోలీసు విధుల్లో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని

సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపిఎస్., డిఎస్పీ సత్యయ్య గౌడ్, ఏఆర్ డిఎస్పీ నరేందర్, ఆర్.ఐ లు సురేష్ నాయక్, రాజశేఖర్ రెడ్డి, టౌన్ సిఐ రాము నాయుడుపోలీసు అధికారులు, ఆయుధాగార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చార్మినార్ వద్ద రాజీవ్ గాంధీకి ఘన నివాళులు

సద్భావన, శాంతి, అహింసా మార్గంలో పయనిద్దాం

డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి,) అక్టోబర్ 19 న్యూస్
దేశ సమైక్యత, శాంతి, అహింస కోసం తన ప్రాణాలనర్పించిన భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర స్మారక దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని చార్మినార్ వద్ద నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి ఘన నివాళు లు అర్పించారు.ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ఏఐసీసీ కోఆర్డినేటర్ శ్రీ సచిన్ సావంత్, రాష్ట్ర మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారి సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రాజీవ్ గాంధీ సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ ఆశయాలు, ఆదర్శాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశంలో సమైక్యత, సోదరభావం, శాంతి, అహింసా విలువలను కాపాడుతూ, ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, ప్రజా సంక్షేమం కోసం నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని ఆమె అన్నారు.రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు.

సయ్యద్ అత్తర్ అలీ రిసెప్షన్‌కు హాజరై శుభాకాంక్షలు తెలిపిన షేక్ హాజీ బాబా

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 19 న్యూస్ :
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం గ్రామానికి చెందిన సయ్యద్ అత్తర్ అలీ రిసెప్షన్ వేడుకలు ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మహేశ్వరం మండల ఖాజీ సాహెబ్ సయ్యద్ ఆరిఫ్ అలీతో పాటు గ్రామ పెద్దలు సయ్యద్ జహంగీర్ పాషా, మహమ్మద్ వజీవుద్దిన్, సయ్యద్ ఉస్మాన్ అలీ, సయ్యద్ మునఫ్ అలీ తదితరులు వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో రిసెప్షన్ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య జరిగాయి.

లెనిన్ నగర్‌లో ఘనంగా దేవి నవరాత్రుల పూజలు, అన్నదాన కార్యక్రమం

అమ్మవారిని దర్శించుకొని అన్నదానంలో పాల్గొన్న టీపీసీసీ

రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యుడు సామిడి గోపాల్ రెడ్డి చరణ్ సామిడి

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 19 న్యూస్

మహేశ్వరం నియోజకవర్గం, ప్రశాంతి హిల్స్ డివిజన్--58 పరిధిలోని లెనిన్ నగర్‌లో అభయ ఆంజనేయ స్వామి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యుడు సామిడి గోపాల్ రెడ్డి చరణ్ సామిడి హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజు, మహేష్ ప్రభు, దశరథ్, నవీన్, సాయి, సురేందర్, పండు, చింటూ కుమార్, చిన్న తదితరులతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.అలాగే స్థానిక కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, డివిజన్ యూత్ ప్రెసిడెంట్ వరికుప్పల శివ, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు టిట్ల కృష్ణ, రాష్ట్ర నాయకులు మట్ట సత్యనారాయణ, దేరింగుల వంశీ, రాకేష్, చెర్రీ, స్థానిక బస్తీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న దేప సురేఖ భాస్కర్ రెడ్డి

అల్కాపురి కాలనీలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 19 న్యూస్

రామకృష్ణాపురం డివిజన్ పరిధిలోని అల్కాపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో +నవీజ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దేప సురేఖ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొని సందడి చేశారు.ఈ సందర్భంగా దేప సురేఖ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతిని, పూలను పూజిస్తూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే గొప్ప పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. మహిళలందరూ ఒకచోట చేరి, ఐకమత్యంతో, ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ పండుగను జరుపుకోవడం సంతోషకరమని అన్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అల్కాపురి కాలనీ మహిళా మండలి సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ నగర్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

వేడుకల్లో పాల్గొన్న డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 19 న్యూస్
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని డాక్టర్స్ కాలనీ డివిజన్ భగత్ సింగ్ నగర్‌లో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో భాగస్వాములయ్యారు.ఈ సందర్భంగా నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ మహిళలందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రకృతిని, పూలను పూజిస్తూ తెలంగాణ ఆడపడుచులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగ మన రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన కొనియాడారు.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు బతుకమ్మ పండుగ నిదర్శనమని పేర్కొన్నారు. మహిళలందరూ ఒకచోట చేరి, రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి, ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇటువంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ వేడుకల్లో భగత్ సింగ్ నగర్‌కు చెందిన మహిళలు, ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు.

మీడియా టుడే

మంగళవారం,అక్టోబర్ 20, 2026

ఉప్పల్‌లో అంబేద్కర్, వతన్‌దార్ సంఘాల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

- మహిళా సంఘం అధ్యక్షురాలిగా తొకట జగదీశ్వరి ఎన్నిక

వాస్తవ దర్పణం, ఉప్పల్, అక్టోబర్ 19: ఉప్పల్‌లో అంబేద్కర్ సంఘం, వతన్‌దార్ సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షురాలిగా తొకట జగదీశ్వరి, ప్రధాన కార్యదర్శిగా చెరుకు లావణ్య, కోశాధికారిగా గుండె సబిత, ఉపాధ్యక్షురాలిగా గుండె బాల నర్సమ్మ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎసూరి యాదగిరి, బాకారం లక్ష్మణ్, మస్కా సుధాకర్, గుండె సాయిలు, ఒక్కాసు బాలనరసింహ, గుండె బాలనరసింహ, తొకట నర్సింగరావు, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి తొకట నరేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల జీవితాల్లో విజయాలు, సుఖసంతోషాలు నింపాలి

- విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, మోతె శోభన్ రెడ్డి

మీడియా టుడే, తార్నాక, అక్టోబర్ 19: తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, హైదరాబాద్ నగర ప్రజలకు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు గ్రేటర్ హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యుడు మోతె శోభన్ రెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి విజయదశమి ప్రతీక అని పేర్కొన్నారు. జగన్మాత దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో ఆనందం, ఆయురారోగ్యాలు, సుఖశాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం బలోపేతం కావాలని ఆకాంక్షించారు. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ప్రతి ఒక్కరూ ధర్మం, న్యాయం, నిజాయితీ మార్గంలో పయనించాలని పిలుపునిచ్చారు.

దసరా సందర్భంగా అంగన్వాడీ సిబ్బందికి పట్టుచీరల పంపిణీ పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 19 : దసరా పండుగను పురస్కరించుకుని ప్రతి సంవత్సరం పటాన్ చెరు మాజీ జడ్పీటీసీ మాద్రి జైపాల్ ఆధ్వర్యంలో పట్టుచీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా మాద్రి జైపాల్ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆయాలకు సోమవారం పట్టుచీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎండీర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

దసరా సందర్భంగా కార్మికులకు దుస్తుల పంపిణీ

త్రిపురారం అక్టోబర్ 19 మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో) దసరా ఉత్సవాల్లో భాగంగా త్రిపురారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో త్రిపురారం గ్రామ సర్పంచ్ భైరం లక్ష్మి కృష్ణ గ్రామ పంచాయతీ కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేంద్ర కుమార్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

త్రిపురారం అక్టోబర్ 19 మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో) త్రిపురారం మండల కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన అమ్మవారిని మాజీ ట్రైకర్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

త్రిపురారం మండలంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు

త్రిపురారం: అక్టోబర్ 19 మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో) ఖమ్మం--నల్లగొండ--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొణతలపల్లి, కామారెడ్డిగూడెం, కంపాలపల్లి గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాలకు బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు, మాజీ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అర్హులైన పట్టభద్రులకు ఓటరు నమోదుపై అవగాహన కల్పించి, తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, అనుముల శ్యామ్ సుందర్ రెడ్డి, బైరం కృష్ణ, తిక్కనబోయిన నాగరాజు యాదవ్‌తో పాటు ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రత్నవరంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

ఆటపాటలతో సందడిగా సాగిన బతుకమ్మ వేడుకలు

నడిగూడెం, అక్టోబర్ 19. మీడియా టుడే: రత్నవరం: గ్రామ సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రత్నవరం గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు, గ్రామ ప్రజలు ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ--సుధీర్ దంపతులు, నడిగూడెం మండల ఎస్సై తేజస్విని మేడం, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి హాజరయ్యారు. అలాగే గ్రామ గెజిటెడ్ అధికారి పాతకట్ల మధు వార్డు మెంబర్ల ఫోరం అధ్యక్షుడు మిరియాల శ్రీను మాజీ సర్పంచ్ పగడాల పద్మా ప్రభాకర్ రెడ్డి ,వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులుగ్రామ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మహిళలు అందంగా పేర్చిన రంగురంగుల బతుకమ్మలతో సంప్రదాయబద్ధంగా బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటలాడుతూ వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించారు. గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొనగా, మహిళల కోలాటాలు, ఆటపాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను గ్రామ సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు గారి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. సద్దుల బతుకమ్మ వేడుకల్లో మాస్టర్ సురేష్ గారు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తన ఆటపాటలతో మహిళలు, గ్రామ ప్రజల్లో ఉత్సాహాన్ని నింపుతూ బతుకమ్మ సంబరాలను మరింత సందడిగా, ఆనందోత్సాహాల మధ్య కొనసాగించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ, గ్రామ ప్రజలందరినీ ఒక్కతాటిపైకి తీసుకువచ్చే ఇలాంటి పండుగలు ఐక్యతకు, సోదరభావానికి ప్రతీకలని ఈ వేడుకలు చాటిచెప్పాయి. సద్దుల బతుకమ్మ సంబరాలు రత్నవరం గ్రామంలో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ముగిశాయి.

విజయ దశమి పండుగను ప్రశాంతంగా, సంతోషంగా జరుపుకోవాలి

ప్రజల భద్రతకు పోలీస్ శాఖ నిరంతర పర్యవేక్షణ.

జనగామ జి ల్లా పాలకుర్తి నియోజకవర్గం మీడియా టుడే అక్టోబర్18: పాలకుర్తి సర్కిల్ ప్రజలందరూ దసరా పండుగను సంతోషంగా, ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పాలకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ భారత్ సుమన్ సూచించారు. పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని తెలిపారు. పండుగ వేళ ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలని, ఇతరుల మనోభావాలను దెబ్బతీయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సీఐ సూచించారు. బెట్టింగ్‌లు, జూదం, గొడవలు, తగాదాలకు దూరంగా ఉండాలని, పండుగలను సంప్రదాయబద్ధంగా, సోదరభావంతో జరుపుకోవాలని కోరారు. దసరా సెలవుల్లో దూర ప్రాంతాలకు ప్రయాణించే వారు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని తెలిపారు. ఎక్కువ రోజులు ఇంటికి తాళం వేసి వెళ్లేవారు విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఇంటి భద్రత కోసం సీసీ కెమెరాలు, అలార్మ్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పండుగ కోసం స్వగ్రామాలకు వచ్చే యువత గ్రామాల్లో శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని, ఎలాంటి గొడవలకు

తావివ్వకూడదని సీఐ సూచించారు. దసరా సెలవుల్లో పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, ప్రమాదకర ప్రాంతాల్లో ఆడుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించి దసరా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు.

పండుగ సాయన్న జయంతి వేడుకలు విజయవంతం చేయండి

ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు -ఆకుల సుభాష్ ముదిరాజ్

భూపాలపల్లి / మీడియా టుడే అక్టోబర్ 19 ముదిరాజు మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అక్టోబర్ 22గురువారం పండుగ సాయన్న జయంతి ని మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపడుతున్న కార్యక్రమం రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో పండుగ సాయన్న జయంతి కార్యక్రమాలు జిల్లా కలెక్టర్ల ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుంది . దానిలో భాగంగానే మన భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గురువారం ఉదయం 10 గంటలకు కలెక్టర్ మీటింగ్ హాల్లో జయంతి కార్యక్రమం ప్రారంభమవుతుంది కావున జిల్లాలోని వివిధ కుల సంఘాల నాయకులు అధికారులు కుల సంఘాల పెద్దలు హాజరు కాగలరని మేము కోరడమైనది నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు బలహీనవర్గాలకు చేదోడుగా నిలచిన బహుజన వీరుడు సంపండవర్గాల కోసం దొరల గడీలను బద్దలు కొట్టి పేదల కోసం పోరాడిన పోరాట వీరుడు ముదిరాజ్ ముద్దుబిడ్డ పండుగ సాయన్న జయంతిని అధికారికంగా నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడిన మా ముదిరాజ్ ముద్దుబిడ్డ లు మంత్రి వాకటి శ్రీహరి ముదిరాజు కి ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కిశాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ కి ముదిరాజు మహాసభ అధ్యక్షులు ముదిరాజ్ కి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజు కి ఎంపీ ఈటెల రాజేందర్ ముదిరాజ్ కి నీలం మధు ముదిరాజు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి జిల్లాలోని అందరిని ఆహ్వానించడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు

లోకకల్యాణం కోసం చండీ హోమం, వరుణ యాగం

సకాలంలో వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు

నిర్మల్ జిల్లా జామ్:(మీడియా టుడే సబ్ ఎడిటర్ విలాస్)అక్టోబర్ 19, 2026 నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం జామ్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో నవరాత్రి మహోత్సవాల సందర్భంగా నవమి పర్వదినాన గ్రామస్తులు వేద పండితులు సాయి గణేష్ జోషి శర్మ ఆధ్వర్యంలో చండీ హోమం, వరుణ యాగం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. లోకకల్యాణం, ప్రజల సంక్షేమం, రైతాంగం సుభిక్షం కోసం ప్రత్యేక పూజలు చేపట్టారు. సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని, చెరువులు, కుంటలు నీటితో నిండాలని, పంట పొలాలు పచ్చదనంతో కళకళలాడాలని యాగంలో ప్రార్థనలు చేశారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, కరువు పరిస్థితులు తొలగిపోయి ప్రతి గ్రామం సస్యశ్యామలంగా మారాలని సంకల్పించారు. వర్షాలపై ఆందోళనలు నెలకొన్న నేపథ్యంలో వ్యవసాయానికి అవసరమైన వర్షాలు కురిసి రైతుల కష్టాలు తొలగిపోవాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. రైతులు పెట్టిన పెట్టుబడులకు తగిన దిగుబడులు రావాలని, పంటలు సమృద్ధిగా పండి గ్రామీణ ప్రాంతాల్లో సంతోషం వెల్లివిరియాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు సాయి గణేష్ జోషి శర్మ మాట్లాడుతూ, నవరాత్రి నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని లోకకల్యాణం కోసం చండీ హోమం, వరుణ యాగం నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రైతుల కష్టాలు తొలగిపోయి సకాలంలో వర్షాలు కురవాలని ఆకాంక్షించినట్లు పేర్కొన్నారు. పాడిపంటలతో ప్రాంతమంతా సుభిక్షంగా ఉండాలని, ఏ కుటుంబమూ కరువు, ఆకలి బాధలతో ఇబ్బంది పడకూడదన్నదే తమ సంకల్పమని వివరించారు. సనాతన సంప్రదాయంలో ప్రజల శ్రేయస్సును ఆకాంక్షిస్తూ నిర్వహించే పూజలు, యాగాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందని, సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడంతో పాటు ప్రజల సంక్షేమాన్ని కోరుకోవడమే ఇటువంటి కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. రైతుల సంక్షేమం, సమృద్ధిగా వర్షాలు, ప్రజల శ్రేయస్సును ఆకాంక్షిస్తూ ఇతర గ్రామాల్లోనూ గ్రామస్తులు ముందుకొచ్చి వరుణ యాగాలు, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించాలని ఆకాంక్షించారు. 'సర్వే భవంతు సుఖినః, సర్వే సంతు నిరామయాః' అనే శ్లోక భావనతో ప్రజలందరూ సుఖంగా ఉండాలని, రైతాంగం అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కార్తిక్ ఆచార్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలి

మాజీ ఎంపీ నామ -రాష్ట్ర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

మీడియా టుడే ఖమ్మం (అర్బన్) ఖమ్మం : విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలందరికీ బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి విజయదశమి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ పండుగ ప్రజల జీవితాల్లో నూతనోత్సాహాన్ని నింపాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ పర్వదినం మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలలో విశిష్ట స్థానం కలిగి ఉందని నామ పేర్కొన్నారు. దసరా రోజు శుభసూచకంగా పాలపిట్టను దర్శించడం, శమీ వృక్షానికి పూజ చేయడం, జమ్మి ఆకును బంగారంలా భావించి పెద్దలకు సమర్పించి వారి ఆశీర్వాదం తీసుకోవడం వంటి సంప్రదాయాలను గుర్తు చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పాలనలో ప్రత్యేక గుర్తింపు లభించిందని నామ పేర్కొన్నారు. తెలంగాణ ఆడపడుచులు అత్యంత వైభవంగా జరుపుకునే బతుకమ్మ పండుగకు రాష్ట్ర పండుగగా ప్రాధాన్యం కల్పించడంతో పాటు, పండుగ సందర్భంగా మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేయడం నాటి ప్రభుత్వానికి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల ఉన్న గౌరవాన్ని చాటిందని తెలిపారు. బతుకమ్మ, దసరా వంటి పండుగలు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని

ప్రతిబింబించడంతో పాటు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలియజేశారు. తెలంగాణలో ప్రత్యేక ప్రాధాన్యం కలిగిన అలాయ్ బలాయ్ వంటి కార్యక్రమాలు ప్రజల మధ్య పరస్పర ప్రేమాభిమానాలను పెంపొందిస్తూ సామాజిక సమరస్యాన్ని బలోపేతం చేస్తాయని నామ తెలిపారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని కోరుకున్నారు. రైతులు, ఉద్యోగులు, కార్మికులు, మహిళలు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి సాధించాలని నామ కోరుకున్నారు.

ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ కలెక్టరేట్:(మీడియా టుడే సబ్ ఎడిటర్) అక్టోబర్ 19, 2026 ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. అనంతరం జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ ఆధ్వర్యంలో 'ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ సాచురేషన్ క్యాంపెయిన్' కు సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 21వ తేదీ నుంచి నెలరోజు 'ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ సాచురేషన్ క్యాంపెయిన్' కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో నిర్వహించాలని తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాథోడ్ రమేష్, వెంకట మాధవ రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మరికల్ శివాలయం దుర్గామాత భజన పోటీలు - ప్రతిభకు బహుమతులు

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 19: వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం మరికల్ గ్రామం శివాలయం లో శరన్నవరాత్రి / దేవి నవరాత్రుల సందర్భాన్ని పురస్కరించుకుని భక్తిభావాన్ని, గాన మాధుర్యాన్ని అమ్మవారి చరణాల చెంత సమర్పించి, ప్రతిభను అందరికీ తెలిసేలా దుర్గామాత దగ్గర భజన పోటీలు నిర్వహించి మంచి ప్రతిభ కనబరిచిన భజన మండలికి బహుమతులు నగదు రూపంలో అందజేశారు కమిటీ సభ్యులు.భక్తులలోని ఆధ్యాత్మిక భావాన్ని, గాన ప్రతిభను వెలికితీసేందుకు ఒక అద్భుతమైన అవకాశం ఇలాంటి పోటీలను ఏర్పాటు చేయడం అని అన్నారు.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మరికల్ కన్మన్ కాల్వ కిష్టంపల్లి తంగేడిపల్లి మందిపల్ తీగలపల్లి దాయపంతులపల్లి కొత్తపల్లి గ్రామాల నుండి భజన భక్తులు పాల్గొన్నారు.(1): ప్రథమ బహుమతి రూ:2016 శ్రీ వీరాంజనేయ భజన మండలి చౌడపూర్.(2): ద్వితీయ బహుమతి రూ :1016 శ్రీరామ భజన మండలి మరికల్.(3): తృతీయ బహుమతి శ్రీ శివమారుతి భజన మండలి మరికల్.(4): హార్మోనీ వాయిద్యంలో మధు తంగేడిపల్లి.(6): తబలా లో మహేష్ చౌడపూర్.(7): బెస్ట్ గాత్రం లో కార్తీక్ తీగలపల్లి.ఈ సందర్భంగా దుర్గా మాత కమిటీ సభ్యులు పోటీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బృందాలకు/వ్యక్తులకు ఆకర్షణీయమైన నగదు బహుమతులు మరియు జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా వడ్ల రాఘవేంద్రచారి, పాండురంగ చారి, రమేష్, వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇందిరా సత్యకుమార్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ ,పిట్ల నర్సింలు అంతయ్య వెంకటయ్య గోపాల్ శ్రీనివాస్ గౌడ్ రాములు మల్లేష్ నరేష్ యశ్వంత్ రమేష్ చారి నర్సింలు మరియు కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు నాయకులు భక్తులు భవాని మాలా దారులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామీణ రహదారులకు మహర్దశ

కోదాడ - హుజూర్ నగర్ నియోజకవర్గాల్లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదా

ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల కృషితో పంచాయతీ రాజ్ రహదారుల నిర్మాణానికి రూ.174.325 కోట్లు మంజూరు.

హుజూర్ నగర్ , కోదాడ, అక్టోబర్ 19 (మీడియా టుడే) సూర్యాపేట జిల్లాలోని కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో గ్రామీణ రహదారులకు మహర్దశ పట్టనుంది. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల ప్రత్యేక చొరవ, కృషి తో రెండు నియోజకవర్గాల్లో రహదారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ 174 కోట్ల 32 లక్షల 50 వేల నిధులను మంజూరు చేసింది .దీంతో గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు మారుమూల గ్రామాలు, గిరిజన తండాలను ప్రధాన రహదారులతో అనుసంధానం జరగనుంది. 13 మండలాల్లో 54 పనుల ద్వారా 156.95 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణానికి పరిపాలనా అనుమతులు లభించాయి.2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సీఆర్ఆర్ పథకం కింద ఈ పనులను చేపట్టేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దానకిశోర్ జీవో లు 558, 559 జారీ చేశారు.కోదాడనియోజకవర్గంలోని 6 మండలాల్లో 9 రహదారి పనులకు రూ.30 కోట్ల నిధులు మంజూరయ్యాయి. 25.40 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం చేపట్టనున్నారు.హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని 7 మండలాల్లో 45 రహదారుల నిర్మాణానికి రూ.144.325 కోట్ల నిధులు మంజూరయ్యాయి. 131.55 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం చేపట్టనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

కోదాడ నియోజక వర్గంలో మండలాల వారీగా మంజూరైన పనులు:

అనంతగిరి మండలంలో....

మీట్యా తండా నుంచి వసంతాపురం సీఏడీ రోడ్డు వరకు 1.10 కిలోమీటర్లకు రూ.1.30 కోట్లు, పాలారం నుంచి పాలేరు వాగు వరకు 1.30 కిలోమీటర్ల రహదారికి రూ.1.50 కోట్లు మంజూరయ్యాయి.

చిలుకూరు మండలంలో....

శివాజీ ఫీల్డ్స్ నుంచి హుజూర్‌నగర్ ఆర్అండ్‌బీ రోడ్డు మీదుగా హనుమాన్ ఆలయం, జానకీనగర్ తండా వరకు 2 కిలోమీటర్లకు రూ.2.30 కోట్లు, చిలుకూరు నుంచి ఆర్లగూడెం వరకు 3.90 కిలోమీటర్లకు రూ.4.80 కోట్లు కేటాయించారు.

కోదాడ మండలం లో....

కూచిపూడి ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి కాపుగల్లు మీదుగా మాతంగమ్మ చెరువు వరకు కిలోమీటరు రహదారి అభివృద్ధికి రూ.1.30 కోట్లు మంజూరయ్యాయి.

మునగాల మండలంలో....

కలకోవ నుంచి నారాయణగూడెం వరకు 3 కిలోమీటర్ల రహదారి అభివృద్ధికి రూ.3.45 కోట్లు మంజూరయ్యాయి.మోతె మండలంలో.... నామవరం నుంచి తిమ్మాపురం వరకు 5 కిలోమీటర్ల రహదారి అభివృద్ధికి రూ.5.75 కోట్లు కేటాయించారు.

నడిగూడెం మండలంలో....

వల్లాపురం నుంచి శ్రీరంగాపురం వరకు 3.90 కిలోమీటర్లకు రూ.4.80 కోట్లు,సిరిపురం--వల్లాపురం బీటీ రోడ్డు నుంచి శ్రీరంగాపురం వరకు 4.20 కిలోమీటర్లకు రూ.4.80 కోట్లు మంజూరయ్యాయి.

హుజూర్ నగర్ నియోజక వర్గంలో మండలాల వారీగా మంజూరైన పనులు:

చింతలపాలెం మండలంలో.....

శోభనాద్రిగూడెం ఆర్అండ్‌బీ సెంటర్ నుంచి అడ్లూరు--పీక్లానాయక్ తండా రోడ్డు మీదుగా పాత పీక్లానాయక్ తండా వరకు 2.50 కిలోమీటర్లకు రూ.2.65 కోట్లు, చింతలపాలెం నుంచి చింత్రియాల ఆర్అండ్‌బీ రోడ్డు మీదుగా కొత్తగూడెం తండా వరకు 0.35 కిలోమీటర్లకు రూ.38 లక్షలు మంజూరయ్యాయి.

హుజూర్‌నగర్ మండలంలో.....

బూరుగడ్డ నుంచి హుజూర్‌నగర్ వరకు 4 కిలోమీటర్ల బీటీ రోడ్డుకు రూ.4.20 కోట్లు, బూరుగడ్డ నుంచి కొత్త మంగాపురం మీదుగా గౌండ్లగడ్డ వరకు 4.50 కిలోమీటర్ల మెటల్ రోడ్డుకు రూ.3.225 కోట్లు, బూరుగడ్డ నక్కగండి నుంచి బేతవోలు వరకు 5 కిలోమీటర్లకు రూ.5.30 కోట్లు, మర్రిగూడెం నుంచి బూరుగడ్డ వరకు 1.50 కిలోమీటర్లకు రూ.1.60 కోట్లు మంజూరయ్యాయి.

మఠంపల్లి మండలంలో....

హనుమంతులగూడెం నుంచి చెన్నాయిపాలెం వరకు 4 కిలోమీటర్లకు రూ.5.20 కోట్లు, యాతవాకిళ్ల నుంచి అల్లీపురం వరకు 5 కిలోమీటర్లకు రూ.5.20 కోట్లు, పెదవీడు - అవిరేనికుంట తండా రోడ్డు నుంచి లాలి తండా రోడ్డు వరకు కిలోమీటరుకు రూ.1.10 కోట్లు, మంచ్యాతండా నుంచి దుబ్బలగట్టు వరకు 2 కిలోమీటర్లకు రూ.2.10 కోట్లు మంజూరయ్యాయి.చెన్నాయిపాలెం బ్రిడ్జి నుంచి వాగొడ్డు తండా వరకు 3 కిలోమీటర్లకు రూ.3.30 కోట్లు, మంచ్యాతండా నుంచి లిఫ్ట్ రోడ్డు వరకు 3 కిలోమీటర్లకు రూ.3.20 కోట్లు, చెన్నాయిపాలెం నుంచి గుండ్లపాడు వరకు 4 కిలోమీటర్లకు రూ.4.30 కోట్లు కేటాయించారు.అలాగే కాల్వపల్లి తండా నుంచి ఆర్ఏ మైసమ్మ దేవాలయం వరకు 4.50 కిలోమీటర్ల బీటీ రోడ్డుకు రూ.4.65 కోట్లు, కాల్వపల్లి తండా నుంచి పెదవీడు వరకు 3 కిలోమీటర్లకు రూ.3.10 కోట్లు, బక్కలచ్చు తండా నుంచి వ్యవసాయ భూముల వరకు 2 కిలోమీటర్లకు రూ.2.10 కోట్లు, యాతవాకిళ్ల నుంచి చెన్నాయిపాలెం వరకు 4 కిలోమీటర్ల బీటీ రోడ్డుకు రూ.4.20 కోట్లు మంజూరయ్యాయి.

మేళ్లచెరువు మండలంలో.....

మేళ్లచెరువు రోడ్డు నుంచి ఎర్రగట్టు తండా మీదుగా ఎర్రగట్టు వరకు 6 కిలోమీటర్లకు రూ.6.20 కోట్లు, రామాపురం నుంచి కోదాడ--రేవూరు పీడబ్ల్యూడీ రోడ్డు మీదుగా యతిరాజాపురం తండా వరకు 3.90 కిలోమీటర్లకు రూ.4.10 కోట్లు మంజూరయ్యాయి.కోదాడ--రేవూరు పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి మంగలికుంట తండా మీదుగా యతిరాజాపురం తండా వరకు 3.50 కిలోమీటర్లకు రూ.3.70 కోట్లు, వేపలమాధారం నుంచి మఠంపల్లి రోడ్డు వరకు 7 కిలోమీటర్లకు రూ.8.50 కోట్లు కేటాయించారు.

నేరేడుచర్ల మండలంలో.....

దిర్శించర్ల నుంచి ఎల్‌బీ నగర్ వరకు 4 కిలోమీటర్లకు రూ.4.20 కోట్లు, మేడారం నుంచి అన్నారం వరకు 4 కిలోమీటర్లకు రూ.4.60 కోట్లు, మేడారం నుంచి దాచారం వరకు 1.50 కిలోమీటర్లకు రూ.1.70 కోట్లు, లాల్ లక్ష్మీపురం నుంచి పెంచికలదిన్నె వరకు 2.90 కిలోమీటర్లకు రూ.3 కోట్లు కేటాయించారు.ఎల్లారం నుంచి దాచారం వరకు 3.50 కిలోమీటర్లకు రూ.3.60 కోట్లు, హుజూర్‌నగర్ ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి నర్సయ్యగూడెం వరకు 2 కిలోమీటర్లకు రూ.2.20 కోట్లు, పెంచికలదిన్నె నుంచి ఫతేపురం వరకు 0.60 కిలోమీటర్లకు రూ.70 లక్షలు మంజూరయ్యాయి.

పెంచికలదిన్నె గుడి నుంచి సోమారం వరకు 2.50 కిలోమీటర్లకు రూ.2.60 కోట్లు, సోమారం నుంచి ఉట్లపల్లి వరకు 2 కిలోమీటర్లకు రూ.2.70 కోట్లు, సోమారం నుంచి తక్కెళ్లపాడు వరకు 4 కిలోమీటర్లకు రూ.4.80 కోట్లు, కల్లూరు నుంచి సోమారం వరకు 2 కిలోమీటర్లకు రూ.2.20 కోట్లు, పాత ఫతేపురం రోడ్డు నుంచి చిల్లేపల్లి మేజర్ వరకు 0.60 కిలోమీటర్ల బీటీ రోడ్డుకు రూ.65 లక్షలు మంజూరయ్యాయి.

గరిడేపల్లి మండలంలో......

తాళ్లమల్కాపురం నుంచి జెర్రిపోతులగూడెం వరకు 4 కిలోమీటర్లకు రూ.4.80 కోట్లు, ముత్యాలనగర్ నుంచి కాచవారిగూడెం మీదుగా హుజూర్‌నగర్ బైపాస్ వరకు 3.80 కిలోమీటర్లకు రూ.4 కోట్లు, కట్టవారిగూడెం నుంచి జెర్రిపోతులగూడెం వరకు 1.50 కిలోమీటర్లకు రూ.1.55 కోట్లు కేటాయించారు.సర్వారం నుంచి కీతవారిగూడెం వరకు 3.50 కిలోమీటర్లకు రూ.4.25 కోట్లు, సర్వారం ఎస్సీ కాలనీ నుంచి రాజుల కాలువ వరకు కిలోమీటరుకు రూ.1.10 కోట్లు, సర్వారం నుంచి తేకులవాగు వరకు 2.50 కిలోమీటర్లకు రూ.3.10 కోట్లు మంజూరయ్యాయి.సర్వారం నుంచి లింగగిరి రోడ్డు మీదుగా జిల్లెలగడ్డ వరకు కిలోమీటరుకు రూ.1.15 కోట్లు, కొండాయి గూడెం నుంచి పర్రెడ్డిగూడెం వరకు 2 కిలోమీటర్లకు రూ.2.40 కోట్లు, పర్రెడ్డిగూడెం సంఘ బంధం బిల్డింగ్ నుంచి సీతారాంపురం వరకు 2 కిలోమీటర్లకు రూ.2.40 కోట్లు కేటాయించారు.

పాలకీడు మండలంలో......

నర్లింగులగూడెం నుండి లిఫ్ట్ వరకు 1.80 కిలోమీటర్లకు రూ.2.30 కోట్లు, మీగడంపహాడ్ తండా నుంచి మంచ్యాతండా లిఫ్ట్ వరకు 1.50 కిలోమీటర్లకు రూ.1.70 కోట్లు, రాఘవాపురం నుంచి చెన్నాయిపాలెం ఆర్అండ్‌బీ రోడ్డు వరకు 3.60 కిలోమీటర్లకు రూ.4.32 కోట్లు మంజూరయ్యాయి.

పల్లెలకు ప్రధాన రహదారులతో అనుసంధానంకోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో మంజూరైన రహదారి పనులు పూర్తయితే గ్రామీణ ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడనున్నాయి. ముఖ్యంగా గిరిజన తండాలు, మారుమూల గ్రామాల నుంచి మండల కేంద్రాలకు రాకపోకలు సులభతరం కానున్నాయి.రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించేందుకు, విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు, గర్భిణులు, రోగులు అత్యవసర వైద్య సేవలు పొందేందుకు ఈ రహదారులు ఉపయోగపడనున్నాయి.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల కృషితో వచ్చిన ఈ నిధులు పల్లె ప్రజల ప్రయాణాలను సులభతరం చేయడంతో పాటు కోదాడ, హుజూర్ నగర్ నియోజక వర్గాల గ్రామీణ అభివృద్ధికి బలమైన పునాది వేయనున్నాయి.

కరోనా కష్టకాలంలో సేవలు.. నేడు ఉద్యోగ భద్రత కోసం పోరాటం

ఏడో రోజుకు చేరిన ఎన్‌హెచ్‌ఎం సిబ్బంది సమ్మె.. సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

నిర్మల్ పట్టణం:లిచైన్ గేట్ (మీడియా టుడే సబ్ ఎడిటర్ విలాస్) నిర్మల్, అక్టోబర్ 19 2026 కరోనా మహమ్మారి సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు వైద్య సేవలు అందించిన జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) సిబ్బంది నేడు తమ ఉద్యోగాల భద్రత కోసం పోరాటం చేస్తున్నారు. ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు, ఇతర సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె సోమవారం ఏడో రోజుకు చేరుకుంది.ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న తమకు ఉద్యోగ భద్రతతో పాటు కుటుంబ, ఆరోగ్య భద్రత కల్పించాలని సిబ్బంది కోరుతున్నారు. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో సేవలందించిన తమ సమస్యలను ప్రభుత్వం గుర్తించి, న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.తమ డిమాండ్లు పరిష్కరించి ఉద్యోగాలను క్రమబద్ధీకరించే వరకు ఆందోళన కొనసాగిస్తామని, అవసరమైతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని నిర్మల్ జిల్లా ఎన్‌హెచ్‌ఎం జేఏసీ అధ్యక్షుడు గంగాధర్ తెలిపారు. ప్రభుత్వం తమ సమస్యలపై స్పందించి చర్చల ద్వారా శాశ్వత పరిష్కారం చూపాలని సిబ్బంది కోరుతున్నారు.ఈ సమ్మెలో జేఏసీ ఉపాధ్యక్షులు రమణ, డాక్టర్ రమేష్, డాక్టర్ సన్నిత్ కుమార్,

డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ నాగరాజు, డీపీఓ రామ్‌చందర్, ఆర్‌బీఎస్‌కే సిబ్బంది, ఎంహెచ్‌టీలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికితీయడమే చేయూత ఫౌండేషన్ లక్ష్యం

ఉమ్మడి నల్లగొండ జిల్లా కబడ్డీ పోటీలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నడిగూడెం,అక్టోబర్19. మీడియా టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారికి తగిన ప్రోత్సాహం అందించడమే చేయూత ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించే ఉమ్మడి నల్లగొండ జిల్లా కబడ్డీ పోటీలను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపేందుకు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ స్వయంగా కబడ్డీ ఆడి వారిని ప్రోత్సహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా క్రీడాకారులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువత తమ క్రీడా నైపుణ్యాలను మెరుగుపరుచుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం కబడ్డీ పోటీల నిర్వహణకు సహకరించిన దాతలను, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌ను చేయూత ఫౌండేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి యూూ స్టేట్ ప్రెసిడెంట్ నలమాధ శ్రీకాంత్ యాదవ్ = రాుఖూూ=జు ఫౌండేషన్ సభ్యులు చిత్తలూరి అనిల్ మండల సమన్వయ సమితి సభ్యులు అనంతుల ఆంజనేయులు, గ్రామ శాఖ అధ్యక్షుడు భువనగిరి ఉపేందర్, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి కాసాని సతీష్, వార్డు సభ్యురాలు దున్న మనీషా, బీఆర్ఎస్ నాయకులు అనంతుల మహేష్, పోలేపల్లి వెంకటేశ్వర్లు, నల్లమాద నారాయణరావు, మేకల గంగరాజు, ఎస్కే జలీల్, ఎండీ రఫీ, మౌలానా, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, చేయూత ఫౌండేషన్ సభ్యులు మేకల వీరబాబు మేకల సాయి శనగని కరుణాకర్ శ్రీరాముల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

వార్డు మెంబర్ల ఫోరం అధ్యక్షుడు శ్యామ్ సుందర్ రెడ్డికి సన్మానం

త్రిపురారం అక్టోబర్ 19 మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో) త్రిపురారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల వార్డు మెంబర్ల ఫోరం అధ్యక్షుడు గోపు శ్యామ్ సుందర్ రెడ్డిని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అలంపల్లి జానయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు డ్రిప్ వెంకట్ రెడ్డి, అవిరెండ్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు సన్మానం

శాలువాలతో సన్మానించిన టేకుమట్ల మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు

భూపాలపల్లి /టేకుమట్ల మీడియా టుడేఅక్టోబర్ 19 టేకుమట్ల గ్రామంలో సద్దుల బతుకమ్మ రంగ రంగ వైభవంగా కొనసాగిందని ఈ కార్యక్రమానికి టేకుమట్ల గ్రామ సర్పంచ్ మాట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలకవర్గం ఎంతో కష్టపడి టేకుమట్ల గ్రామ ప్రజలు ఆడపడుచులు అక్కా చెల్లెలు సద్దుల బతుకమ్మ తీరొక్క పూలతో పేర్చి ఆటపాటలతో కొనసాగిందంటే దీనికి ప్రధాన కారణం టేకుమట్ల సిబ్బంది అని వారు కొనియాడారు అదేవిధంగా టేకుమట్ల ఆడపడుచులు బతుకమ్మ ఆడుకోవడానికి కరెంట్ కొరత లేకుండా చూసిన గడ్డం కిరణ్ కి అదేవిధంగా మాచర్ల రాజేందర్ కి వారు ధన్యవాదాలు తెలియజేశారు అదేవిధంగా టేకుమట్ల గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండి వచ్చే సంవత్సరం సద్దుల బతుకమ్మను ఆడుకోవాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాం రామచందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ బి ఆర్ ఎస్ టౌన్ అధ్యక్షులు నిమ్మల స్వామి, మేకల వెంకటేష్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో ఘనంగా సద్దుల బతుకమ్మ

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 19 : సద్దుల బతుకమ్మ సందర్భంగా రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రామచంద్రారెడ్డి నగర్ కాలనీ లో ఏర్పాటు చేసిన బతుకమ్మ పండుగ సంబరాలలో కాలనీ వాసుల కోరిక మేరకు తన వంతు సహాయంగా ఉత్తమ మొదటి మూడు(3) బతుకమ్మలకు కానుకలుగా, 6 తులాల వెండి పాత్ర, 4 తులాల వెండి పాత్ర, 2 తులాల వెండి పాత్ర లు తాజా మాజీ కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్ బహుమతులు స్పాన్సర్ చేశారు. బహుమతులు అనంతరం కాశీ విశ్వనాథ క్షేత్రం లో జరిగే గంగా హారతిలో పాల్గొన్నారు.

మౌలాలి హనుమాన్ నగర్ లో సద్దుల బతుకమ్మ సంబరాలు మదనబోయిన స్వప్న, స్వాతి ఆధ్వర్యంలో

నూతి విజయకుమార్, మీడియా టుడే,అక్టోబర్ 18, తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ సంబరాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళలు బండారి రాధా, బండారి జ్యోతి, పి. కమల, సి. సత్యమ్మ, మదనబోయిన వసుధ, మదనబోయిన కీర్తన, మదనబోయిన మధులిక, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మాధవరం నగర్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

కూకట్ పల్లి, అక్టోబర్ 18 (మీడియా టుడే ప్రతినిధి) తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడు కలను కూకట్‌పల్లి వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని మాధవరం నగర్ కాలనీలో ఆదివారం మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు ప్రతీక అని పేర్కొన్నారు. పూలను పేర్చి పూజించే విశిష్టమైన సంప్రదాయం తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందన్నారు. మహిళలంతా ఒకచోట చేరి ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. వేడుకల్లో భాగంగా నానబెట్టిన బియ్యం, పాలు, బెల్లం కలిపి గౌరీమాతకు నైవేద్యంగా సమర్పించారు. అనంతరం రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటాలు, ఆటపాటలతో సందడి చేశారు. “చిత్తు చిత్తుల గుమ్మ.. శివుడి ముద్దుల గుమ్మ.. బంగారు బొమ్మ దొరికెనమ్మో ఈ వాడలోన” అంటూ మహిళలు ఉత్సాహంగా బతుకమ్మ ఆటలు ఆడారు. అనంతరం బతుకమ్మలను సమీపంలోని కొలనులో నిమజ్జనం చేసి గౌరమ్మకు భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు. ఈ వేడుకల్లో మాధవరం నగర్ కాలనీకి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలను వైభవంగా జరుపుకున్నారు.

శ్రీ మహిషాసుర మర్ధిని దేవిగా వాసవి మాత

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 19) గద్వాల పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి మాత దేవి నవరాత్రి ఉత్సవాలలో 9వ రోజు శ్రీ మహిషాసుర మర్ధిని దేవిగా అలంకరింపబడి పూజలు అందుకున్నారు.గద్వాల పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో గత తొమ్మిది రోజులుగా జరుగుతున్న దసరా నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారిని రోజుకో అలంకారంలో ఏర్పాటు చేసి ఉదయము పంచామృత అభిషేకంతో పూజలు, హోమాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సోమవారం దుర్గా హోమంలో ఆర్యవైశ్య దంపతులు పాల్గొనగా నరేష్ ఆచార్య జోషి ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు పూజల అనంతరం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా చెందిన జర్నలిస్టులను సన్మానించారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు ఆలూరు బిలకంటి రాము మాట్లాడుతూ అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించినందున ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి,నరహరి శ్రీనివాసులు మేడిశెట్టి కృష్ణ బాణాల వెంకటరమణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు బాదం జగదీష్ పట్టణ ఆర్యవైశ్య మహిళ సంఘం ప్రతినిధులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
మంగళవారం,ఆక్టోబర్ 20, 2026

టీజీపీఎస్సీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

పరీక్షలు ప్రశాంత వాతావరణంలో - నిర్వహించేందుకు అన్ని చర్యలు: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో అక్టోబర్ 19.
తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీ.జీ.పీ.ఎస్.సీ) ఆధ్వర్యంలో ఈ నెల 24న నిర్వహించనున్న కంప్యూటర్ ఆధారిత పరీక్షలకు (సీబీటీ) పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.కాలుష్య నియంత్రణ మండలిలో అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్ట్ గ్రేడ్-××), అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి సంబంధించి పరీక్షల నిర్వహణపై టీ.జీ.పీ.ఎస్.సీ చైర్మన్ బుర్రా వెంకటేశం సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించి పలు సూచనలు చేశారు.కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామంలోని గీతం యూనివర్సిటీలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 24న అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్ట్ గ్రేడ్-××) పోస్టులకు సంబంధించి రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మొదటి సెషన్ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఈ పరీక్షలకు మొత్తం 150 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. మొదటి సెషన్‌కు ఉదయం 8.30 గంటల నుంచి పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారని, ఉదయం 9.30 గంటలకు గేట్లు మూసివేస్తారని తెలిపారు. రెండో సెషన్‌కు మధ్యాహ్నం 1 గంట నుంచి అనుమతిస్తారని, మధ్యాహ్నం 2 గంటలకు గేట్లు మూసివేస్తారని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఈ సమయాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, పుస్తకాలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించడంతో పాటు, కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పరీక్షలను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి, అడిషనల్ కలెక్టర్ పాండు, జిల్లా యువజన క్రీడల శాఖ ఇన్‌చార్జి అధికారి అఖిలేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ స్ఫూర్తితో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి

ఎల్‌నినో ముప్పును ఎదుర్కొనేందుకు ఇప్పటినుంచే ముందస్తు కార్యాచరణ చేపట్టాలి

సౌర విద్యుత్ ఉత్పత్తి పెంచడంపై ప్రభుత్వం దృష్టి సారించాలి

ఈపీడీసీ ప్రతినిధులు ఎస్.సిహెచ్. రంగయ్య, డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి పిలుపు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 19
హైదరాబాద్,తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ ప్రకృతితో మమేకమై జీవించాలని, పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలనే సందేశాన్ని ఇస్తుందని ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (ఈపీడీసీ) పేర్కొంది. ప్రకృతి ప్రాధాన్యతను విస్మరించడం వల్లే నేడు మానవాళి అనేక పర్యావరణ సవాళ్లను ఎదుర్కొంటోందని ఆందోళన వ్యక్తం చేసింది.ప్రస్తుతం కొనసాగుతున్న ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో తీవ్ర విద్యుత్ కొరత ఏర్పడే ప్రమాదం ఉందని, ఈ పరిస్థితి తలెత్తకుండా తెలంగాణ ప్రభుత్వం తక్షణమే ముందస్తు కార్యాచరణకు శ్రీకారం చుట్టాలని ఈపీడీసీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.సిహెచ్. రంగయ్య, కౌన్సిల్ సలహాదారులు డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు.ఎల్‌నినో ప్రభావం పూర్తిస్థాయిలో చూపకముందే ఆందోళనకర పరిస్థితులు కనిపిస్తున్నాయని వారు గుర్తుచేశారు. ముంచుకొస్తున్న సవాళ్లను అధిగమించడానికి బొగ్గు ఆధారిత విద్యుత్‌పై ఆధారపడటాన్ని క్రమంగా తగ్గిస్తూ, సౌర విద్యుత్‌తో పాటు ఇతర పునరుత్పాదక ఇంధన వనరుల ద్వారా విస్తృతంగా విద్యుత్ ఉత్పత్తి చేపట్టి ఇంధన భద్రత సాధించాలని సూచించారు. స్వచ్ఛమైన ఇంధన వనరుల వినియోగంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు.ప్రకృతి సమతుల్యత దెబ్బతిన్నప్పుడు నీరు, విద్యుత్ వంటి కీలక వనరులపై విపరీతమైన ఒత్తిడి పెరుగుతుందని, అలాంటి పరిస్థితులు రాకుండా చర్యలు తీసుకోవడమే సమర్థవంతమైన పాలనకు నిదర్శనమని వారు స్పష్టం చేశారు. వేగంగా అడుగంటుతున్న భూగర్భ జలాలను పెంపొందించేందుకు వర్షపు నీటి సంరక్షణ, ఇంకుడు గుంతల నిర్మాణం, విస్తృతంగా మొక్కలు నాటి కాపాడటం వంటి చర్యలను ప్రజా ఉద్యమంగా మార్చాలని పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని కాపాడుకుంటేనే భావితరాలకు సురక్షితమైన భవిష్యత్తును అందించగలమని, ఎల్‌నినో సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం తక్షణమే సమగ్ర పర్యావరణ ప్రణాళికను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

జర్నలిస్టు వడ్డూరి శ్రీనివాసరావు మృతికి టీడబ్ల్యూజేఎఫ్ సంతాపం

భౌతికకాయానికి నివాళులర్పించిన టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 19
హైదరాబాద్,అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుతో కన్నుమూసిన సీనియర్ జర్నలిస్టు వడ్డూరి శ్రీనివాసరావు భౌతికకాయానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య నివాళులర్పించారు. సోమవారం మధ్యాహ్నం నాగోల్ స్మశానవాటికలో శ్రీనివాసరావు అంత్యక్రియలు జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన మామిడి సోమయ్య ఆయన భౌతికకాయంపై పూలమాల ఉంచి ఘనంగా అంజలి ఘటించారు. ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్ కూడా శ్రీనివాసరావుకు శ్రద్ధాంజలి అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను వారు పరామర్శించి, తమ సానుభూతిని తెలిపారు.అనంతరం మామిడి సోమయ్య మాట్లాడుతూ... నాలుగు పదుల పాటు జర్నలిజం వృత్తిలో కొనసాగిన వడ్డూరి శ్రీనివాసరావు చివరి వరకు నీతి, నిజాయితీలతో జీవించారని కొనియాడారు. పలు ప్రముఖ దినపత్రికల్లో సబ్ ఎడిటర్‌గా, సీనియర్ సబ్ ఎడిటర్‌గా నిబద్ధతతో పనిచేసిన ఆయన మరణం మీడియా రంగానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు పదుల కాలం జర్నలిస్టుగా సేవలందించినప్పటికీ, ప్రభుత్వం నుంచి ఇంటి స్థలం పొందే కల నెరవేరకుండానే ఆయన కన్నుమూయడం విచారకరమన్నారు. తీవ్ర పేదరికంలో ఉన్న శ్రీనివాసరావు కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

పండుగ వెనుక పరమార్థాన్ని తెలుసుకుందాం

మానవత్వంతో కూడిన సమాజాన్ని నిర్మిద్దాం! -మహేందర్ రాజు కాసు

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే ,అక్టోబర్ 19:రామన్నపేటప్రతినిధి
భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పండుగలలో విజయదశమికి ప్రత్యేకమైన స్థానం ఉంది. శరన్నవరాత్రుల అనంతరం వచ్చే విజయదశమి పర్వదినం చెడుపై మంచి, అధర్మంపై ధర్మం, అన్యాయంపై న్యాయం సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుంది. మహిషాసురుడిపై దుర్గామాత సాధించిన విజయం, రావణాసురుడిపై శ్రీరాముడు సాధించిన విజయం ఈ పండుగకు ఆధ్యాత్మిక నేపథ్యాన్ని అందిస్తున్నాయి. అయితే ఈ పురాణగాథల్లో దాగి ఉన్న అసలైన సందేశాన్ని నేటి సమాజం ఎంతవరకు అర్థం చేసుకుంటోంది? పండుగను జరుపుకోవడంతో పాటు దాని పరమార్థాన్ని మన జీవితాల్లో ఆచరిస్తున్నామా? అనే ప్రశ్నలు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేయాలి.

అహంకారానికి అంతం... ధర్మానికి పట్టాభిషేకం!
పురాణాల ప్రకారం, మహిషాసురుడు వరబలంతో అపారమైన శక్తిని సంపాదించి, తనకు ఎదురులేదనే అహంకారంతో దేవతలను, ప్రజలను హింసించాడు. అతని దురహంకారానికి అడ్డుకట్ట వేయడానికి ఆదిశక్తి దుర్గాదేవిగా అవతరించి, తొమ్మిది రోజులపాటు జరిగిన యుద్ధం అనంతరం అతడిని సంహరించింది. ఈ గాథ స్త్రీశక్తికి, ధైర్యానికి, ఆత్మవిశ్వాసానికి, అన్యాయాన్ని ఎదిరించే సంకల్పానికి ప్రతీకగా నిలుస్తుంది.లిలలిఅదేవిధంగా, రామాయణంలో రావణాసురుడు గొప్ప పండితుడు, అపారమైన శక్తి కలిగిన రాజు. అయినప్పటికీ, అహంకారం, అధికార దుర్వినియోగం, పరుల హక్కులను గౌరవించకపోవడం అతని పతనానికి కారణమయ్యాయి. మరోవైపు, శ్రీరాముడు ధర్మం, సహనం, కర్తవ్యనిష్ఠ, మాట నిలబెట్టుకునే స్వభావానికి ప్రతీకగా నిలిచాడు. చివరకు జరిగిన యుద్ధంలో శ్రీరాముడు రావణుడిని సంహరించి ధర్మవిజయాన్ని చాటాడు.ఈ రెండు గాథలు మనకు ఒకే సత్యాన్ని బోధిస్తున్నాయి.మనిషి పతనానికి కారణం అతని బలహీనత మాత్రమే కాదు; తన బలాన్ని చూసుకొని ఇతరులను తక్కువగా భావించే అహంకారం కూడా.మనిషి విజయానికి కారణం కేవలం శక్తి కాదు; ఆ శక్తిని సద్వినియోగం చేసే వివేకం, విలువలు, మానవత్వం.

నేటి సమాజంలోనూ మహిషాసురులు, రావణాసురులు ఉన్నారా?
నేటి కాలంలో మహిషాసురులు, రావణాసురులు పురాణాల్లో కనిపించిన రూపాల్లో మనకు ఎదురుకాకపోవచ్చు. కానీ వారి ప్రతికూల లక్షణాలు మాత్రం మన సమాజంలో అనేక రూపాల్లో కనిపిస్తున్నాయి.అవినీతి రూపంలో ఒకరు, అధికార అహంకారం రూపంలో మరొకరు, మహిళలపై వేధింపుల రూపంలో ఇంకొకరు, కులమత విద్వేషాల రూపంలో మరికొందరు సమాజానికి హాని కలిగిస్తున్నారు. స్వార్థం కోసం ఇతరులను మోసం చేయడం, బలహీనుల హక్కులను హరించడం, వృద్ధులను నిర్లక్ష్యం చేయడం, ప్రకృతిని ధ్వంసం చేయడం, సామాజిక మాధ్యమాల్లో అసత్యాలను వ్యాప్తి చేయడం వంటి చర్యలు సమాజంలో కొత్త సవాళ్లుగా మారుతున్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో రావణుడి దిష్టిబొమ్మను దహనం చేయడం మాత్రమే కాకుండా, మనలోని అహంకారాన్ని కూడా దహనం చేయాలి. మహిషాసురుడి సంహారాన్ని స్మరించుకోవడంతో పాటు మనలోని అసూయ, ద్వేషం, క్రూరత్వం, స్వార్థాన్ని తొలగించుకోవాలి .ఎందుకంటే, మన చేతిలోని బాణం కంటే మన మనసులోని ఆలోచన శక్తివంతమైనది. మనం వెలిగించే దీపం కంటే మన ప్రవర్తన సమాజానికి ఎక్కువ వెలుగునివ్వగలదు.

మహిళలకు గౌరవం... సమాజానికి నిజమైన విజయదశమి!
దుర్గామాత విజయగాథ స్త్రీశక్తి గొప్పతనాన్ని చాటిచెబుతుంది. కానీ నేటికీ మహిళలు వివక్ష, వేధింపులు, హింస వంటి సమస్యలను ఎదుర్కొంటున్న సందర్భాలు కనిపిస్తున్నాయి. ఒకవైపు అమ్మవారిని శక్తిస్వరూపిణిగా పూజిస్తూ, మరోవైపు మహిళల గౌరవాన్ని కాపాడలేకపోతే మన పండుగల పరమార్థం నెరవేరినట్లు ఎలా అవుతుంది?ప్రతి మహిళకు సమాన అవకాశాలు కల్పించడం, బాలికల విద్యకు ప్రాధాన్యం ఇవ్వడం, మహిళల భద్రతను కాపాడడం, వారి నిర్ణయాలను గౌరవించడం మనందరి బాధ్యత. స్త్రీని పూజించడం అంటే కేవలం దేవాలయంలో పూలు సమర్పించడం కాదు; ఆమెకు జీవితంలో గౌరవం, స్వేచ్ఛ, భద్రత కల్పించడం.మహిళకు గౌరవం లభించిన ఇంటిలో సంస్కారం వికసిస్తుంది. మహిళకు భద్రత లభించిన సమాజంలో నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది.

యువతకు విజయదశమి ఇచ్చే పిలుపు
నేటి యువతే రేపటి దేశ భవిష్యత్తు. వారి చేతుల్లో సాంకేతిక పరిజ్ఞానం ఉంది, అపారమైన అవకాశాలు ఉన్నాయి, ప్రపంచాన్ని మార్చగల శక్తి ఉంది. అయితే ఆ శక్తికి క్రమశిక్షణ, బాధ్యత, నైతిక విలువలు తోడైతేనే సమాజానికి మేలు జరుగుతుంది.చదువులో కష్టపడటం, ఉద్యోగంలో నిజాయితీగా పనిచేయడం, తల్లిదండ్రులను గౌరవించడం, మహిళలను సమానంగా చూడడం, వ్యసనాలకు దూరంగా ఉండడం, ఇతరుల విజయాన్ని చూసి అసూయపడకుండా స్ఫూర్తి పొందడం యువత అలవర్చుకోవాల్సిన లక్షణాలు.ఓటమి ఎదురైనప్పుడు కుంగిపోకుండా మళ్లీ ప్రయత్నించడం, సమస్యలు వచ్చినప్పుడు తప్పుదారులు పట్టకుండా ధైర్యంగా ఎదుర్కోవడం, విజయం సాధించినప్పుడు అహంకారానికి లోనుకాకుండా వినయంగా ఉండడం నిజమైన వ్యక్తిత్వానికి నిదర్శనాలు.విజయదశమి రోజున ఆయుధపూజ, వాహనపూజ, పుస్తకపూజ చేయడం మన సంప్రదాయం. అయితే ఆ పూజలతో పాటు మన చేతిలోని పుస్తకాన్ని జ్ఞానానికి,మన వృత్తిని సేవకు, మన సంపాదనను సమాజహితానికి, మన ప్రతిభను దేశాభివృద్ధికి ఉపయోగించాలనే సంకల్పం తీసుకోవాలి.

కుటుంబాల్లో ప్రేమ... సమాజంలో ఐక్యత!
విజయదశమి మనకు మరో ముఖ్యమైన విషయాన్ని గుర్తుచేస్తుంది. మనిషి ఎంత సంపద సంపాదించినా, ఎంత ఉన్నతమైన పదవిని పొందినా, కుటుంబంలో ప్రేమ, సమాజంలో గౌరవం లేకపోతే ఆ విజయానికి సంపూర్ణత ఉండదు.నేటి వేగవంతమైన జీవితంలో కుటుంబ సభ్యుల మధ్య సంభాషణ తగ్గిపోతోంది. వృద్ధ తల్లిదండ్రులు ఒంటరితనాన్ని అనుభవిస్తున్న సందర్భాలు ఉన్నాయి. చిన్నచిన్న అపార్థాలు పెద్ద విభేదాలుగా మారుతున్నాయి. కులం, మతం, ప్రాంతం, రాజకీయ అభిప్రాయాల పేరుతో మనుషుల మధ్య దూరాలు పెరుగుతున్నాయి.ఇలాంటి సమయంలో విజయదశమి మనకు ప్రేమను పంచాలని, క్షమాగుణాన్ని అలవర్చుకోవాలని, పెద్దలను గౌరవించాలని, పిల్లలకు విలువలను నేర్పించాలని సందేశమిస్తోంది.పండుగ రోజున కొత్త బట్టలు కొనడం ఎంత ఆనందాన్నిస్తుందో, అవసరంలో ఉన్నవారికి ఒక పూట భోజనం అందించడం కూడా అంతే ఆనందాన్ని ఇస్తుంది. ఇంటిని అలంకరించడం ఎంత ముఖ్యమో, మనసులోని ద్వేషాన్ని తొలగించుకోవడం అంతకంటే ముఖ్యం.పండుగ మన ఇంటికి ఆనందాన్ని తీసుకురావాలి. మన మంచితనం ఇతరుల జీవితాల్లోనూ ఆనందాన్ని నింపాలి. అదే నిజమైన పండుగ స్ఫూర్తి.పది తలల రావణుడి కంటే మనిషిలోని పది చెడు లక్షణాలే ప్రమాదకరం!రావణుడికి పది తలలు ఉన్నాయని మన పురాణగాథలు చెబుతాయి. నేటి మనిషి కూడా తనలోని పది చెడు లక్షణాలను గుర్తించి జయించడానికి ప్రయత్నించాలి. అహంకారం, అసూయ, కోపం, అత్యాశ, స్వార్థం, ద్వేషం, అబద్ధం, అవినీతి, సోమరితనం, అమానవత్వం వంటి లక్షణాలను విడిచిపెట్టడానికి ప్రతి ఒక్కరూ సంకల్పించాలి.ఒక ఉపాధ్యాయుడు విద్యార్థికి జ్ఞానాన్ని పంచితే, ఒక అధికారి అవినీతికి దూరంగా ఉంటే, ఒక రాజకీయ నాయకుడు ప్రజాసేవకు అంకితమైతే, ఒక వ్యాపారి నిజాయితీగా వ్యవహరిస్తే, ఒక పౌరుడు తన బాధ్యతలను నెరవేరిస్తే సమాజంలో మంచి మార్పు ప్రారంభమవుతుంది.ప్రపంచాన్ని మార్చాలనే ఆశ గొప్పదే. కానీ ఆ మార్పు మనతోనే ప్రారంభం కావాలి.ఇతరుల్లోని తప్పులను ఎత్తిచూపే ముందు మనలోని లోపాలను సరిదిద్దుకోవాలి.పండుగ జరుపుకోవడం మాత్రమే కాదు... పరమార్థాన్ని ఆచరించాలి!ప్రతి విజయదశమి మనకు ఒక కొత్త అవకాశాన్ని అందిస్తుంది. గతంలో చేసిన తప్పులను సరిదిద్దుకోవడానికి, విభేదాలను పక్కనపెట్టి కలిసిమెలిసి జీవించడానికి, మంచి అలవాట్లను అలవరచుకోవడానికి, సమాజానికి ఉపయోగపడే పనులను ప్రారంభించడానికి ఇది సరైన సందర్భం.దుర్గామాతను పూజించే మన చేతులు ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలి. శ్రీరాముడిని స్మరించే మన పెదవులు సత్యాన్ని పలకాలి. పండుగ సందర్భంగా వెలిగించే దీపాల వెలుగు మన ప్రవర్తనలోనూ ప్రతిబింబించాలి.మన పిల్లలకు పురాణగాథలు చెప్పడంతో పాటు వాటిలోని విలువలను ఆచరణలో చూపించాలి. ఎందుకంటే పిల్లలు మన మాటల కంటే మన చేతలను ఎక్కువగా అనుసరిస్తారు. పెద్దలు నిజాయితీగా జీవిస్తేనే తరువాతి తరాలకు మంచి సమాజాన్ని అందించగలుగుతాం .చివరగా మనలోని చెడును జయించినప్పుడే నిజమైన విజయదశమి!విజయదశమి అంటే గతంలో దేవతలు సాధించిన విజయాన్ని స్మరించుకోవడం మాత్రమే కాదు; నేడు మనం సాధించాల్సిన విజయాన్ని గుర్తించడం కూడా.లి మనలోని అహంకారంపై వినయం గెలవాలి. ద్వేషంపై ప్రేమ గెలవాలి. అసత్యంపై సత్యం గెలవాలి. అన్యాయంపై న్యాయం గెలవాలి. స్వార్థంపై మానవత్వం గెలవాలి.మహిషాసురుడిని సంహరించిన దుర్గామాత మనకు ధైర్యాన్ని నేర్పుతుంది. రావణుడిని ఓడించిన శ్రీరాముడు మనకు ధర్మమార్గాన్ని చూపిస్తాడు. ఆ ఇద్దరి విజయగాథల స్ఫూర్తితో మన జీవితాలను తీర్చిదిద్దుకోవడం మన బాధ్యత.చెడుపై మంచి సాధించే విజయం ఒక రోజుకే పరిమితం కాకూడదు. అది మన జీవిత విధానంగా మారాలి. అదే విజయదశమి అందించే శాశ్వత సందేశం!-మహేందర్ రాజు కాసుకరినగర్

ప్రజావాణిలో గై హాజరు అయిన అధికారులు

ప్రజావాణిలో ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేనా

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 19
సైదాపూర్ మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ ఆదేశాలతో ప్రజావాణి నిర్వహిస్తున్న కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లే దానికి ప్రజావాణి నిర్వహిస్తున్నారు ప్రజలకు ఉన్న సమస్యలను పరిష్కారం చేయడానికి ప్రజావాణి నిర్వహిస్తున్నారు కానీ కొంతమంది అధికారులు ప్రభుత్వ ఆదేశాలను కలెక్టర్ ఆదేశాలను తుంగలో తొక్కుతూ తమ ఇష్టారాజంగా నడుస్తున్నారు ప్రజావాణికి హాజరు కానీ అధికారులపై కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలి అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు గై హాజర్ అయిన అధికారులు ఏఈ అగ్రికల్చర్ ఏ ఈ కరెంట్ డిపార్ట్మెంట్ వైద్య అధికారి ఆప్కారి శాఖ అధికారి అంగన్వాడి అధికారి

పేదల పాలిట వరం సిఎం సహాయనిధి

- లబ్దిదారురాలికి రూ.1.08 లక్షల చెక్కు అందజేత.

మహబూబ్ నగర్, అక్టోబర్ 19(మీడియా టుడే):-
ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కొండంత అండగా నిలుస్తోందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ అర్బన్ పరిధిలోని హబీబ్‌నగర్‌కు చెందిన రజియా బేగం (భర్త సయ్యద్ వికారుద్దీన్)కు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన రూ.1,08,000 ఆర్థిక సహాయం చెక్కును ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. రజియా బేగం దరఖాస్తును పరిశీలించిన ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.1.08 లక్షల ఆర్థిక సాయం మంజూరు చేసింది. ఈ మేరకు మంజూరైన చెక్కును జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లబ్ధిదారురాలికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పేదలు, ఆపదలో ఉన్న బాధితులకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయంపై లబ్ధిదారు కుటుంబం హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖాజా తదితరులు పాల్గొన్నారు.

కాచిగూడలో ఘనంగా దేవీ శరన్నవరాత్రి వేడుకలు

జై అంబే భవానీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 19
కాచిగూడలోని కుత్బీగూడ ప్రాంతంలో జై అంబే భవానీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి మాజీ మంత్రి సి. కృష్ణ యాదవ్, భువనగిరి డిప్యూటీ కలెక్టర్ సిద్ధాల కృతిక ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వి.ఎన్. కుమారస్వామి, టిల్లు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. కాచిగూడ ప్రాంతంలో జై అంబే భవానీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక, సాంస్కృతిక సేవా కార్యక్రమాలను ముఖ్య అతిథులు అభినందించారు.అనంతరం ముఖ్య అతిథులను అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో స్థానిక ప్రజలు, భక్తులు, యూత్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

సర్దార్ సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం

గాజులగట్టులో పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా. భూక్యా మురళి నాయక్

మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా అక్టోబర్ 19)
బహుజనుల హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం, ఆయన పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్యా మురళి నాయక్ అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గాజులగట్టు గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సర్వాయి పాపన్న గౌడ్ బహుజనుల ఆకాంక్షలకు ప్రతీకగా నిలిచారని కొనియాడారు. కులవృత్తులపై ఆధారపడి జీవించే ప్రజలతో పాటు బహుజన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేయాలనే లక్ష్యంతో హైదరాబాద్ నగర నడిబొడ్డున ఆయన విగ్రహ ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ గౌడ్ భూమిపూజ నిర్వహించారని తెలిపారు. మహనీయుల ఆశయాలు, ఆలోచనలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తోందని పేర్కొన్నారు.

బీసీల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి
బహుజనుల హక్కులు, సామాజిక న్యాయం సాధనలో సర్వాయి పాపన్న గౌడ్ చూపిన మార్గాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఆయన త్యాగాలను, పోరాట పటిమను గుర్తుచేసుకుంటూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు.గాజులగట్టు గ్రామంలో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, జిల్లా, మండల స్థాయి నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

గంగ నీళ్ళ జాతర విజయవంతానికి సహకరించిన అధికారులకు ధన్యవాదాలు

నిర్మల్ ఆడెల్లి మహా పోచమ్మ దేవస్థానం: (మీడియా టుడేసబ్ ఎడిటర్) అక్టోబర్ 17 2026



దేవాదాయ ధర్మాదాయ శాఖ
శ్రీ మహా పోచమ్మ దేవస్థానము
అడెల్లి గ్రా॥ సారంగాపూర్ మం॥ నిర్మల్ జిల్లా

తేది: 19-10-2026

ప్రెస్ నోట్

శ్రీ మహా పోచమ్మ దేవస్థానం, అడెల్లి గ్రామం, సారంగాపూర్ మండలం, నిర్మల్ జిల్లా నందు ప్రతి సంవత్సరం నిర్వహించే గంగనీళ్ళ జాతర -2026, తేది: 17.10.2026 నుండి 18.10.2026 వరకు ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దిగ్విజయంగా విజయవంతము చేయుటలో సహకరించిన వివిధ గ్రామ సర్పంచ్‌లకు, ఉప సర్పంచ్‌లకు, మాజీ చైర్మన్‌లకు, మాజీ ధర్మకర్తల మండలి సభ్యులకు, సమస్త భక్తులకు, దాతలకు, నాయకులకు, అడెల్లి గ్రామాభివృద్ధి కమిటీ వారికి, పోలీస్ శాఖవారికి, రెవెన్యూ శాఖ వారికి, మత్స్య శాఖ వారికి, పంచాయతీరాజ్ శాఖ వారికి, ఆరోగ్య శాఖ వారికి, విద్యుత్ శాఖ వారికి, ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయుల వారికి పేరు పేరునా ధన్యవాదములు తెలుపుచున్నాము.

Executive Officer
Maha Pochamma Temple
ADELLY, Mdl: Sarangapur
Nirmal Dist.

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం ఆడెల్లి శ్రీ మహా పోచమ్మ దేవస్థానం ఆధ్వర్యంలో అక్టోబర్ 17, 18 తేదీల్లో నిర్వహించిన గంగనీళ్ళ జాతర విజయవంతంగా ముగిసింది. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టిన పోలీస్, రెవెన్యూ, వైద్య, పంచాయతీరాజ్, ఆర్టీసీ, విద్యుత్, అగ్నిమాపక శాఖల అధికారులు, సిబ్బందికి మొదలైన వారికి ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులు, భక్తులు, దాతలు, నాయకులు, మీడియా ప్రతినిధులు జాతర విజయవంతానికి అందించిన సహకారానికి ధన్యవాదాలు తెలియజేశారు. అందరి సమన్వయం, సహకారంతో గంగనీళ్ళ జాతర విజయవంతంగా ముగిసిందని ఆలయ ఈ. ఓ భూమయ్య నిర్వాహకులు పేర్కొన్నారు.

ఉప్పల్ మినీ శిల్పారామంలో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన

- వివిధ అంశాలతో ఆకట్టుకున్న కళాకారులు

మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 19:

ఉప్పల్ మినీ శిల్పారామంలో సోమవారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా అలరించింది. నృత్య గురువు ప్రతిభ రాజ్ గౌడ్ శిష్య బృందం తమ అద్భుత ప్రదర్శనతో ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. మూషిక వాహన, సౌభాగ్యలక్ష్మి, అన్నమాచార్య కీర్తన, అష్టలక్ష్మి, బ్రహ్మాంజలి, అఖిలాండేశ్వరి, అంబాష్టకం, దేవీస్తుతి, మహిషాసుర మర్దిని, మంగళహారతి తదితర అంశాలను కళాకారులు ప్రదర్శించారు. హేమ, పునీత, నేహా, ఆరాధ్య, వైష్ణవి, కీర్తిక, నామశ్విత, తాన్విత, సుధీక్ష, అమూల్య, లెక్షన, మన్విత, కుండానే, యోషిత తదితరులు తమ నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి.

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 19):

నేషనల్ హెల్త్ మిషన్ జాయింట్ యాక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్రం ఉపాధ్యక్షులు యండి.గౌస్ పాషా మరియు మహిళా అడ్డల్ సెక్రెటరీ కల్పన ఆధ్వర్యంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ సి వంశీకృష్ణ గారిని ఎన్హెచ్ఎం ఉద్యోగుల సమస్యలపై సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి దగ్గరికి తీసుకెళ్లి పరిష్కారం చేయిస్తానని అలాగే 3రోజుల తర్వాత రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ నీ కూడా పిలిపించి ముఖ్యమంత్రి తో చర్చలు కూడా జరిపేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్హెచ్ఎం జేఏసీ ప్రెసిడెంట్ డాక్టర్ బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి డి కుమార్, గౌరవ అధ్యక్షులు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు డాక్టర్ జగన్, ట్రెజరర్ ప్రవీణ్ మరియు అచ్చంపేటకు చెందిన స్టాఫ్ నర్సు, ఏఎన్ఎంలు,తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ లో ఉంచొద్దు:

కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 19 : ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఐడీఓసీ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి,అధికారులతో కలిసి ప్రజల నుంచి 44 అర్జీలు స్వీకరించారు. అత్యధికంగా కరీంనగర్ నగరపాలికకు 19 దరఖాస్తులు వచ్చాయి.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..సోమవారం కల్లా శాఖల లాగిన్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.వచ్చే సోమవారం నుంచి మొదటి గంటలో పెండింగ్ దరఖాస్తులను ప్రత్యక్షంగా పరిశీలిస్తానని.. ఈ లోగా అధికారులు లాగిన్ లో ఉన్న దరఖాస్తులను క్లియర్ చేయాలని సూచించారు. కలెక్టరేట్ సూపరింటెంటెడెంట్లు కాళీ చరణ్, మాధవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్ ను జయప్రదం చేయండి.సీఐటీయూ

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 19)

కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 25, 26 న జరిగే ధర్నా కార్యక్రమానికి జిల్లాలోని కార్మిక వర్గం అధిక సంఖ్యలో హాజరు కావాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉప్పేర్ నరసింహ,వివి నరసింహ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని స్థానిక సిఐటియు కార్యాలయంలో ధర్నా పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వర్గ సమస్యల పరిష్కారంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని,సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన హామీల అమలు కోసం అక్టోబర్ 25, 26న రెండు రోజులపాటు హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద సిఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు.నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని,పాత కార్మిక చట్టాలను పునరుద్ధరణ చేయాలని, కార్మికులు అందరికి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ ధర్నా ను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఆశా కార్యకర్తలకు సైతం ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పారితోషికం లేని పనులు చేయించరాదని కనీస వేతనాలను అమలు చేయాలని, ఆశాలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని జరిగే ఈ ధర్నా కార్యక్రమానికి జిల్లాలోని ఆశ వర్కర్లు సైతం అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మ, సునీత,పద్మా, కవిత,కేబీ సునీత నాయకులు సునీత, సునీత తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని రైస్ మిల్లులో కోట్ల విలువ చేసే ధాన్యం మాయంపై

అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

దళిత ఆకుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి.

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 19): నాగర్ కర్నూల్ జిల్లాలో పార బాయిల్డ్ ఇండస్ట్రీస్ రైస్ మిల్లులలో ప్రభుత్వం ధాన్యం కోట్లల్లో విలువచేసే టన్నులకొద్ది ధాన్యం మాయంపై ఇప్పటికైనా నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని రైసు మిల్లులను తనిఖీలు జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా దళిత హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి డిమాండ్ చేశారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ లక్ష్మణ చారి భవన్ లో, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం కొత్త రామస్వామి జిల్లా కోశాధికారి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి నాగర్కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి పాల్గొని మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో మొన్న తాడూరు మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహ పారుబాయిల్డ్ ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో దాదాపు 19 కోట్లలలో ప్రభుత్వ ధాన్యం మాయమైనాయి, అదేవిధంగా నేడు నాగర్కర్నూల్ మండలం మంతటి గ్రామంలో శ్రీ మహాలక్ష్మి ఫర్బైల్డ్ ఇండస్ట్రీస్ రైస్ మిల్లు లో భారీగా 9, 68 కోట్ల ప్రభుత్వ ధాన్యం మాయమై ఇవ్వడం చూస్తున్నాం, దేశంలో ఏలినో ప్రభావం వల్ల భారతదేశం సంక్షోభంలోకి నెట్టబడుతున్న తరుణంలో అదే అదునుగా రైస్ మిల్లు యజమానులు టన్నులకొద్దీ రైసు కోట్లల్లో భారీగా అవినీతి చేయడం సమంజసం కాదా అని అన్నారు, ఇప్పటికీ 14 మంది పైనకేసులు నమోదు అయినప్పటికీ ఎంక్వయిరీ చేసి ప్రభుత్వానికి ధాన్యాన్ని అప్పజెప్పే విధంగా ఎంక్వయిరీ చేసి ప్రభుత్వ ధ్యానం కొరత నుండి విముక్తి కలిగించాలని సివిల్ సప్లై, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి తనిఖీలు పకిరిబంది నిర్వహించి రైస్ మిల్లు యజమానులతో ప్రతి ఏడాది సోదాలు చేస్తే భారీగా అవినీతికి పాల్పడకుండా ఉంటారని అధికారులు చూసి ఉన్నట్లు వ్యవహరించడం వలన రైస్ మిల్ యజమానులు అలుసుగా తీసుకొని ఇష్టా రీతిగా వ్యవహరించడం వల్లే కోట్ల విలువ చేసే భారీ కుంభకోణాలకు తెర లేపుతున్నారని అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లాలో అన్ని రైస్ మిల్లులలో తనిఖీలు నిర్వహించి ప్రభుత్వ ధాన్యం నిలువలను పగడ్బందీగా సోదాలు జరిపి రైస్ మిల్లుల్లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని నిల్వలు లేని రైస్ మిల్లులను వెంటనే లైసెన్సులను రద్దు చేయాలని, సివిల్ సప్లై, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తప్పకుండా విచారణలు జరిపి ప్రభుత్వ ధాన్యం కాపాడాలని డిమాండ్ చేశారు, నాగర్ కర్నూలు జిల్లాలోని రైసుమిల్లను తనిఖీలు చేయాలని లేనియెడల తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి నాగర్ కర్నూలు జిల్లా సమితి తరపున జిల్లా వ్యాప్తంగా రైసు మిల్లుల ముందు పై సంబంధిత అధికారుల కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి డిహెచ్పిఎస్ రాష్ట్ర సమితి సభ్యులు వంకేశ్వరం శ్రీనివాసులు, ఏఐటీయూసీ నాగర్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, నాయకులు, ఈర్ల హుస్సేన్, శేఖర్, విజయ్, సత్యం తదితరులు పాల్గొన్నారు,

అమ్రాబాద్ మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలి: సిపిఎం పార్టీ

మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 19): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలాన్ని కరువు మండలముగా ప్రకటించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు(సిపిఎం) ఆధ్వర్యంలో అమ్రాబాద్ మండలాన్ని కరువు మండలముగా ప్రకటించి పంటలు నష్టపోయిన రైతులకు 25 వేల రూపాయలు ఎకరాకు పంట నష్ట పరిహారం చెల్లించాలని సిపిఎం పార్టీ అమ్రాబాద్ మండల కార్యదర్శి ఎస్. మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ ని నో ప్రభావం వలన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు పడక పత్తి పంట మొక్కజొన్న పంట వేసిన రైతులు ఒక ఎకరాకు 30 35 వేల నుండి పెట్టుబడి పెట్టి పంటల దిగుబడి రాక నష్టపోయినారు కాబట్టి రైతులకు ఎకరాకు 25 వేల రూపాయల చొప్పున పంట నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేశారు. రైతులందరూ కష్టాలలో ఉన్నప్పుడు ప్రభుత్వము ఆదుకోవాల్సిన బాధ్యత ఉంది కాబట్టి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు చెన్న కిష్టయ్య, బాలకృష్ణయ్య, కాంతయ్య, పర్వతాలు, ఎం.పర్వతాలు, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

శాతవాహన యూనివర్సిటీలో 49 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి అనుమతి

మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , అక్టోబర్ 19 తెలంగాణరాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు.తొలి విడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఏడు విశ్వవిద్యాలయాల్లో మొత్తం 429 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను ప్రత్యక్ష నియామకాల ద్వారా భర్తీ చేయనుండగా, శాతవాహన యూనివర్సిటీ పరిధిలో 49 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతినిచ్చిందని మంత్రి తెలిపారు. ఈ నియామకాలకు సంబంధించి రాష్ట్ర ఆర్థిక శాఖ జీవో నంబర్లు 141, 142లను విడుదల చేసిందని, కామన్ గైడ్‌లైన్స్ మరియు రోస్టర్ విధానానికి అనుగుణంగా ఈ నెలాఖరు నాటికి నోటిఫికేషన్లు వెలువడనున్నాయని పేర్కొన్నారు.శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని వివిధ కళాశాలల్లో ఖాళీల వివరాలు:యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ హుస్నాబాద్:కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ 7,సిఎస్ సి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ 7, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ 7,ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ 5, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ 1, మెకానికల్ ఇంజినీరింగ్ 2, ఇంగ్లీష్ 1, మ్యాథమెటిక్స్: 2 ఫిజిక్స్ 2, కెమిస్ట్రీ 2, ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్1, లైబ్రేరియన్ 1,యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లా యూనివర్సిటీ క్యాంపస్ లా న్యాయశాస్త్రం 8, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఎల్ఎండీ క్యాంపస్, ఫార్మసీ 2, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ యూనివర్సిటీ క్యాంపస్: కామర్స్ 1ఈ పోస్టుల భర్తీ ద్వారా ఉన్నత విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు నాణ్యమైన విద్యాబోధన అందుబాటులోకి వస్తుందని మంత్రి వివరించారు. అర్హత గల నిరుద్యోగ యువత ఈ నియామక అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

త్రాగునీటికి ప్రాధాన్యం ఇవ్వాలి

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి -ఈర్లపూడి చెరువును పరిశీలించిన మంత్రి

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి

నీటిని పొదుపుగా, జాగ్రత్తగా వాడుకోవాలని, తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి సోమవారం రఘునాథపాలెం మండలం ఈర్లపూడి చెరువును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నాగార్జున సాగర్ జలాల ఆధారంగా, మంచుకొండ లిఫ్ట్ ద్వారా నీటిని విడుదల చేసి ఈర్లపూడి చెరువును నింపడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఎల్నినో ప్రభావం తీవ్రంగా ఉన్నందున, రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉందన్నారు. అలాగే సమీప కాలంలో వర్షాలు పడే సూచనలు తక్కువగా ఉన్నందున నీటిని ఎంతో జాగ్రత్తగా, పొదుపుగా వినియోగించుకోవాలని రైతులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చెరువులోని నీటిని తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ వాడుకోవాలని సూచించారు. రైతులు నీటి అవసరం చాలా తక్కువతో సాగయ్యే ఆరుతడి పంటలు సాగు చేయాలని, వరి, మొక్కజొన్న లాంటి పంటలు సాగుచేయవద్దని సూచించారు. ఎల్నినో ప్రభావంతో వర్షాలు పడకపోవడంతో పాటు, ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశాలు ఉన్నాయని, నీరు, కరంట్ కొరత ఏర్పడే ప్రమాదం ఉందని మంత్రి అన్నారు. ప్రజలకు, పశు పక్ష్యాదులకు త్రాగునీరు ఎంతో ముఖ్యమని, నీటిని, కరంట్ ను పొదుపుగా వాడుకోవాలని మంత్రి తెలిపారు.ఈ పర్యటనలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అధికారులు, తదితరులు ఉన్నారు

ధమ్మచక్ర పరివర్తన దినోత్సవానికి నాగ్‌పూర్‌కు వెళ్ళిన రాంటెక్ బౌద్ధ ప్రజలు

- దీక్షాభూమిలో బుద్ధుడు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కు

నివాళులు అర్పించనున్న బౌద్ధ ప్రజలు.

ముథోల్ అక్టోబర్ 19 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:

మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ప్రతి సంవత్సరం నిర్వహించే ధమ్మచక్ర పరివర్తన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముథోల్ మండలం రాంటెక్ గ్రామానికి చెందిన బౌద్ధ ప్రజలు నాగ్‌పూర్‌కు వెళ్లి దీక్షాభూమిని సందర్శించారు. విజయదశమి సందర్భంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా బౌద్ధ ప్రజలు దీక్షాభూమికి చేరుకుని గౌతమ బుద్ధుడు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కు నివాళులర్పించి, బుద్ధ వందనలు సమర్పిస్తారు.ఈ సందర్భంగా రాంటెక్ గ్రామానికి చెందిన బౌద్ధ ప్రజలు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ధమ్మచక్ర పరివర్తన దినోత్సవం సందర్భంగా గ్రామం నుంచి నాగ్‌పూర్‌కు బయలుదేరి దీక్షాభూమిని సందర్శించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన బౌద్ధ ధమ్మ మార్గంలో నడుస్తూ, గౌతమ బుద్ధుడి బోధనలను ఆచరించడమే తమ లక్ష్యమని తెలిపారు.బుద్ధుడు బోధించిన శాంతి, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని వారు పేర్కొన్నారు. అంబేద్కర్ బౌద్ధ ధమ్మాన్ని స్వీకరించిన చారిత్రక ప్రదేశమైన నాగ్‌పూర్ దీక్షాభూమిని సందర్శించడం తమకు ఎంతో స్ఫూర్తినిస్తుందని తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమంలో పాల్గొంటూ బౌద్ధ ధమ్మంపై తమకున్న విశ్వాసాన్ని చాటుకుంటున్నామని రాంటెక్ గ్రామ బౌద్ధ ప్రజలు వెల్లడించారు.

రామ్ చందర్ నగర్ లో దేవీ నవరాత్రుల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు

చిలుకూరు అక్టోబర్ 19 (మీడియా టుడే-:)

చిలుకూరు మండలం రామచంద్ర నగర్ లో దుర్గామాత నవరాత్రులు సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాయిలి నాగరాజు మాట్లాడుతూ కనకదుర్గ తల్లి దీవెనలతో గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండి గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో హాయిగా ఉండాలన్నది నా యొక్క ఆకాంక్ష అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాయలి నాగరాజు, ఉపసర్పంచ్ దొంగరి కృష్ణకుమారి సోమయ్య, గ్రామపంచాయతీ పాలకవర్గం పెరక సంఘం సూర్యాపేట జిల్లా యూత్ అధ్యక్షుడు బుడిగం కిరణ్ కుమార్ వర్మ, గుడిగం కిషోర్, కనకదుర్గమ్మ విగ్రహం దాత సుందరి కృష్ణయ్య అనసూయమ్మ, బుడిగం కిషోర్ శైలజ, పల్లా నరేష్, విజయ, పాయలి అశోకు శ్రీలత, వార్డు నెంబర్లు గ్రామ పెద్దలు ఉద్యోగస్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

క్రాంతి నగర్ మహిళలను ఆశ్చర్యపరిచి దసరా శుభాకాంక్షలు తెలిపిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆలేరు ఆర్సీ, అక్టోబరు19/మీడియా టుడే:

సద్దుల బతుకమ్మ వేడుకల సందర్భంగా ఎలాంటి ముందస్తు సమాచారం, హంగామా లేకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అకస్మాత్తుగా క్రాంతి నగర్ మహిళల ముందుకు వచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు.కాంతి నగర్‌లో బతుకమ్మ ఆడుతున్న ఆడబిడ్డల వద్దకు ఆయన ఎలాంటి ప్రోటోకాల్ ఆర్భాటాలు లేకుండా సాధారణ వ్యక్తిలా నేరుగా వెళ్లారు. ఎవరికీ చెప్పకుండా అకస్మాత్తుగా తమ మధ్యకు వచ్చిన ఎమ్మెల్యేను చూసి క్రాంతి నగర్ మహిళలు ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. అనంతరం ఎమ్మెల్యే మహిళలందరికీ ఆప్యాయంగా దసరా మరియు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ పూట తమ బతుకమ్మ సంబరాల్లో పాల్గొని సర్ప్రైజ్ చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చొరవపై స్థానిక మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ, ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్‌లో ఘనంగా దసరా వేడుకలు

ఆయుధ, జమ్మి మరియు వాహన పూజల్లో పాల్గొన్న: కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్

మీడియా టుడే , అక్టోబర్ 19 : కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోని పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు దసరా పండగ సందర్భంగా నిర్వహించిన ఆయుధ , జమ్మి మరియు వాహన పూజా కార్యక్రమాల్లో పోలీసు కమీషనర్ గౌష్ ఆలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ మాట్లాడుతూ. కమీషనరేట్ ప్రజలకు దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. కమీషనరేట్ ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ రిజర్వు ఇన్స్పెక్టర్లు జానీమియా, శ్రీధర్ రెడ్డి , కిరణ్ కుమార్ లతో పాటు ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

కల్వకుర్తి ఎల్ఐసీ కార్యాలయంలో ఘనంగా దుర్గాదేవి పూజ

ఏజెంట్లు మరింత ఉత్సాహంగా వ్యాపారం చేయాలి..

ఎక్కువ కుటుంబాలకు బీమా రక్షణ కల్పించాలి

మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 19

కల్వకుర్తి ఎల్ఐసీ కార్యాలయంలో దుర్గాదేవి పూజను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, సంస్థ అభివృద్ధితో పాటు సిబ్బంది, డి వో లు ఏజెంట్లు, సబ్ స్టాఫ్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్ పోలిశెట్టి శ్రీనివాస కుమార్ అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ రాజబాబు అభివృద్ధి అధికారులు, ఏజెంట్లు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. కార్యాలయంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఏజెంట్లు మరింత ఉత్సాహంతో బీమా వ్యాపారాన్ని అభివృద్ధి చేయాలని, ఎక్కువ మంది ప్రజలకు ఎల్ఐసీ పాలసీలను అందించి వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబానికి జీవిత బీమా అవసరాన్ని వివరించి, భవిష్యత్తులో ఎదురయ్యే ఆర్థిక ఇబ్బందుల నుంచి వారికి రక్షణ కల్పించేలా కృషి చేయాలని సూచించారు. ఏజెంట్లు సమష్టిగా పనిచేస్తూ సంస్థ వ్యాపారాభివృద్ధికి తోడ్పడాలని, ప్రజల్లో జీవిత బీమాపై అవగాహన పెంచాలని పేర్కొన్నారు.

బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 13 ఫిర్యాదులు స్వీకరణ : జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

సిరిసిల్ల మండల రిపోర్టర్ మీడియా టుడే , అక్టోబర్ 19

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సోమవారం రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 13 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

ఉపాధి హామీ కూలీలకు జాబ్ కార్డులు ఇవ్వాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.నరసింహ

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 19):

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశము అచ్చంపేట పట్టణంలో ఎస్.మల్లేష్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.నరసింహ హాజరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద విలీనమైన గ్రామాలను ఉపాధి హామీ పనులు కల్పించి జాబ్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు ఈ కరువులో అన్ని గ్రామాలలో పనులు కల్పించి కూలీలకు ఎనిమిది వందల రూపాయల కూలి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలని అన్నారు. వి బి జి రాంజీ చట్టాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని అన్నారు. నవంబర్ ఆరవ తారీఖు నాడు ఉపాధిహామీ హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను ఉపాధి హామీ కూలీలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి. బాలస్వామి, జిల్లా కమిటీ సభ్యులు నంది గడ్డ భాస్కర్, చింతల నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

టిఆర్పి లో చేరిన మాజీ సర్పంచ్, గ్రామస్తులు

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 19):

తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు బీసం ఆంజనేయులు ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసిన శ్రీమతి గాలిముడి గీతక్కమరియు రంగాపూర్ మాజీ సర్పంచ్ గండికోట శ్రీనివాసులు బీసీ రాజ్యాధికారం కోసము కొరకు బీసీ ఉద్యమం లో భాగంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న అడుగుజాడల్లో నడుచుట కొరకై సోమవారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయంలో టిఆర్పిల చేరారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్న కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ నరన్న గౌడ్, నాగర్ కర్నూల్ జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చంపేట ఇంచార్జ్ నరేష్ యాదవ్, నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు అనుపటి లక్ష్మయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీల రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా పనిచేస్తానని మల్లన్న అడుగుల్లో నడుస్తానని, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సామాజిక న్యాయం,సమానత్వం, ఆత్మగౌరవం, వాటా! అధికారం కోసం నిరంతరం పనిచేస్తానని గాలిమూడి గీతక్క తెలిపారు.

బౌద్ధ ధర్మానికి నిలువెత్తు నిదర్శనం రాంటెక్

- సొంత నిధులతో విక్రమ్ శీల బుద్ధ విహార్ నిర్మాణం

- ఐక్యతతో బౌద్ధ కార్యక్రమాలు పౌర్ణిమ విజయ దశమి అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్న బౌద్ధ ప్రజలు.

- 6,660 దీపాలతో బుద్ధుడికి బుద్ధ వందనలు.. పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలన్న గ్రామ ప్రజల సంకల్పం

భైంసా అక్టోబర్ 19 అక్టోబర్ మీడియా టుడే జిల్లా ప్రతినిధి : బుద్ధుడి బోధనలే మార్గదర్శకాలు అంబేద్కర్ ఆశయాలే స్ఫూర్తి ఐకమత్యమే బలం సమాజ అభివృద్ధే లక్ష్యం ఈ సూత్రాలను ఆచరణలో చూపిస్తూ ముధోల్ మండలం రాంటెక్ గ్రామ బౌద్ధ ప్రజలు ఆదర్శంగా నిలుస్తున్నారు. గౌతమ బుద్ధుడి సిద్ధాంతాలు, బౌద్ధ సంప్రదాయాలు, సామాజిక సమానత్వం, శాంతి, సోదరభావాన్ని ప్రతిబింబించేలా గ్రామంలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పురుషులు, మహిళలు, యువత, చిన్నారులు అనే తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా బౌద్ధ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. గ్రామ బౌద్ధ ప్రజలు తమ సొంత నిధులతో విక్రమ్ శీల బుద్ధ విహార్‌ను నిర్మించుకోవడంతో పాటు, విహార్ అభివృద్ధి కోసం శ్రమదానం చేస్తూ తమ ఐక్యతను చాటుకుంటున్నారు. సొంత నిధులతో బుద్ధ విహార్ నిర్మాణం రాంటెక్ గ్రామంలో బౌద్ధ ప్రజలందరూ కలిసి విక్రమ్ శీల బుద్ధ విహార్‌ను నిర్మించుకున్నారు. విహార్ నిర్మాణం కోసం కూలీలను ఏర్పాటు చేసుకోవడంతో పాటు, గ్రామస్తులు కూడా స్వయంగా నిర్మాణ పనుల్లో పాల్గొని శ్రమదానం చేశారు. తమకు సాధ్యమైనంత మేరకు ఆర్థిక సహకారం అందిస్తూ, అందరూ కలిసికట్టుగా ముందుకు సాగారు. బౌద్ధ సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలనే సంకల్పంతో విహార్‌ను నిర్మించుకోవడం గ్రామ ప్రజల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తోంది. విహార్‌ను కేవలం ప్రార్థనా స్థలంగా మాత్రమే కాకుండా, బౌద్ధ ధర్మం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు, సామాజిక చైతన్యం, విద్య, సమానత్వం గురించి తెలుసుకునే కేంద్రంగా తీర్చిదిద్దాలనే ఆకాంక్ష బౌద్ధ ప్రజలలో కనిపిస్తోంది. బుద్ధుడి బోధనలను ఆచరిస్తూ, సమాజంలో శాంతి, సోదరభావం పెంపొందించేందుకు బౌద్ధ ప్రజలు కృషి చేస్తున్నారు. ప్రతి పౌర్ణిమకు బుద్ధ వందనలు రాంటెక్ గ్రామంలో ప్రతి పౌర్ణిమ రోజున ప్రత్యేక ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుంది. పురుషులు, మహిళలు కలిసి ఉపవాసం పాటిస్తూ విక్రమ్ శీల బుద్ధ విహార్‌లో బుద్ధ వందనలు నిర్వహిస్తారు. బుద్ధుడి బోధనలను స్మరించుకుంటూ, ఆయన చూపిన మార్గంలో నడవాలని సంకల్పిస్తారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ బౌద్ధ ప్రజలంతా ఉత్సాహంగా పాల్గొంటారు. పౌర్ణిమ రోజున బుద్ధ విహార్‌లో ప్రత్యేక ప్రార్థనలు, బుద్ధ వందనలు నిర్వహించడం గ్రామంలో ఒక సంప్రదాయంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమాల ద్వారా చిన్నారులకు సైతం బౌద్ధ ధర్మం, బుద్ధుడి జీవిత విశేషాలు, ఆయన బోధనల ప్రాముఖ్యతను తెలియజేస్తున్నారు. విజయదశమి రోజున శాంతి యాత్ర దసరా పండుగలో భాగంగా విజయదశమి రోజున రాంటెక్ గ్రామంలో బౌద్ధ ప్రజలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. గ్రామంలోని మహిళలు తెల్లటి చీరలు ధరించి, తలపై బిందెలు పెట్టుకుని కార్యక్రమంలో పాల్గొంటారు. పురుషులు తెల్లటి దుస్తులు ధరించి మహిళలతో కలిసి శాంతి యాత్రలో పాల్గొంటారు. విక్రమ్ శీల బుద్ధ విహార్ నుంచి ప్రారంభమయ్యే ఈ శాంతి యాత్ర గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగుతుంది. గ్రామమంతా తిరిగిన అనంతరం తిరిగి విహార్‌కు చేరుకుంటారు. ఈ సందర్భంగా బుద్ధుడు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, రమాబాయి అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే, ఛత్రపతి శివాజీ మహారాజ్ వంటి మహనీయుల జీవితాలు, ఆశయాలను స్మరించుకుంటూ మరాఠీ భజనలు ఆలపిస్తారు. అనంతరం గ్రామ ప్రజల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి, అందరికీ భోజనాలు ఏర్పాటు చేస్తారు. కులమత భేదాలు లేకుండా ప్రజల్లో సోదరభావం, సమానత్వం, ఐక్యత పెంపొందించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని గ్రామస్తులు పేర్కొంటున్నారు. పండుగను తలపించేలా అలంకరణలు పౌర్ణిమ, విజయదశమి, అంబేద్కర్ జయంతి వంటి ముఖ్యమైన రోజులు సమీపిస్తే రాంటెక్ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంటుంది. కార్యక్రమాలకు రెండు రోజుల ముందుగానే విక్రమ్ శీల బుద్ధ విహార్‌ను విద్యుత్ దీపాలతో అలంకరిస్తారు. విహార్ పరిసరాలను శుభ్రం చేసి, అందంగా ముస్తాబు చేస్తారు. మైకులు ఏర్పాటు చేసి బుద్ధుడు, అంబేద్కర్ జీవితాలు, ఆశయాలను తెలియజేసే పాటలను వినిపిస్తారు. బౌద్ధ ప్రజలంతా విహార్ వద్దకు చేరుకుని కార్యక్రమాలను ఎలా నిర్వహించాలి, ఏయే ఏర్పాట్లు చేయాలి అనే అంశాలపై చర్చించుకుంటారు. ఎవరి బాధ్యతలను వారు స్వీకరిస్తూ కార్యక్రమాలు విజయవంతం అయ్యేందుకు కృషి చేస్తారు. గ్రామ ప్రజల సమష్టి భాగస్వామ్యంతో జరిగే ఈ వేడుకలు బౌద్ధ సంప్రదాయాలపై వారికున్న అభిమానం, సామాజిక ఐక్యతను చాటుతున్నాయి. అంబేద్కర్ జయంతి వేడుకలు ప్రత్యేకం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా రాంటెక్ గ్రామంలో ప్రత్యేక ఉత్సాహం కనిపిస్తుంది. చిన్నారులు, యువత, మహిళలు, పురుషులు తెల్లటి దుస్తులతో పాటు నీలిరంగు దుస్తులు ధరించి కార్యక్రమాల్లో పాల్గొంటారు. డీజేల్లో మరాఠీ బౌద్ధ గీతాలు, అంబేద్కర్ పాటలు వినిపిస్తుండగా, యువత ఉత్సాహంగా నృత్యాలు చేస్తారు. సంప్రదాయ లెజిమ్ ప్రదర్శనలు కూడా నిర్వహిస్తారు. ఈ వేడుకల్లో గ్రామంలోని అన్ని వయసుల వారు పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. అంబేద్కర్ జీవిత చరిత్ర, ఆయన అందించిన రాజ్యాంగ విలువలు, సమానత్వం, విద్య, సామాజిక న్యాయం వంటి అంశాలను గుర్తుచేసుకుంటూ జయంతిని ఘనంగా నిర్వహిస్తారు. మహనీయుల ఆశయాలను యువతకు పరిచయం చేయడమే కాకుండా, వాటిని జీవితంలో ఆచరించాలనే సందేశాన్ని అందిస్తున్నారు. బంతేకు సంప్రదాయ స్వాగతంరాంటెక్ గ్రామానికి బౌద్ధ భిక్షువు బంతే వచ్చినప్పుడు గ్రామస్తులు ప్రత్యేకంగా స్వాగతం పలుకుతారు. బస్టాండ్ నుంచి బుద్ధ విహార్ వరకు ఆయనను గౌరవంగా తీసుకువస్తారు. ఈ సందర్భంగా మహిళలు ఆయన నడిచే మార్గంలో పూలు చల్లుతూ స్వాగతం పలుకుతారు. అనంతరం బంతే ఆధ్వర్యంలో బౌద్ధ సంప్రదాయాల ప్రకారం బుద్ధ వందనలు నిర్వహిస్తారు. గౌతమ బుద్ధుడి జీవిత విశేషాలు, ఆయన బోధనలు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్ర, సామాజిక మార్పు కోసం ఆయన చేసిన కృషి గురించి ప్రవచనాలు ఇస్తారు. ఈ కార్యక్రమాల ద్వారా గ్రామ ప్రజల్లో ధర్మంపై అవగాహన పెంపొందించడంతో పాటు, పిల్లలు, యువతలో నైతిక విలువలను పెంపొందించేందుకు ప్రయత్నిస్తున్నారు. మూడు నెలల పాటు వర్షావాస్ కార్యక్రమం బౌద్ధ సంప్రదాయాల్లో ముఖ్యమైన వర్షావాస్ కార్యక్రమాన్ని కూడా రాంటెక్ గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. మూడు నెలల పాటు జరిగే ఈ కార్యక్రమంలో గ్రామ బౌద్ధ ప్రజలు సమష్టిగా పాల్గొంటారు. గౌతమ బుద్ధుడి జీవిత చరిత్ర, బోధనలకు సంబంధించిన గ్రంథాలను పఠిస్తూ ధర్మ సందేశాలను తెలుసుకుంటారు .వర్షావాస్ సమయంలో ఉపవాసం పాటించే వారికి ప్రత్యేకంగా అన్నదానం ఏర్పాటు చేస్తారు. గ్రామ ప్రజల సహకారంతో భోజనాలు సిద్ధం చేసి అందిస్తారు. బౌద్ధ ధర్మాన్ని తెలుసుకోవడం, ఆచరించడం, ఇతరులకు దాని విశిష్టతను తెలియజేయడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశంగా కొనసాగుతోంది. గ్రంథ పఠనం, బుద్ధ వందనలు, ధర్మ ప్రవచనాలతో విహార్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుంది. వర్షావాస్ ముగింపు సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల్లోనూ గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొంటారు. 6,660 దీపాలతో బుద్ధుడికి బుద్ధ వందనలుఈ నెల 18వ తేదీ సాయంత్రం విక్రమ్ శీల బుద్ధ విహార్ వద్ద నిర్వహించిన దీపాల కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామ బౌద్ధ ప్రజలు ఒక్కొక్కరు 61 దీపాల చొప్పున వెలిగిస్తూ మొత్తం 6,660 దీపాలతో బుద్ధుడికి బుద్ధ వందనలు సమర్పించారు. విహార్ పరిసరాల్లో వెలిగిన దీపాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని ప్రతిబింబించాయి. బౌద్ధ ప్రజలంతా ఒకచోట చేరి భగవాన్ గౌతమ బుద్ధుడిని స్మరించుకుంటూ ప్రార్థనలు నిర్వహించారు. బుద్ధుడి బోధనలు, ఆయన చూపిన శాంతి మార్గం, మానవత్వం, కరుణ, సమానత్వం వంటి విలువలను గుర్తుచేసుకున్నారు. గ్రామ ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొని నిర్వహించిన ఈ దీపాల కార్యక్రమం రాంటెక్ గ్రామంలో బౌద్ధ సంప్రదాయాల పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనంగా నిలిచింది. పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంరాంటెక్ గ్రామంలో కొనసాగుతున్న బౌద్ధ కార్యక్రమాలు, విక్రమ్ శీల బుద్ధ విహార్, దీపాలంకరణలు, శాంతి యాత్రలు, ధర్మ ప్రవచనాలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. గ్రామాన్ని బౌద్ధ ధర్మానికి సంబంధించిన ముఖ్యమైన కేంద్రంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో స్థానిక బౌద్ధ ప్రజలు ముందుకు సాగుతున్నారు. విక్రమ్ శీల బుద్ధ విహార్‌ను మరింత అభివృద్ధి చేసి, గ్రామానికి వచ్చే సందర్శకులకు బౌద్ధ సంప్రదాయాలు, బుద్ధుడి బోధనలు, అంబేద్కర్ ఆశయాల గురించి తెలుసుకునే అవకాశం కల్పించాలని భావిస్తున్నారు. ఇందుకోసం సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, దాతలు సహకరించాలని కోరుతున్నారు. గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన సహకారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. విహార్ అభివృద్ధికి దాతలు సహకరించాలివిక్రమ్ శీల బుద్ధ విహార్ అభివృద్ధి కోసం దాతలు తమకు తోచినంత ఆర్థిక సహాయం అందించాలని రాంటెక్ గ్రామ బౌద్ధ ప్రజలు కోరుతున్నారు. విహార్ నిర్మాణం, అభివృద్ధి పనులతో పాటు మహిళా శిబిరాల నిర్వహణ వంటి సామాజిక, ధార్మిక కార్యక్రమాలకు కూడా సహకారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దాతలు అందించే ప్రతి రూపాయిని పారదర్శకంగా, బాధ్యతాయుతంగా వినియోగిస్తూ విహార్ అభివృద్ధికి ఖర్చు చేస్తామని గ్రామ బౌద్ధ ప్రజలు తెలిపారు. బౌద్ధ ధర్మం, సామాజిక చైతన్యం, విద్య, సమానత్వం వంటి విలువలను మరింత విస్తరించేందుకు అందరూ సహకరించాలని కోరుతున్నారు. సొంత నిధులు, సమష్టి శ్రమదానం, ధర్మంపై అంకితభావంతో ముందుకు సాగుతున్న రాంటెక్ గ్రామం.. బౌద్ధ సంప్రదాయాల పరిరక్షణలోనే కాకుండా, ఐక్యతకు, సామాజిక చైతన్యానికి ఆదర్శంగా నిలుస్తోంది. విక్రమ్ శీల బుద్ధ విహార్‌ను అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలనే గ్రామ ప్రజల సంకల్పం నెరవేరితే ఈ ప్రాంతానికి మరింత గుర్తింపు లభించే అవకాశం ఉంది.

ఘనంగా అచ్చంపేటలో నల్లమల మహా బతుకమ్మ-2026 వేడుకలు

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 19):

అచ్చంపేట పట్టణంలోని పార్కు వద్ద నిర్వహిస్తున్న నల్లమల మహా బతుకమ్మ--2026 కార్యక్రమలో ఏమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దంపతులు హాజరై బతుకమ్మ కు పూజలు చేసినల్లమల మహా బతుకమ్మ ఉత్సవాలను ప్రారంభించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలందరి భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించూ కోవడం జరుగుతుందని,అచ్చంపేట నియోజకవర్గంలోని మహిళలందరికీ, ఆడపడుచులందరికీ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందని నల్లమల మహా బతుకమ్మ--2026 వమన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటుతూ, పూల పండుగ బతుకమ్మను అందరం కలిసి ఆనందోత్సాహాలతో జరుపుకుందాం అని పిలుపునిచ్చారు. మహిళలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 19):

అచ్చంపేట పట్టణంలో శ్రీ వాసవి మాత కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దేవి శరన్నవరాత్రులు దసరా ఉత్సవాలలో భాగంగా తొమ్మిదవ రోజు అమ్మవారు మహిషాసుర మర్ధిని గా భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన హోమంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దంపతులు పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని హోమం నిర్వహించారు.

ఎమ్మెల్యే వీరేశం కు దసరా శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 19:రామన్నపేట,ప్రతినిధి

నకిరేకల్ శాసనసభ్యులు విప్ వేముల వీరేశం కి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరొద్దీన్,మాజీ ఎంపీటీసీ వనం చంద్రశేఖర్,జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొడ్డు సురేందర్రావు, పట్టణ మండల ప్రజలందరూ సుఖశాంతులతో దసరా వేడుకలు చేసుకోవాలని ఎమ్మెల్యే వీరేశం అన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 24 గంటల కరెంటు వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని

గద్వాల విద్యుతు SE కార్యాలయం దగ్గర రైతుల నిరసన దీక్ష

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 19)

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని ఎన్నికల సమయంలో ఊదరగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేడు క్షేత్రస్థాయిలో కనీసం 5 నుండి 6 గంటల సరఫరా కూడా అందించలేక చేతులెత్తేసిందని అని. బిజెపి జిల్లా యువ నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి అన్నారు.జిల్లా వ్యాప్తంగా రైతులు రోడ్లపైకి వచ్చి సబ్‌స్టేషన్లను ముట్టడించడం కాంగ్రెస్ అబద్ధాల పాలనకు నిదర్శనంఅన్నారు పంటలు చేతికొచ్చే కీలక సమయానికి చేరాయి. సరిగ్గా ఈ కీలక దశలో అప్రకటిత విద్యుత్ కోతలు విధించడం వల్ల బోర్లలో నీరున్నా తోడుకోలేక వేలాది ఎకరాల్లో పంటలు కళ్లముందే ఎండి పోతున్నాయని సరైన ప్రణాళిక లేని రేవంత్ సర్కారు నిర్లక్ష్యం వల్ల రైతన్నలు తీవ్ర నష్టాల్లో కూరుకుపోతున్నారని అన్నారు.విద్యుత్ కోతలకు తోడు తీవ్రమైన లోవోల్టేజీ సమస్య రైతులను నిలువునా ముంచుతోంది. జిల్లాల్లో లోవోల్టేజీ వల్ల నిత్యం వందల వ్యవసాయ బోర్ మోటార్లు, స్టార్టర్లు కాలిపోతున్నాయి.కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా “వన్ నేషన్, వన్ గ్రిడ్” ద్వారా ఏ రాష్ట్రంలోనూ విద్యుత్ కొరత లేకుండా చూసింది. తెలంగాణలోని థర్మల్ ప్లాంట్లకు పూర్తిస్థాయిలో సరిపడా బొగ్గు ర్యాక్‌లను కేంద్రం నిరంతరాయంగా సరఫరా చేస్తోంది. కేంద్రం నుంచి అన్ని రకాల వనరులు అందుబాటులో ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణా లోపం వల్లే ఈ కృత్రిమ విద్యుత్ కొరత ఏర్పడింది.రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులను విడుదల చేయకపోవడం వల్లే సబ్‌స్టేషన్లలో ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ కొరవడి లోవోల్టేజీ సమస్యలు తలెత్తుతున్నాయి.ప్రకృతి వైపరీత్యాలు లేదా విద్యుత్ అందక పంటలు ఎండిపోయినప్పుడు రైతుకు రక్షణ కవచంలా నిలిచే కేంద్ర ప్రభుత్వ ‘ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన’ (ఫ్రీఖీదీ) పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అమలు చేయకుండా అన్నదాతలకు తీరని ద్రోహం చేసింది. గతంలో బీఆర్ఎస్ కూడా ఈ పథకాన్ని రాష్ట్రంలో అటకెక్కించి రైతులకు అన్యాయం చేసింది. రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన అమలు కాకపోవడంతో, కరెంట్ కోతలతో పంటలు ఎండిపోయినా రైతులకు ఒక్క రూపాయి కూడా బీమా పరిహారం పొందే అవకాశం లేకుండా పోయింది. అటు కేంద్ర పథకాన్ని వర్తింపజేయక, ఇటు సొంతంగా ఎలాంటి పంట నష్టపరిహార విధానాన్ని తీసుకురాక కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలను నట్టేట ముంచిందనారు.క్షేత్రస్థాయిలో విద్యుత్ ఉద్యోగులు, లైన్‌మెన్ల కొరత తీవ్రంగా ఉండటంతో సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ట్రాన్స్‌ఫార్మర్లు పాడైపోతే రైతుల నుంచే సొంతంగా డబ్బులు వసూలు చేసి రిపేర్లు చేయించుకోవాల్సిన దుస్థితి నెలకొంది.పరిపాలనపై పట్టులేని రేవంత్ సర్కారు కేవలం పత్రికా ప్రకటనలకే పరిమితమైంది.రైతాంగానికి ఎటువంటి లోవోల్టేజీ హెచ్చుతగ్గులు లేకుండా, ముఖ్యంగా పగటిపూట కనీసం 12 గంటల నాణ్యమైన త్రీ-ఫేజ్ విద్యుత్‌తో పాటు హామీ ఇచ్చిన విధంగా 24 గంటల విద్యుత్ సరఫరాను తక్షణమే ప్రభుత్వం పునరుద్ధరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్ర రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, గద్వాల పోటీ చేసిన అభ్యర్థి బలిగేరా శివారెడ్డి,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, జిల్లా బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు బాబుల్ రెడ్డి,ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్, బిజెపి సీనియర్ నాయకులు మీర్జాపురం వెంకటేశ్వర రెడ్డి, మురళీధర్ రెడ్డి, హానిమి రెడ్డి, మధుసూదన్ అయ్యా, మళ్ళేం దొడ్డి వెంకటేశ్వర రెడ్డి, మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి, శ్రీనివాసులు, కౌన్సిలర్లు శాలన్న, చంద్రశేఖర్ మండల నాయకులు రైతులు తదితరులు హాజరయ్యారు.

బతుకమ్మ విజేతలకు బహుమతుల ప్రధానం చేసిన ఎస్డీ అక్బర్

ఆలేరు ఆర్సీ, అక్టోబరు19/మీడియా టుడే:
సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని ఆలేరు మండలంలోని కొలనుపాకలో డబల్ బెడ్ రూమ్ గణేష్ యూత్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మొదటి బహుమతి బెదరబోయిన యాకమ్మ , రెండవ బహుమతి చతి వేద వర్షిని , మూడవ బహుమతి మిట్టపల్లి రూప లకు గణేష్ యూత్ అధ్యక్షులు ఎస్డీ అక్బర్ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గుర్రాల ఆంజనేయులు, దాసరి శ్రీకాంత్, పోతు ప్రవీణ్,ఇమ్రాన్, ప్రభాకర్, భాశెట్టి రాజు, నిడిగొండ భూపతి, చిరబోయిన వెంకటేష్, కోటగిరి క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ విజేతలకు బహుమతుల ప్రధానం చేసిన అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బొంకూరి కమలాకర్

ఆలేరు ఆర్సీ, అక్టోబరు19/మీడియా టుడే:

సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని ఆలేరు మండలంలోని కొలనుపాకలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మొదటి బహుమతి బొడ్డు రాణి , రెండవ బహుమతి మాచర్ల అనిత , మూడవ బహుమతి నమ్మలే శైలజ, నాలుగవ బహుమతి తెరాల లలిత, ఐదవ బహుమతి తిప్పారపు కవిత, ఆరవ బహుమతి సుంకరి పద్మ,లకు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బొంకూరి కమలాకర్, గంధ మల్ల నర్సింగరావు, గంధ మల్ల క్రాంతి కుమార్, చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గంధమల్ల నవీన్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సకల కళా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో ఉత్తమ మహిళా అవార్డు. సావుల సుజాత

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 19

బతుకమ్మ సంబరాలు లో ఉత్తమ మహిళా అవార్డు. సావుల సుజాత కి. వచ్చింది. బతుకమ్మ గురించి చాలా చక్కగా. చేశారు. ఆడారు. పాడారు. సంప్రదాయం అన్ని కలిసిన విదముగా చేసి మొదటి బహుమతి. సావుల సుజాత గెలుచుకున్నారు..సకల కళా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ ఉత్సవాల సందర్భంగా మహిళలకు సాంస్కృతిక సేవలు అందించే కళాకారులకు విశిష్ట పురస్కారాలను అందజేస్తారు.తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు మహిళలఆత్మగౌరవానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఈ సంస్థ పలు సేవా సాంస్కృతికకార్యక్రమాలను నిర్వహిస్తుంది.ఈ ఉత్సవాల్లో భాగంగా సమాజంలో లేదా కళారంగంలో విశేష ప్రతిభ కనబరిచిన మహిళలకు ఉత్తమ మహిళా అవార్డులను అందజేసి సత్కరించడం జరుగుతుంది.ఇటువంటి అవార్డుల ప్రధాన ఉద్దేశం తెలంగాణ జానపద కళలను, బతుకమ్మ వైభవాన్ని భవిష్యత్తు తరాలకు అందించడం.మహిళా సాధికారత సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా మహిళలను అవార్డులతో గౌరవించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసాన్ని,మనోధైర్యాన్ని పెంపొందించవచ్చని ఈ మండలి ప్రతినిధులు పేర్కొంటారు.

గండిలచ్చపేటలో అమ్మవారినీ దర్శించుకున్న బీఆర్ఎస్ నాయకులు

రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 19

తంగళ్లపల్లి మండలం గండిలచ్చపేట గ్రామంలో ఘనంగా దేవీ శరన్నవ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు. దుర్గామాత అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని,ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలతో సుభిక్షంగా వర్ధిల్లాలని ప్రార్థించిన నాయకులు ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు బీఆర్ఎస్ నాయకులకు తీర్థప్రసాదాలు అందజేసి అమ్మవారి కండువాలతో ఘనంగా సన్మానించారు ఉత్సవాల నిర్వహణలో కమిటీ సభ్యులు తీసుకుంటున్న చొరవను అభినందిస్తూ, అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించిన నేతలుఈ కార్యక్రమంలో సర్పంచ్ అంజయ్య, ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్,మండల బీఆర్ఎస్ అధ్యక్షులు రాజన్న,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్,మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర యూత్ నాయకులు జక్కుల నాగరాజు యాదవ్ ,మండల ఉప సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,జిల్లా యూత్ నాయకుడు మోతె మహేష్ యాదవ్ ,ప్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్,పడిగేలా రాజు,అమర్ రావ్, జగన్,గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్,బల్లెపు ప్రశాంత్,పొన్నం శంకర్, జంగా శేఖర్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తాజ్‌పూర్‌లో ఘనంగా విజయదశమి వాహన పూజ

ఆలేరు ఆర్సీ,అక్టోబరు 19/మీడియా టుడే:
విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయుధ పూజలో భాగంగా గ్రామపంచాయతీ వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో పురోహితుల వేద మంత్రోచ్చారణల మధ్య ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్‌తో పాటు గ్రామపంచాయతీ కార్యాలయానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, ప్రజా సేవలతో పాటు పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాల్లో కీలకంగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ వాహనాలు, కార్యాలయం సురక్షితంగా, విజయవంతంగా పనిచేయాలని ఆకాంక్షిస్తూ పూజలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సామాజికవేత్త డా. ర్యాకల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామపెద్దలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 35 దరఖాస్తుల రాక

అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 19

ప్రజావాణికి 35 దరఖాస్తుల వచ్చాయి. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి.. ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అర్జీలు స్వీకరించారు. మొత్తం 35 అర్జీలు రాగా, సంబంధిత అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయం, వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి దరఖాస్తులు రాలేదు.

జిల్లాలోని అన్ని మండలాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో..

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని మండలాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 01 గంట వరకు ప్రజావాణి ఎంపీడీఓ లు నిర్వహించి.. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మండలాల వారీగా దరఖాస్తులు వివరాలు..బోయినపల్లి ఎంపీడీఓ కార్యాలయానికి 0 , చందుర్తి మండలం 01 , ఇల్లంతకుంట మండలం10 , గంభీరావుపేట మండలం 04 , కోనరావుపేట మండలం 0 , ముస్తాబాద్ మండలం 0, రుద్రంగి మండలం,0 తంగళ్లపల్లి మండలం 01, వీర్నపల్లి మండలం 0, వేములవాడ అర్బన్ మండలం 0, వేములవాడ రూరల్ మండలం 01, ఎల్లారెడ్డిపేట ఎంపీడీఓ కార్యాలయానికి దరఖాస్తులు రాలేదు.

మండల, డివిజన్ స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తో పాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాలు, అన్ని ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాలు, ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రజావాణి కొనసాగుతుందని, స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అన్ని చోట్ల అప్లికేషన్లు ఆన్లైన్ చేస్తారని పేర్కొన్నారు. ఐడీఓసీ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

వచ్చే విజయదశమి నాటికి జూలూరుపాడు టన్నెల్ పూర్తి చేయాలి

- పాలేరు లింక్ కాలువ పనులూ సమాంతరంగా పూర్తి చేయాలి: మంత్రి తుమ్మల

భద్రాద్రి కొత్తగూడెం ,అక్టోబర్ 15(మీడియా టుడే):
సీతారామ ఎత్తిపోతల పథకంలో కీలకమైన జూలూరుపాడు టన్నెల్ పనులను వచ్చే విజయదశమి నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పాపకొల్లు సమీపంలోని భోజ్యు తండా అటవీ ప్రాంతంలో ప్యాకేజీ–8 కింద నిర్మిస్తున్న టన్నెల్ పనులను సోమవారం వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌తో కలిసి పరిశీలించారు.టన్నెల్‌తో పాటు పాలేరు లింక్ కాలువ పనులను సమాంతరంగా చేపట్టి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. టన్నెల్ పూర్తయితే గోదావరి జలాలను పాలేరు రిజర్వాయర్‌కు తరలించేందుకు మార్గం సుగమమవుతుందని తెలిపారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో సుమారు 50 వేల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానికి ముఖ్యమంత్రి రూ.4 వేల కోట్లు ఆమోదించినట్లు తెలిపారు. కాలువల నిర్మాణానికి అవసరమైన భూసేకరణలో రైతులు సహకరించాలని, భూములు కోల్పోయే అర్హులైన రైతులకు నిబంధనల ప్రకారం పరిహారం అందిస్తామని భరోసా ఇచ్చారు.మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం ద్వారా పినపాక ప్రాంతంలో సుమారు 25 వేల ఎకరాలకు సాగునీరు అందించామని మంత్రి గుర్తుచేశారు. గోదావరి జలాలతో జిల్లాలోని చెరువులు, రిజర్వాయర్లను నింపి రైతులకు ప్రయోజనం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటలను ఎంపిక చేసుకోవాలని, నీటిని పొదుపుగా

వినియోగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, ఖమ్మం సుడా చైర్మన్ దుర్గాప్రసాద్, నీటిపారుదల శాఖ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

లేకపోతే రాహుల్ గాంధీ ఇంటి ముట్టడికి సిద్ధం:- బీజేపీ దివ్యాంగుల విభాగం రాష్ట్ర కో-కన్వీనర్ గోలి ప్రభాకర్

ఆలేరు ఆర్సీ, అక్టోబరు19/మీడియా టుడే:
రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో దివ్యాంగుల హక్కుల సాధన కోసం దశలవారీగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని బీజేపీ దివ్యాంగుల విభాగం రాష్ట్ర కో-కన్వీనర్ గోలి ప్రభాకర్ హెచ్చరించారు. అవసరమైతే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇంటిని ముట్టడిస్తామని స్పష్టం చేశారు.సోమవారం ఉదయం మోత్కూర్ మండల బీజేపీ అధ్యక్షులు గూదే మధుసూదన్ యాదవ్ అధ్యక్షతన పాటిమట్ల చౌరస్తాలో నిర్వహించిన మండల దివ్యాంగుల సమావేశానికి గోలి ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత అసెంబ్లీ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దివ్యాంగులకు అనేక హామీలు ఇచ్చారని, వాటిలో ప్రధానంగా దివ్యాంగుల పింఛన్‌ను నెలకు రూ.6,000కు పెంచడం, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం, దివ్యాంగుల హక్కుల చట్టం--2016ను పూర్తి స్థాయిలో అమలు చేయడం, బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయడం వంటి హామీలు ఉన్నాయని గుర్తుచేశారు.కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ఈ హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. దివ్యాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా వారిని మోసం చేయడం అన్యాయమని అన్నారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోను అమలు చేస్తామని ప్రచారం చేసిన రాహుల్ గాంధీ, రాష్ట్రంలోని దివ్యాంగులకు ఇచ్చిన హామీల అమలుకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దివ్యాంగుల సమస్యలను పరిష్కరించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలు నిర్వహించి, అవసరమైతే రాహుల్ గాంధీ ఇంటి ముట్టడి చేపడతామని హెచ్చరించారు.మండల దివ్యాంగుల విభాగం నూతన నియామకాలు. ఈ సమావేశంలో మోత్కూర్ మండల దివ్యాంగుల విభాగం కన్వీనర్‌గా ఇట్టబోయిన అంజయ్య, కో-కన్వీనర్‌గా బట్టమేకల శిరీషలను నియమిస్తూ గోలి ప్రభాకర్ నియామక ఉత్తర్వులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా దివ్యాంగుల విభాగం జిల్లా కో-కన్వీనర్ కోనేటి రవి, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు జితేందర్ రెడ్డి, మాజీ బీజేపీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, బీజేపీ నాయకులు చింతల నర్సిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు నర్సింగ్ మహేష్, గుంటి సతీష్, నల్లపోగుల వెంకటేష్, నాయని ఉపేందర్, వల్లపు మల్లేష్, ముక్కముల మచ్చగిరి, కందికట్ల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు: డాక్టర్ కే .మైతి

ఆలేరు ఆర్సీ,అక్టోబరు 19/మీడియా టుడే:

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు, డాక్టర్స్ కు బంధుమిత్రులకు శ్రేయోభిలాషులకు డాక్టర్లకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు,డా.కె.మైతిలి ఎంబిబిఎస్ డిఐపి కార్డు (కిమ్స్) క్లినికల్ కార్డియాలజిస్ట్ హృదయపూర్వక విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం, విజయాలను నింపాలని ఆకాంక్షించారు. ప్రజలంతా కుటుంబ సభ్యులతో ఆనందంగా, సంతోషంగా పండుగను జరుపుకోవాలని డాక్టర్ మైతిలి కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు విజయదశమి పర్వదినం కొత్త ఆశలు, కొత్త విజయాలకు నాంది కావాలని ఆమె ఆకాంక్షించారు.

ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, విజయాలు వెల్లివిరియాలి

పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పటాన్ చెరు లో అద్భుత ప్రగతి..

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 19 :
చెడుపై మంచి, అధర్మంపై ధర్మం, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పర్వదినం సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలందరికీ స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి, మాజీ మంత్రివర్యులు హరీష్ రావుకి, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. కెసిఆర్ నాయకత్వంలో పటాన్ చెరు నియోజకవర్గ అద్భుతమైన ప్రగతి పథంలో ముందుకు వెళ్లిందని తెలిపారు. దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలను చిగురింపజేస్తూ, ఆనందం, ఆత్మవిశ్వాసం, విజయాలకు నాంది పలకాలని ఆయన ఆకాంక్షించారు. ఎన్ని కష్టాలు ఎదురైనా, చెడు ఎంతటి శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచికే దక్కుతుందనే గొప్ప సందేశాన్ని విజయదశమి మనకు అందిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఇంటా ఆనందాల వెలుగులు విరజిమ్మాలి.. ప్రతి కుటుంబంలో సిరిసంపదలు వెల్లివిరియాలి.. ప్రతి ఒక్కరి జీవితంలో విజయాలు సొంతం కావాలి అని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని, కుటుంబాల మధ్య ప్రేమానురాగాలు, సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని కోరుకున్నారు. ప్రజల ఆశయాలు నెరవేరి, ప్రతి ఒక్కరి జీవితంలో అభివృద్ధి, సంక్షేమం, సంతోషం నిండాలని ఆకాంక్షిస్తూ.. పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి విజయదశమి పండుగను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

గోల్నాక మైసమ్మ ఆలయంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

శ్రీ మహంకాళి దేవిగా అమ్మవారి దర్శనం

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 19

అంబర్‌పేట్,గోల్నాక జైస్వాల్ గార్డెన్స్ లో వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ మైసమ్మ దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజైన సోమవారం రోజున అమ్మవారు శ్రీ మహంకాళి దేవి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజూ ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు, హోమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు.ఈ ఉత్సవాలలో భాగంగా సోమవారం నిర్వహించిన శ్రీ మహంకాళి దేవి చండీ హోమం పూర్ణాహుతితో వైభవంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి అంబర్‌పేట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కాలేరు వెంకటేష్ గారు ముఖ్య అతిథిగా హాజరై, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు చెరుకు యాదవరెడ్డి, ప్రధాన కార్యదర్శి సి.హెచ్. ఇంద్రసేన్ యాదవ్, చైర్మన్ ఎన్. రమేష్ గౌడ్, ఉపాధ్యక్షులు కె. దిలీప్ గౌడ్, కోశాధికారి పి. వెంకటేష్ గౌడ్, చీఫ్ సలహాదారులు జి. ప్రసన్నాంజనేయులు, జి. సురేందర్, ఎ. రామగౌడ్, బి. మధుసూదన్ చారి, పి. శ్రీహరి చారి పాల్గొన్నారు.అలాగే కమిటీ సభ్యులు పి. రామస్వామి, కె. ఈశ్వరయ్య, కె. అశోక్ కుమార్, టి. కృష్ణవేణిలతో పాటు కాలనీవాసులు లక్ష్మయ్య గౌడ్, ఎ. సత్యనారాయణ, ఎన్. స్వామి గౌడ్, అంజయ్య గౌడ్, గోవర్ధన్ రెడ్డి, కె. సత్యనారాయణ, రాజమల్లు, విజయ్ బాబు, శ్రీనివాస్ గుప్తా, కె. శ్రీధర్, రాకేష్, నరేష్, రాంచందర్ రావు, సంతోష్ గుప్తా తదితరులు విశేష సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

అనాథలకు అండగా నిలిచిన సర్పంచ్ కవిత రామ్మోహన్ రెడ్డి

దసరా పండుగకు నూతన వస్త్రాల పంపిణీ

మర్కుక్, అక్టోబర్ 19, మీడియా టుడే

మర్కుక్ మండలం ఎర్రవల్లిగ్రామంలోని అమ్మానాన్నలు లేని అనాథ పిల్లలకు దసరా పండుగను పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ కవిత రామ్మోహన్ రెడ్డి నూతన వస్త్రాలను అందజేసి అండగా నిలిచారు.గ్రామానికి చెందిన అక్కారం మహేందర్ పిల్లలు కిరణ్, అరుణ్‌లతో పాటు వారి నానమ్మ రాజవ్వకు రెండు జతల నూతన వస్త్రాలు, ఒక చీరను పంపిణీ చేశారు. పండుగ వేళ పిల్లలకు ఆప్యాయతను పంచుతూ, వారిలో మనోధైర్యాన్ని నింపారు.ఈ సందర్భంగా సర్పంచ్ కవిత రామ్మోహన్ రెడ్డిమాట్లాడుతూ.. పిల్లలు మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, తమ తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు.నూతన వస్త్రాలను అందజేసి తమకు అండగా నిలిచిన సర్పంచ్ కవిత రామ్మోహన్ రెడ్డికి పిల్లలు, వారి నానమ్మ రాజవ్వ కృతజ్ఞతలు తెలిపారు.

దుర్గామాతను దర్శించుకున్న బిఆర్ఎస్ నాయకులు

పాములపర్తిలో అంగరంగ వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

మర్కుక్,,అక్టోబర్ 19 , మీడియా టుడే
మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం దుర్గామాత అమ్మవారిని మాజీ ఎంపీపీ పాండు గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం,గ్రామ సర్పంచ్ భవాని బాలకిషన్,బిఆర్ఎస్ మండల బిసి సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,ఉప సర్పంచ్ జుట్టు సుధాకర్ దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పురోహితులు దేశాయి కార్తీక్ శర్మ,బిఆర్ఎస్ నాయకులు బేతి నరేందర్ రెడ్డి,పిట్ల మహేష్,వార్డు మెంబర్ మ్యాకల శ్రీనివాస్,దుర్గేష్,శరావళి మాత ఉత్సవ సేవా సమితి సభ్యులు బేతి భాను ప్రకాష్ రెడ్డి,ముమ్మడి దొడ్డాచారి,గాంధాల వెంకటేష్,బక్క శంకర్,వల్లకాటి నాగ శేఖర్,లింగ చారి,స్వామి రెడ్డి,శ్రీనివాస్,కిరణ్,సందీప్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మహిషాసుర మర్దిని అవతారంలో అమ్మవారి దివ్య దర్శనం

-పూజలో పాల్గొన్న తాడూరి తరుణ్ గౌడ్

మర్కుక్,,అక్టోబర్ 19, మీడియా టుడే
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.తొమ్మిదవ రోజు సోమవారం తాడూరి తరుణ్ గౌడ్ అమ్మవారి పూజలో పాల్గొని వేద పండితులు కార్తీక్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీ మహిషాసుర మర్దిని అవతారంలో అమ్మవారు దివ్య దర్శనమిచ్చారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.అమ్మవారి టోకెన్ చీర 101రూపాయలతో టోకెన్ తీసుకొని భక్తులు వారి అదృష్టాన్ని,అమ్మవారి కృపా కటక్షాన్ని పొందగలరని శరావళి మాత ఉత్సవ సేవా సమితి తెలిపారు.ఈ కార్యక్రమంలో దేశాయి కార్తిక్ శర్మ,ముమ్మడి దొడ్డాచారి,బేతి భాను ప్రకాష్ రెడ్డి,జై భవాని యూత్ సభ్యులు మణిందర్ గౌడ్,యోగి గౌడ్, శ్రీధర్,కృష్ణ,అనిల్ శరావళి మాత ఉత్సవ సేవా సమితి సభ్యులు,గ్రామ ప్రజలు,అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రామాపురంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు

అర్హులైన పట్టభద్రులంతా ఓటర్లుగా నమోదు చేసుకోవాలి: బీఆర్ఎస్ నాయకులు

చిలుకూరు, అక్టోబర్ 19 మీడియా టుడే
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. కోదాడ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు చిలుకూరు మండలం రామాపురం గ్రామంలో ఆదివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు అక్కినేపల్లి జానకిరామాచారి, భట్టు శివాజీ మాట్లాడుతూ గ్రామంలోని అర్హులైన పట్టభద్రులందరూ తప్పనిసరిగా ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని కోరారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయానికి, బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నిగిడాల వీరయ్య, తిరిపిశెట్టి, కిరణ్, కట్టేకోల వెంకన్న, గన్నా కోటేష్ వర్మ,సాదే నాగేశ్వరరావు, షేక్ బాబా,దూదిపాళ్ళ.దర్మరాజు,వేముల పుల్లారావు, రాయబారపు శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

మీడియా ముసుగులో వసూళ్లకు అడ్డుకట్ట వేయాలి!

డిప్యూటీ తహసీల్దార్ ఆత్మహత్య ఘటనపై నిష్పాక్షిక విచారణకు విజ్ఞప్తి

బాధ్యులుగా తేలిన రిపోర్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

తెలంగాణ ప్రభుత్వాన్ని కోరిన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 19:
మీడియా పేరుతో అధికారులను, వ్యాపారులను బెదిరిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు మేడవరపు రంగనాయకులు తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. పాల్వంచ డిప్యూటీ తహసీల్దార్ ఆత్మహత్య ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులుగా తేలిన రిపోర్టర్లపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవినీతి, అక్రమాలను వెలికితీయాల్సిన మీడియా.. వాటిని ప్రోత్సహించే సాధనంగా మారడం బాధాకరమన్నారు. కొద్దిమంది అనైతిక చర్యలకు మొత్తం మీడియా వ్యవస్థను, నిజాయితీగా పనిచేసే జర్నలిస్టులను నిందించడం సరికాదని స్పష్టం చేశారు. మీడియా గుర్తింపును అడ్డుపెట్టుకుని బెదిరింపులు, వసూళ్లకు పాల్పడేవారిపై సంబంధిత యాజమాన్యాలు, అధికారులు దృష్టి సారించాలని సూచించారు. మీడియా రంగంలో వృత్తిపరమైన అర్హతలు, నైతిక విలువలు, జవాబుదారీతనం పెంపొందించేందుకు జర్నలిస్టు సంఘాలు, మీడియా యాజమాన్యాలు, ప్రభుత్వం కలిసి స్వయం నియంత్రణ వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. ఇలాంటి చర్యలు కొనసాగితే మీడియాపై ప్రజల విశ్వసనీయత దెబ్బతింటుందని హెచ్చరించారు."వసూళ్లకు వేదిక కాదు మీడియా.. విలువలకు నిలయం కావాలి! ప్రజలను, బాధితులను ఆదుకోవడానికి ముందుకు రండి. బ్రతికించడానికి రండి.. బ్రతుకుదెరువుకు మీడియాను అడ్డుపెట్టుకోవద్దు" అని మేడవరపు రంగనాయకులు హితవు పలికారు

కోటపల్లి సహకార సంఘంలో రూ.41.36 లక్షల లెక్క తేల్చాలి

150 కుటుంబాలకు న్యాయం చేయాలి.. నిధుల వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలి

మాజీ అధ్యక్షుడు నక్కల బందయ్య డిమాండ్



వికారాబాద్ మీడియా టుడే అక్టోబర్19:-
కోటపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి సంబంధించిన రూ.41,36,400 నిధుల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని సంఘం మాజీ అధ్యక్షుడు నక్కల బందయ్య డిమాండ్ చేశారు. సంఘం మాజీ అధ్యక్షుడు రాయరాల అనంతిపై విచారణ జరిపి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు.సంఘానికి సంబంధించిన రూ.41.36 లక్షల నిధుల వినియోగంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి, నిధులు ఏ విధంగా ఖర్చు చేశారు? వాటి వినియోగానికి సంబంధించిన లెక్కలు ఏమిటి? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని నక్కల బందయ్య కోరారు. నిధుల వ్యవహారంలో ఏవైనా అవకతవకలు జరిగినట్లు విచారణలో నిర్ధారణ అయితే, అందుకు బాధ్యులైన వారి నుంచి నిబంధనల ప్రకారం సొమ్మును రికవరీ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నిధుల లెక్కలు వెల్లడించాలి.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

సహకార సంఘం నిధులు సభ్యుల ప్రయోజనాల కోసం వినియోగించాల్సిన బాధ్యత సంబంధిత పాలకవర్గం, అధికారులపై ఉందని నక్కల బందయ్య పేర్కొన్నారు. ఇంత పెద్ద మొత్తానికి సంబంధించిన నిధుల వ్యవహారంపై అధికారులు నిర్లక్ష్యం చేయకుండా, అందుబాటులో ఉన్న రికార్డులు, లెక్కలు, సంబంధిత పత్రాలను పరిశీలించి నిష్పక్షపాతంగా విచారణ జరపాలని కోరారు. విచారణలో వెలుగులోకి వచ్చే వాస్తవాల ఆధారంగా బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సంఘం నిధుల వ్యవహారంలో పారదర్శకత పాటించడం అత్యంత అవసరమని, సభ్యులకు నిధుల వినియోగంపై పూర్తి వివరాలు తెలియజేయాలని ఆయన అన్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు ఇప్పటివరకు తీసుకున్న చర్యలు ఏమిటి? విచారణ ఎప్పుడు పూర్తవుతుంది? నిధుల లెక్కలపై స్పష్టత ఎప్పుడు వస్తుంది? అనే ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

150 కుటుంబాల ప్రయోజనాలను కాపాడాలి

కోటపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘంపై ఆధారపడిన సుమారు 150 కుటుంబాలకు న్యాయం జరిగేలా అధికారులు తక్షణమే స్పందించాలని నక్కల బందయ్య విజ్ఞప్తి చేశారు. నిధుల వ్యవహారం కారణంగా సభ్యుల ప్రయోజనాలు దెబ్బతినకుండా చూడాలని, సంఘం కార్యకలాపాల్లో పారదర్శకతను పెంపొందించి సభ్యులకు న్యాయం చేయాలని కోరారు.రూ.41.36 లక్షల నిధుల వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ జరిపి, వాస్తవాలను ప్రజలకు వెల్లడించడంతో పాటు, తప్పు చేసినట్లు నిర్ధారణ అయిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో అధికారుల స్పందన కోసం సంఘం సభ్యులు ఎదురుచూస్తున్నారని పేర్కొంటూ, 150 కుటుంబాలకు న్యాయం జరిగే వరకు సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు ఎం.డి. అమీనుద్దీన్, ఎన్. గోవిందు, డి. గోరెప్ప, డి. బుజ్జయ్య, ఆనం జయరాం, బి. యాదయ్య, బి. నందు, కె. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

లేకపోతే రాహుల్ గాంధీ ఇంటి ముట్టడికి సిద్ధం: బీజేపీ దివ్యాంగుల విభాగం రాష్ట్ర కో-కన్వీనర్ గోలి ప్రభాకర్

ఆలేరు ఆర్సీ, అక్టోబరు19/మీడియా టుడే:
రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో దివ్యాంగుల హక్కుల సాధన కోసం దశలవారీగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని బీజేపీ దివ్యాంగుల విభాగం రాష్ట్ర కో-కన్వీనర్ గోలి ప్రభాకర్ హెచ్చరించారు. అవసరమైతే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇంటిని ముట్టడిస్తామని స్పష్టం చేశారు.సోమవారం ఉదయం మోత్కూర్ మండల బీజేపీ అధ్యక్షులు గూదే మధుసూదన్ యాదవ్ అధ్యక్షతన పాటిమట్ల చౌరస్తాలో నిర్వహించిన మండల దివ్యాంగుల సమావేశానికి గోలి ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత అసెంబ్లీ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దివ్యాంగులకు అనేక హామీలు ఇచ్చారని, వాటిలో ప్రధానంగా దివ్యాంగుల పింఛన్‌ను నెలకు రూ.6,000కు పెంచడం, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం, దివ్యాంగుల హక్కుల చట్టం--2016ను పూర్తి స్థాయిలో అమలు చేయడం, బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయడం వంటి హామీలు ఉన్నాయని గుర్తుచేశారు.కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ఈ హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. దివ్యాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా వారిని మోసం చేయడం అన్యాయమని అన్నారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోను అమలు చేస్తామని ప్రచారం చేసిన రాహుల్ గాంధీ, రాష్ట్రంలోని దివ్యాంగులకు ఇచ్చిన హామీల అమలుకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దివ్యాంగుల సమస్యలను పరిష్కరించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలు నిర్వహించి, అవసరమైతే రాహుల్ గాంధీ ఇంటి ముట్టడి చేపడతామని హెచ్చరించారు.మండల దివ్యాంగుల విభాగం నూతన నియామకాలు. ఈ సమావేశంలో మోత్కూర్ మండల దివ్యాంగుల విభాగం కన్వీనర్‌గా ఇట్టబోయిన అంజయ్య, కో-కన్వీనర్‌గా బట్టమేకల శిరీషలను నియమిస్తూ గోలి ప్రభాకర్ నియామక ఉత్తర్వులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా దివ్యాంగుల విభాగం జిల్లా కో-కన్వీనర్ కోనేటి రవి, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు జితేందర్ రెడ్డి, మాజీ బీజేపీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, బీజేపీ నాయకులు చింతల నర్సిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు నర్సింగ్ మహేష్, గుంటి సతీష్, నల్లపోగుల వెంకటేష్, నాయనీ ఉపేందర్, వల్లపు మల్లేష్, ముక్కముల మచ్చగిరి, కందికట్ల అజయ్ తదితరులు పాల్గొన్నారు

మణుగూరులో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ: జీఎం దుర్గం రామచందర్

మణుగూరు, అక్టోబర్ 19 (మీడియా టుడే):
సింగరేణి మణుగూరు ఏరియా ఆధ్వర్యంలో పీవీ కాలనీలోని భద్రాద్రి స్టేడియంలో అక్టోబర్ 18న సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏరియా జీఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల భక్తి, సృజనాత్మకత, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ సామూహికంగా జరుపుకునే ఈ వేడుక తెలంగాణ సంస్కృతి వైభవాన్ని చాటిచెబుతుందని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంతో పాటు వారి కుటుంబాల సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. పండుగ సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్ మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, సంప్రదాయాలకు ప్రతిబింబమని అన్నారు. బతుకమ్మ పాటలు, ఆటలతో మహిళలు ఐక్యంగా వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.వేడుకల్లో భాగంగా నిర్వహించిన బతుకమ్మ పోటీల్లో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సొలేషన్ బహుమతులు అందజేయనున్నారు. కార్యక్రమంలో మణుగూరు డీఎస్పీ రవీంద్ర రెడ్డి, పాల్వంచ డీఎస్పీ సతీష్, సీఐ పి. నాగబాబు, ఎస్ఓ టు జీఎం డి. వెంకట రామారావు, కొండాపురం ఏజెంట్ జె. వేణు మాధవ్, ఏజీఎం (పర్సనల్) ఎస్. రమేష్, ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ వై. రాంగోపాల్, ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి. కృష్ణంరాజు,

సిఎంఓఏఐ జనరల్ సెక్రటరీ వి. మదన్ నాయక్, మణుగూరు ఓసీ ప్రాజెక్టు అధికారి ఈ. శ్రీనివాస్, అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజావాణి పెండింగ్ దరఖాస్తును వెంటనే పరిష్కరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్. మహేందర్ జి.

ములుగు జిల్లా అక్టోబర్19(మీడియా టుడే)
ప్రజావాణి దరఖాస్తులపై నిర్లక్ష్యం వహించకుండా ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వెనువెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి అధికారులను ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారంలో ఏ దశలోనూ నిర్లక్ష్యం వహించవద్దని, తీసుకున్న చర్యలు, అర్జీల పరిష్కార స్థితిని ఉన్నతాధికారులకు వెంటనే తెలియజేయాలని స్పష్టం చేశారు.సోమవారం నూతన సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్. మహేందర్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ముఖ్యమంత్రి కార్యాలయ ప్రజావాణి, ప్రజా దర్బార్, గిరిజన దర్బార్‌తో పాటు మండల, డివిజన్, జిల్లా స్థాయి ప్రజావాణి కార్యక్రమాల్లో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. సమస్యపై క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి, పరిష్కారానికి తీసుకున్న చర్యలు, ప్రస్తుత స్థితిని ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ఈ వివరాలను ఉన్నతాధికారులకు, ఫిర్యాదుదారులకు సకాలంలో తెలియజేయాలని సూచించారు. దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిర్దేశిత గడువులోగా పరిష్కార ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంపై ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని, గత ప్రజావాణిలో అందిన దరఖాస్తుల పరిష్కార స్థితిని, ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, పరిష్కారం కావాల్సిన అంశాలపై సమీక్షించి, సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు.కలెక్టరేట్ లోని ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలకు సంబంధించి 2, ఇతర శాఖలకు సంబంధించి 2 చొప్పున మొత్తం 4 దరఖాస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జూరాల కాల్వ నీళ్ల రాక ఎండిన మినుముల పంటలు!

లక్ష్మీపల్లి, పెద్దదగడ గ్రామాల్లో ఎండిన పంటలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

చిన్నంబావి మీడియా టుడే । అక్టోబర్ 19
జూరాల కాల్వ నుంచి సాగునీరు అందకపోవడంతో మినుముల పంటలు ఎండిపోయి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఎంతో ఆశతో అప్పులు చేసి, పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు కళ్ల ముందే ఎండిపోతుండటంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆయా గ్రామాల్లో పర్యటించి, ఎండిపోయిన మినుముల పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు.

సాగునీరు లేక ఎండిన పంటలు.. రైతన్నకు తీరని నష్టం!

రైతులు ఎంతో కష్టపడి సాగు చేసిన మినుముల పంటలకు కీలక సమయంలో నీరు అందకపోవడంతో పంటలు ఎండిపోయాయి. పంట చేతికొస్తుందని ఆశించిన తరుణంలో సాగునీటి కొరత రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. పెట్టుబడులు వృథా కావడంతో రైతులు ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడింది.

జూరాల కాల్వ నుంచి నీరెక్కడ? అధికారుల నిర్లక్ష్యమా.. నీటి కొరతా?

జూరాల కాల్వపై ఆధారపడి సాగు చేస్తున్న రైతులకు సమ యానికి నీరు అందకపోవడంపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పంటలకు అవసరమైన సమయంలో సాగునీరు ఎందుకు అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, జూరాల కాల్వ ద్వారా సాగునీటి సరఫరా పరిస్థితిని సమీక్షించి, సాధ్యమైనంత త్వరగా పంటలకు నీరు అందించే చర్యలు చేపట్టాలని రైతులుకోరుతున్నారు.

రైతులను ఆదుకోవాలి.. సాగునీటి సమస్యను పరిష్కరించాలి!

ఎండిపోయిన పంటలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యలను అధికారులు గుర్తించి, సాగునీటి సరఫరాపై తక్షణ చర్యలుతీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అచ్చయ్య మరణం బాధాకరం

1993--94 పదో తరగతి బ్యాచ్ కన్వీనర్ పసునూరి మధుసూదన్

జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే అక్టోబర్ 19: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సుమారు 24 సంవత్సరాల పాటు స్వీపర్ గా రాత్రి కాపలాదారునిగా, అనంతరం అటెండర్‌గా విధులు నిర్వహించి,ఎంతోమంది విద్యార్థులతో ఆప్యాయమైన అనుబంధాన్ని పెంచుకున్న అచ్చయ్య గుండెపోటుతో మృతి చెందడం తీవ్ర విషాదాన్ని కలిగించిందని 1993--94 పదో తరగతి బ్యాచ్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన సిరికొండ అచ్చయ్య (70)సద్దుల బతుకమ్మ పండుగ రోజున అర్ధరాత్రి మృతి చెందడం తమను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని తెలిపారు.అచ్చయ్య కొడకండ్ల ఉన్నత పాఠశాలలో తన విధులను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు,తోటి సిబ్బందికి ఆత్మీయుడిగా గుర్తింపు పొందారు.ఆనాటి ఉపాధ్యాయుడు కాసం సత్తయ్య ఆధ్వర్యంలో పాఠశాలలో స్వీపర్‌గా విధుల్లో చేరిన ఆయన,తన సీనియారిటీ తో పాటు అనుభవాన్ని పెంపొందించుకుంటూ రాత్రి కాపలాదారునిగా,అనంతరం అటెండర్‌గా సేవలందించారు. ఈదునూరి వీరారెడ్డి,గజ్జి కొమురయ్య ప్రధానోపాధ్యాయులుగా వారి కాలంలోనూ పలుమార్లు ఉత్తమ అవార్డు గ్రహీతగా అధికారుల నుంచి మన్ననలు పొందారు.ప్రతిరోజూ ఉదయాన్నే పాఠశాలకు చేరుకుని పరిశుభ్రత తో పాటు పాఠశాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపేవారు. సుమారు 28 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌ల విద్యార్థులను దగ్గరగా గమనిస్తూ,వారి ఎదుగుదలకు సాక్షిగా నిలిచారు.విద్యార్థులతో ప్రేమగా,గౌరవంగా మెలుగుతూ, మంచి మాటతీరుతో మౌనంతో అందరినీ ఆకట్టుకునేవారు. ఉపాధ్యాయులు, తోటి సిబ్బంది, గ్రామస్తులతో సైతం కలివిడిగా ఉంటూ అందరి మన్ననలు పొందారు. విద్యార్థుల దృష్టిలో ఆయన ఒక గురువు అని మధుసూదన్ గుర్తు చేసుకున్నారు.సాధారణంగా గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను సత్కరిస్తుంటారు.అయితే అచ్చయ్య విద్యార్థుల పట్ల చూపిన ప్రేమ,ఆప్యాయత, బాధ్యతాయుతమైన సేవలను గుర్తించిన 1993--94 బ్యాచ్ విద్యార్థులు ఆయనను సైతం ఒక గురువుగా,తండ్రి సమానుడిగా భావించి గురుపూజోత్సవం సందర్భంగా శాలువాలతో సత్కరించి గౌరవించేవారు.ఇది విద్యార్థులకు,అచ్చయ్యకు మధ్య ఉన్న అనుబంధానికి నిదర్శనమని బ్యాచ్ సభ్యులు బీరం ప్రమోద్ కుమార్,చిమ్ముల జయపాల్,మధ్యల జనార్ధన్, దేశగాని నాగరాజు,ఖాజా శంషాద్దీన్,కొండ్రాతి ఉప్పలయ్య, కోడిదల యాదయ్య గుర్తుచేసుకున్నారు.తన విధి నిర్వహణలో చూపిన నిబద్ధతకు గుర్తింపుగా ఉన్నతాధికారులు, మంత్రులు,జిల్లా కలెక్టర్ల నుంచి ఉత్తమ వాచ్‌మెన్,అటెండర్ తదితర సేవలకు సంబంధించి అవార్డులు అందుకున్నారని తెలిపారు.ఉద్యోగ జీవితంలో ఎన్నో ప్రశంసలు,పురస్కారాలు అందుకున్నప్పటికీ,తన పిల్లలను ఉన్నత చదువులు చదివించి మంచి ఉద్యోగాల్లో స్థిరపడేలా చేయలేకపోయాననే బాధ ఆయనను వెంటాడేదని రాసుకచ్చుల పూర్ణ చందర్ గుర్తుచేసుకున్నారు.అచ్చయ్యకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబంలో ఎదురైన ఆర్థిక ఇబ్బందులు,వ్యక్తిగత విషాదాలు కొంత ఇబ్బంది కలిగించాయి.తన కుమార్తెలు, కుమారుడికి ఉన్నత విద్య అందించి,ఉన్నత స్థాయిలో చూడాలనే ఆశ ఆయనలో బలంగా ఉండేది.పాఠశాలలో ఎంతోమంది విద్యార్థులు చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవడాన్ని చూసి ఆనందించేవారని,అదే సమయంలో తన పిల్లలను కూడా ఉన్నత చదువులు చదివించి మంచి స్థాయిలో నిలబెట్టాలనే కల నెరవేరలేదని పలుమార్లు ఆవేదన చెందేవారని బ్యాచ్ సభ్యులు బుక్క వెంకటేశ్వర్లు,మార్గం ఉమారాణి,కే.రణధీర్,కొలిపాక రవీందర్,నర్మట రాములు, నర్మట ఉప్పలయ్య అన్నారు. ఎంతోమంది విద్యార్థుల విద్యాభివృద్ధిని దగ్గరగా చూస్తూ,వారి భవిష్యత్తు పట్ల ఆనందించే అచ్చయ్య తన కుటుంబం విషయంలో మాత్రం కొన్ని ఆశలు నెరవేరక పోవడంతో మనోవేదనకు గురయ్యేవారని గుర్తు చేసుకున్నారు.తన జీవితాన్ని పాఠశాల సేవలకు అంకితం చేసిన ఆయన మరణం కుటుంబానికే కాకుండా, ఆయనతో అనుబంధం కలిగిన విద్యార్థులు,ఉపాధ్యాయులు, గ్రామస్తులందరికీ తీరని లోటని పేర్కొన్నారు.ఆనాటి ఉపాధ్యాయులు వి. సోమబ్రహ్మం, ఈ.వెంకటేశ్వర్లు, బైరెడ్డి అమృతరెడ్డి,కృష్ణమూర్తి, వెంకటస్వామితో పాటు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయన మృతికి సంతాపం ప్రకటించారు.

అయ్యప్ప కాలనీలో అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: జె. నరేందర్ (మీడియా టుడే) తేదీ: 19 అక్టోబర్

నాగోల్: జీఎస్ఐ బండ్లగూడలోని అయ్యప్ప కాలనీలో దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా పేర్చిన 15 అడుగుల ఎత్తైన బతుకమ్మను కాలనీ వాసులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను చాటిచెప్పారు.కాలనీలోని మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి పెద్ద సంఖ్యలో వేడుకల్లో పాల్గొన్నారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మ చుట్టూ చేరి, బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. పూల పరిమళాలు, మహిళల పాటలు, ఆటపాటలతో కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది.తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పిల్లలు సైతం ఉత్సాహంగా పాల్గొని పండుగ సందడిని మరింత పెంచారు.అయ్యప్ప కాలనీలో మహిళలందరూ కలిసికట్టుగా నిర్వహించిన ఈ సద్దుల బతుకమ్మ వేడుకలు ఐక్యతకు, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు ప్రతీకగా నిలిచాయి. 15 అడుగుల ఎత్తైన బతుకమ్మతో నిర్వహించిన ఈ వేడుకలు స్థానికులను విశేషంగా ఆకట్టుకున్నాయి...

కొప్పునూర్ హాస్టల్ విద్యార్థులకు, మండల ప్రజలకు రవీందర్ రెడ్డి దసరా శుభాకాంక్షలు!

సర్వీసులో సహకరించిన ప్రతి ఒక్కరూ నా జీవితంలో మధుర జ్ఞాపకాలే

- రిటైర్డ్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి

చిన్నంబావి, మీడియా టూడే : అక్టోబర్ 19 దసరా పండుగ సందర్భంగా చిన్నంబావి మండలపరిధిలోనికొప్పునూర్ ప్రభుత్వ ఎస్సీ బాలురవసతిగృహంలోసుదీర్ఘకాలం హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గాసేవలందించి పదవీ విరమణ పొందిన రవీందర్ రెడ్డి మండల ప్రజలకు, విద్యార్థులకు హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా కొప్పునూర్ హాస్టల్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కుల సంఘాలప్రతినిధులు, చిన్నంబావి మండల ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అభిమానులతో పాటు, ముఖ్యంగా తాను విధుల్లో ఉన్నసమయంలోఎల్లవేళలాచేదోడువాదోడుగా నిలిచి సంపూర్ణ సహకారంఅందించిన పత్రికావిలేకరులు, మీడియా మిత్రులకు ప్రత్యేకంగా దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

సహకరించిన వారిని జీవితంలో మరువలేను!

దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. కొప్పునూర్‌లో పనిచేసిన కాలంలో ప్రతి ఒక్కరూ తనకు అన్ని విధాలుగా సహకరించారని, మరింతబాధ్యతతో,అంకితభావంతో ధులునిర్వర్తిం చేందుకుప్రోత్స హించారనిగురు చేసుకున్నారు. తన సేవా ప్రయాణంలో సహకరించిన ప్రతి ఒక్కరినీ జీవితంలో ఎప్పటికీమరచిపోలేనని, వారితో ఉన్న అనుబంధం మధుర జ్ఞాపకాలుగా మిగిలిపోతుందని భావోద్వేగంగా తెలిపారు.

దుర్గాదేవి ఆశీస్సులతో అందరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలి!

దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని దుర్గాదేవి దివ్య ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాలు సుఖశాంతులు, ప్రశాంతత, అష్టైశ్వర్యాలతో నిండాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సుల

మెట్ట ప్రాంతంలో అభివృద్ధి అడుగులు..!

ఎన్నో ఏళ్ల కలలకు శ్రీకారం..!- మారుతున్న హుస్నాబాద్ రూపురేఖలు

మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో బహుముఖ అభివృద్ధి పనులకు ఊపు

సాగు.. తాగునీరు.. విద్య.. వైద్యం.. రవాణా.. పర్యాటకం.. క్రీడలు.. అన్ని రంగాల్లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా

హుస్నాబాద్ ప్రాంతం అంటేనే ఒకప్పుడు కరువుకు పెట్టింది పేరు. మెట్ట ప్రాంతం కావడంతో సాగు, తాగునీటి కోసం ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షం కురిస్తేనే పంట.. వర్షాలు లేకపోతే రైతుల పరిస్థితి ఆందోళనకరంగా మారే పరిస్థితులు ఉండేవి. వర్షాధార వ్యవసాయంపైనే ఆధారపడి ఎన్నో కుటుంబాలు జీవనం సాగించాయి. ప్రభుత్వాలు మారాయి.. పాలకులు మారారు.. కానీ హుస్నాబాద్ ప్రాంతం ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందడం లేదన్న భావన ప్రజల్లో ఉండేది. అయితే 2023 తర్వాత నియోజకవర్గంలో వివిధ రంగాలకు సంబంధించిన అభివృద్ధి పనులకు కొత్త ఊపు కనిపిస్తోంది. హుస్నాబాద్ ఎమ్మెల్యేగా, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్ నియోజకవర్గంలోని పలు మండలాలు, గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి సారిస్తున్నారు.

గౌరవెల్లి ప్రాజెక్టుపై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి

హుస్నాబాద్ ప్రాంత రైతుల ఎన్నో ఏళ్ల కల అయిన గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి కావడం నియోజకవర్గ అభివృద్ధిలో కీలక అంశంగా మారింది. సాగునీరు అందుబాటులోకి వస్తే వర్షాధార వ్యవసాయంపై ఆధారపడే పరిస్థితి తగ్గి రైతులకు ప్రయోజనం కలగనుంది. ప్రాజెక్టు పనుల పురోగతిపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ కాలువల నిర్మాణం, భూసేకరణ, రైతులకు సంబంధించిన సమస్యలపై దృష్టి సారిస్తున్నారు. ప్రాజెక్టును పూర్తి చేసి హుస్నాబాద్ ప్రాంతానికి సాగునీటి భరోసా కల్పించాలన్న లక్ష్యంతో చర్యలు కొనసాగుతున్నాయి.

రైతుల కోసం వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ

వ్యవసాయ రంగానికి సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. విత్తనాలు, ఎరువులు, పంటల సాగు విధానం, తెగుళ్ల నివారణ, పంటల సంరక్షణ, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రైతులకు ఏ సమస్య వచ్చినా వ్యవసాయ అధికారులను సంప్రదించి పరిష్కారం పొందే విధంగా వ్యవస్థను మరింత చేరువ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

మంత్రి పొన్నం చొరవతో ఎల్లమ్మ చెరువుకు కొత్త రూపం

హుస్నాబాద్ పట్టణానికి ప్రత్యేక గుర్తింపుగా ఉన్న ఎల్లమ్మ చెరువు అభివృద్ధికి శ్రీకారం చుట్టడం మరో కీలక పరిణామంగా మారింది. చెరువులో హృదయాకారంలో గాజు వంతెన నిర్మాణం చేపట్టడంతో పాటు చెరువు పరిసరాలను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే పనులు కొనసాగుతున్నాయి. చెరువు వద్ద నడకదారులు, పచ్చదనం, పిల్లల కోసం వసతులు, ఓపెన్ జిమ్ తదితర అభివృద్ధి పనులు చేపట్టారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఎల్లమ్మ చెరువు అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

పొన్నం ప్రభాకర్ ఆలోచనలకు ప్రతిరూపంగా సిద్దిపేట-- హనుమకొండ రహదారుల సుందరీకరణ

హుస్నాబాద్ పట్టణ సుందరీకరణలో భాగంగా సిద్దిపేట, హనుమకొండ ప్రధాన రహదారులపై ఇప్పటికే క్రీడా స్ఫూర్తిని ప్రతిబింబించే విగ్రహాలతో పాటు ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించేలా యోగాసనాలను ప్రతిబింబించే విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాలు పట్టణానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. క్రీడలు, శారీరక దారుఢ్యం, ఆరోగ్యకరమైన జీవనశైలిపై ప్రజలకు సందేశం అందించేలా ఈ ఏర్పాట్లు ఉన్నాయి. హుస్నాబాద్‌లో క్రీడాకారుల విగ్రహాల ఏర్పాటుపై మంత్రి పొన్నం ప్రభాకర్ గతంలో పరిశీలన నిర్వహించినట్లు నివేదికలు వెల్లడించాయి.

గ్రామాల్లో ఓపెన్ జిమ్‌లకు మంత్రి పొన్నం ప్రాధాన్యం

పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ ప్రజల ఆరోగ్యం, యువత భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. గ్రామాల్లో ప్రత్యేక నిధులతో ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు కోసం చర్యలు చేపడుతున్నారు. యువత వ్యాయామం, క్రీడల వైపు మళ్లేలా చేయడంతో పాటు ప్రజల్లో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ వసతులను కల్పిస్తున్నారు. ఎల్లమ్మ చెరువు అభివృద్ధిలోనూ ఓపెన్ జిమ్ ఏర్పాటు అంశాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

క్రీడలకు పెద్దపీట.. యువతకు కొత్త అవకాశాలు

హుస్నాబాద్ నియోజకవర్గంలో యువతకు క్రీడా అవకాశాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. క్రీడా వసతులు, వ్యాయామ సౌకర్యాలు పెంచడంతో పాటు యువతను క్రీడలు, చదువుల వైపు మళ్లించేలా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస... ఇస్తున్నారు. హుస్నాబాద్‌లో క్రీడా మైదానాలు, క్రీడా వసతుల అభివృద్ధిపై కూడా దృష్టి సారిస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

మంత్రి పొన్నం చొరవతో విద్యారంగంలో కొత్త అధ్యాయం

ఇంజనీరింగ్ విద్య కోసం విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితిని తగ్గించేలా హుస్నాబాద్‌లో శాతవాహన విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు కీలక పరిణామంగా మారింది. కళాశాల నిర్మాణంతో పాటు బాలుర, బాలికల వసతి గృహాల నిర్మాణానికి కూడా చర్యలు చేపడుతున్నారు. ఉమ్మాపూర్‌లో వసతి గృహాల నిర్మాణానికి ఇటీవల శంకుస్థాపన జరిగింది. విద్యార్థుల కోసం మరిన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు కొత్త కోర్సులు తీసుకురావాలనే దిశగా చర్యలు కొనసాగుతున్నాయి.

వైద్య రంగంలోనూ అభివృద్ధి అడుగులు

హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తున్నారు. ఆసుపత్రి సామర్థ్యాన్ని పెంచే పనులతో పాటు ప్రజలకు స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో చర్యలు కొనసాగుతున్నాయి.

మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం.. మంత్రి పొన్నం దృష్టి

రవాణా శాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్ నియోజకవర్గంలోని రవాణా సౌకర్యాలపై దృష్టి సారిస్తున్నారు. మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం అందుబాటులోకి తీసుకురావడం, విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులకు రాకపోకలు సులభతరం చేయడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. హుస్నాబాద్ ఇంజనీరింగ్ కళాశాలకు కొత్త బస్సు సేవలు ఏర్పాటు చేయనున్నట్లు కూడా మంత్రి ఇటీవల వెల్లడించారు.

మంత్రి పొన్నం పర్యవేక్షణలో పట్టణ సుందరీకరణ

హుస్నాబాద్ పట్టణానికి అనుసంధానంగా ఉన్న ప్రధాన రహదారులు, చెరువులు, కూడళ్ల సుందరీకరణకు చర్యలు చేపడుతున్నారు. సిద్దిపేట, హనుమకొండ వైపు వెళ్లే ప్రధాన మార్గాలపై ఇప్పటికే ఏర్పాటు చేసిన క్రీడా, యోగా విగ్రహాలు పట్టణానికి ప్రత్యేక రూపాన్ని తీసుకువచ్చాయి. ఎల్లమ్మ చెరువు, కొత్త చెరువు, పల్లె చెరువు వంటి ప్రాంతాల అభివృద్ధి, సుందరీకరణపై కూడా మంత్రి అధికారులతో సమీక్షలు నిర్వహించారు.

'పల్లె పల్లెకు పొన్నమన్న'తో ప్రజల వద్దకు మంత్రి

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు 'పల్లె పల్లెకు పొన్నమన్న' కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పర్యటిస్తూ స్థానిక సమస్యలను తెలుసుకుంటున్నారు. ప్రజల నుంచి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు, గ్రామీణ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై కూడా గ్రామస్థాయిలో సమీక్షలు నిర్వహిస్తున్నారు.

ఏడు మండలాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ, చిగురుమామిడి, సైదాపూర్, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల్లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. విద్య, వైద్యం, రవాణా, వ్యవసాయం, క్రీడలు, పర్యాటకం, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలను సమన్వయం చేస్తూ నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

మారుతున్న హుస్నాబాద్ రూపురేఖలు

ఒకప్పుడు కరువుకు మారుపేరుగా ఉన్న హుస్నాబాద్ ప్రాంతంలో ఇప్పుడు అభివృద్ధి పనులు ఒక్కో రంగాన్ని తాకుతున్నాయి. గౌరవెల్లి ప్రాజెక్టుతో సాగునీరు, ఎల్లమ్మ చెరువు అభివృద్ధితో పర్యాటకం, ఇంజనీరింగ్ కళాశాలతో విద్య, వైద్య సదుపాయాల విస్తరణతో ప్రజలకు ఆరోగ్య భరోసా, మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యంతో రవాణా, సిద్దిపేట--హనుమకొండ రహదారులపై ఏర్పాటు చేసిన క్రీడా, యోగా విగ్రహాలతో పట్టణ సుందరీకరణ, గ్రామాల్లో ఓపెన్ జిమ్‌లతో ఆరోగ్య వసతులు, వ్యవసాయ అధికారుల పర్యవేక్షణతో రైతులకు సేవలను చేరువ చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయి.అభివృద్ధి పనులు పూర్తిస్థాయిలో పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వచ్చినప్పుడే వాటి ఫలితాలు స్పష్టంగా కనిపించనున్నాయి. సాగునీరు, విద్య, వైద్యం, రవాణా, క్రీడలు, పర్యాటకం, వ్యవసాయం వంటి రంగాల్లో చేపడుతున్న పనులు పూర్తయితే హుస్నాబాద్ నియోజకవర్గ రూపురేఖల్లో మరింత మార్పు కనిపించే అవకాశం ఉంది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పలు అభివృద్ధి పనులు ఒక్కొక్కటిగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో హుస్నాబాద్ ప్రాంతం అభివృద్ధి దిశగా కొత్త అడుగులు వేస్తోంది.

గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తెలంగాణ గీత పనివారల సంఘం ఘనంగా 70వ వార్షికోత్సవాలు.

ధర్మభిక్షం భవన్ ఎదుట జెండా ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షుడు రేగటి లింగయ్య.

సూర్యాపేట, అక్టోబర్ 19. మీడియా టుడే: తెలంగాణ గీత పనివారల సంఘం వ్యవస్థాపకులు బొమ్మగాని ధర్మభిక్షం ఆశయాలతో ముందుకు సాగుతూ, గీత కార్మికుల హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలో సంఘం ఆవిర్భవించి 69 సంవత్సరాలు పూర్తయి 70వ వార్షికోత్సవంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ధర్మభిక్షం భవన్ ఎదుట జిల్లా అధ్యక్షుడు రేగటి లింగయ్య జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొమ్మగాని ధర్మ బిక్షం గీత కార్మికుల కష్టాలు చూసి గీతా పనివారల సంఘం 1957లో అక్టోబర్ 19న అప్పటి వరంగల్ జిల్లా గార్లలో మొదటి మహాసభ జరిపిన ఘనత అయినది అప్పటినుండి ఇప్పటివరకు గీత కార్మికుల కోసం పెన్షన్లు, ఎక్స్గ్రేషియా, సొసైటీలు ఏర్పాటు చేయటం, ప్రతి సొసైటీకి ఐదు

ఎకరాల భూమిని కేటాయింప చేయించడం, ఇలా అనేక పోరాటాలు చేసి గీత కార్మికులు సాధించి పెట్టింది బొమ్మగాని ధర్మబిక్షమని ఆయన కొనియాడారు. భారతదేశ మొత్తం తిరిగి అనేక సొసైటీలు ఏర్పాటు చేసి గీత కార్మికుల సంక్షేమం కోసం పోరాడాడని అన్నారు. అలాంటి గొప్ప నాయకుడు పుట్టిన నెల సూర్యాపేట లో 70 వార్షికోత్సవశీ చేసుకోవటం అదృష్టంగా భావిస్తున్నామని ఆయన తెలియజేశారు. తాటి, ఈత చెట్లపై ఆధారపడి జీవిస్తున్న గీత కార్మికులకు చెట్ల హక్కులు, వృత్తి భద్రత కల్పించాలని, కల్లుగీత వృత్తిని ప్రోత్సహించేందుకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరారు. వృత్తి నిర్వహణలో ఎదురయ్యే ప్రమాదాలను నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక పనిముట్లు, రక్షణ పరికరాలు అందించాలని, కార్మికుల పిల్లలకు విద్యా, ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని ప్రభుత్వాన్ని కోరారు. గీత కార్మికుల పెండింగ్‌లో ఉన్న ఎక్స్గ్రేషియా సమస్యలను పరిష్కరించి, వారి ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు దోరేపల్లి శంకర్, బందారు లక్ష్మయ్య, రేగటి సాంబయ్య, రెడీమల శ్రీనివాస్, అయితేగాని కామేష్, పెద్ది వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీఇందిరమ్మఇండ్లు

ఆర్థిక ఇబ్బందులున్నాసంక్షేమ పథకాలఅమలుఆగదు - రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

నేలకొండపల్లి అక్టోబర్ 19 మీడియా టుడే ప్రతినిధి

రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మంత్రి, కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండలం ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగామంత్రి మాట్లాడుతూ, నవరాత్రులలో అమ్మవారిని నిష్టతో పూజించి, మనసులోని కోరికలన్నీ విజయదసరి రోజున అమ్మవారు తీర్చాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానన్నారు. గతంలో ఎన్నికల సమయంలో బొమ్మలు చూపించి, సినిమాటిక్ గా ప్రకటనలు చేసి మోసం చేసిన ప్రభుత్వాలలా కాకుండా, అర్హులైన పేదవాడెవరూ నష్టపోకుండా ప్రతి ఒక్కరికీ సొంత ఇంటి కల నెరవేర్చాలనేదే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 4.5 లక్షల ఇళ్లు, రెండో విడతలో 2.5 లక్షల ఇళ్లు, హైదరాబాదులో లక్ష ఇళ్లు మంజూరు చేయడమే కాకుండా, హైదరాబాద్‌లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పనులు ప్రారంభించామని మంత్రి తెలిపారు. గ్రామీణ, తండా ప్రాంతాల్లో కూడా విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్నామన్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల 30 వేల నుంచి 2 లక్షల 40 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. ఇప్పటికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి 40 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని, ఇంకా ఎంత ఖర్చయినా మూడో, నాలుగో విడతల్లో ఇళ్లు కట్టిస్తామని, అర్హులందరికీ అందజేస్తామని మంత్రి అన్నారు.కులం, మతం, రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేద ప్రజలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుందని మంత్రి అన్నారు. ప్రతిపక్ష శాసనసభ్యుల నియోజకవర్గాల్లో కూడా పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామన్నారు .సన్నబియ్యం, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంట్, రూ. 500 లు సన్నబియ్యానికి బోనస్, రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు భీమా అందిస్తున్నామని, మహిళలకు ఆర్థిక భద్రత కల్పిస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. నిరుద్యోగ యువత కోసం ఇప్పటికే 73 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని, మరో 14,000 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చామని, త్వరలో మరిన్ని ఇవ్వబోతున్నామని తెలిపారు.గత 33 నెలల్లోనే కేవలం మహిళా సంఘాలకు రూ. 73 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు అందించామన్నారు. పేదవాడి కష్టం తెలిసిన మన ప్రభుత్వం, పేదవాడి ముఖంలో ఆనందం చూడటమే లక్ష్యంగా పనిచేస్తోందని స్పష్టం చేస్తూ, రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పీ. శ్రీనివాస రెడ్డి, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, కూసుమంచి మండల ఎంపీడీవో జశ్వంత్ కుమార్, తహశీల్దార్ సైదులు, హౌజింగ్ డీఈ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
మంగళవారం,అక్టోబర్ 20, 2026

శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

ఆలేరు ఆర్సీ, అక్టోబరు19/మీడియా టుడే:
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం నాంచారిపేట గ్రామానికి చెందిన దేవల్ల ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందాగా శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి శశిధర్ రెడ్డి ఫౌండేషన్ తరపున 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కంది అనిల్ కుమార్ రెడ్డి, డైరెక్టర్ హర్షవర్ధన్ రెడ్డి, నాంచారిపేట గ్రామ సర్పంచ్ బెల్లి మల్లేష్, పైళ్ల దయాకర్ రెడ్డి, ఎల్మినేటి రాంరెడ్డి, పిసరి మల్లారెడ్డి, పోతగాని వెంకటేష్, పైళ్ల నారాయణరెడ్డి, బచ్చే పర్వతాలు, వరికుప్పల దేవేందర్, గుర్రం సత్తిరెడ్డి, బచ్చే నాగమల్లయ్య, మృతురాలి కుటుంబ సభ్యులు దేవల్ల నాగేష్, జగదీష్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

నేలకొండపల్లి మండలం ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నంబ్రహ్మయ్య

నేలకొండపల్లిఅక్టోబరు1మీడియా టుడే ప్రతినిధి

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని నేలకొండపల్లి మండలం ప్రజలకు, బి ఆర్ ఎస్ పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య హృదయపూర్వక విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, ఆరోగ్యం,ఐశ్వర్యం, విజయాలను నింపాలని ఆకాంక్షించారు. ప్రజలంతా కుటుంబ సభ్యులతో ఆనందంగా, సంతోషంగా పండుగను జరుపుకోవాలని బ్రహ్మయ్య కోరారు.

దేవి నవరాత్రుల ఉత్సవాల్లో అన్నదాన కార్యక్రమం

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మహమ్మదాపూర్ గ్రామంలో దేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గామాత దేవనలతో ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో పాడి పంటలతో ఆయురారోగ్యాలతో విరజిల్లాలని అమ్మవారినీ వేడుకున్నారు ఈ కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమం పిట్టల రమేష్ మౌనిక పిట్టల సాంబరాజు దేవేంద్ర కనకదుర్గ కమిటీ రుద్రసేన తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

ఎర్రవల్లి లోఘనంగా బతుకమ్మ సంబరాలు

మర్కుక్ అక్టోబర్ 19 మీడియా టుడే

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఆడపడుచులందరూ ఎంతో సంతోషంగా తంగేడు, గునుగు, బంతి, చామంతి, గడ్డి పూలు ఇలా అనేక రకాల పూలతో సద్దుల బతుకమ్మ తయారు చేసి గ్రామ ప్రజలందరూ ఒకే చోట బతుకమ్మలు పెట్టి అంగరంగ వైభవంగా ఆడుకున్నారు నూతన సంప్రదాయాలతో పాటు ప్రాచీన సంప్రదాయాలను పాటిస్తూ ముందు తరాలకు ఆదర్శంగా ఈ సంప్రదాయాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ నారన్న గారి కవిత రామ్మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ సబితా కరుణాకర్ వార్డు సభ్యులు చేవెళ్ల గణేష, కుంట శీను, బత్తుల పద్మా నాగేష్, బలిపురం యాదగిరి, శేఖర్ పాలకవర్గ సభ్యులు అందరూ కలిసి ఈ కార్యక్రమానికి కావలసిన ఏర్పాట్లు చేయడం జరిగింది గ్రామ ప్రజలకు సంప్రదాయాన్ని కొనసాగిస్తూ బతుకమ్మను మంచిగా తయారు చేసినటువంటి ఆడపడుచులకు కుమ్మరి గణేష్ బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. మొదటి బహుమతిగా తలారి లావణ్య రెండవ బహుమతిగా చాకలి రజిత మూడవ బహుమతిగా కుమ్మరి పద్మ లు గెలుచుకోవడం జరిగింది. గ్రామ ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మ వారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో గ్రామ ప్రజలందరూ చల్లగా ఉండాలని గ్రామ సర్పంచ్ కవిత రామ్మోహన్ రెడ్డి అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు అందరూ పాల్గొన్నారు

స్వర్గీయ రాంరెడ్డి దామోదర్ రెడ్డి విగ్రహావిష్కరణ

పబ్లిక్ క్లబ్ ఫంక్షన్ హాల్‌లో అంగరంగ వైభవంగా మహోత్సవం.

ఆత్మీయ నేత విగ్రహం ముందు కన్నీటిపర్యంతమైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి.

సూర్యాపేట, అక్టోబర్ 19. మీడియా టుడే:
సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల మాజీ శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు స్వర్గీయ టైగర్ శ్రీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి విగ్రహావిష్కరణ మహోత్సవం సూర్యాపేట పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో కార్యక్రమ ప్రాంగణం సందడిగా మారింది. స్వర్గీయ శ్రీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి కి అత్యంత సన్నిహితుడు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ఈ విగ్రహావిష్కరణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విగ్రహ ఆవిష్కరణ లో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామరావు పాల్గొన్నారు. వేణారెడ్డి దామన్నతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, ఆయన జ్ఞాపకాలను చిరస్థాయిగా నిలిపేలా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ మహోత్సవానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు మాజీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, వివిధ స్థాయిల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, దామన్నా అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ పలువురు ఆయన సేవలను స్మరించుకున్నారు. విగ్రహం ముందు కన్నీటి పర్యంతమైన వేణారెడ్డి. అక్కడికి వచ్చిన అభిమానులను సైతం భావోద్వేగానికి గురిచేసింది. దామన్నతో తనకున్న సాన్నిహిత్యం, అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆయన తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. స్వర్గీయ శ్రీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి మరణం సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల ప్రజలకు తీరని లోటని కొప్పుల వేణారెడ్డి పేర్కొన్నారు. ప్రజలతో మమేకమై, నియోజకవర్గాల అభివృద్ధి కోసం పనిచేసిన నాయకుడిగా అభిమానులు గుర్తుచేసుకుంటున్నారని తెలిపారు. ఆయనతో ఉన్న అనుబంధం ఎప్పటికీ మరువలేనిదని భావోద్వేగంతో పేర్కొన్నారు. విగ్రహావిష్కరణ మహోత్సవం ఆయన అభిమానులకు, అనుచరులకు ఒక భావోద్వేగభరితమైన సందర్భంగా నిలిచింది. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనడంతో కార్యక్రమం ఘనంగా ముగిసింది. స్వర్గీయ శ్రీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి జ్ఞాపకాలను స్మరించుకుంటూ అభిమానులు, కార్యకర్తలు ఆయనకు నివాళులర్పించారు.

12వ వార్డులో బోరుకు కొత్త మోటారు బిగించి నీటి సరఫరా ప్రారంభం

ప్రజలకు ఇబ్బందులు లేకుండా తాగునీటి సౌకర్యం కల్పిస్తాం: మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్

ఆలేరు ఆర్సీ,అక్టోబరు 19/మీడియా టుడే:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని 12వ వార్డులో ప్రజల నీటి సమస్యను పరిష్కరించే దిశగా మున్సిపాలిటీ చర్యలు చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్ 12వ వార్డులో బోరుకు కొత్త మోటారు బిగించి, నీటి సరఫరాను ప్రారంభించారు. దీంతో వార్డులోని ప్రజలకు నీటి సరఫరా అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే మున్సిపాలిటీ లక్ష్యమని పేర్కొన్నారు. నీరు ఎంతో విలువైన సహజ వనరని, దానిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. నీటి సంరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోరారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని ఆమె తెలిపారు. ప్రజలకు నిరంతరాయంగా తాగునీటి సౌకర్యం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. 12వ వార్డులో బోరుకు కొత్త మోటారు బిగించి నీటి సరఫరా ప్రారంభించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు, మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ జట్ట నీరజసిద్ధులు, మున్సిపల్ సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ నీ బిఆర్ఎస్ నాయకులు పరామర్శ

గరిడేపల్లి: అక్టోబర్ 19: మీడియా టుడే:
మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగులోతు నీలాహేమ్లా నాయక్
గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న గారకుంట తండ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీగుగులోతు వెంకట్రాశీ నాయక్ గత వారం రోజుల క్రితం సోమాజిగూడ అపోలో హాస్పిటల్ లో ఎడమచేవికి శాస్త్ర చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చిన సందర్భంగా గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు వారి స్వగృహానికి వెళ్లి ఆత్మీయంగా పలకరించి వారిని మనోధైర్యం కల్పించారు ఆరోగ్య పరిస్థితిల్లో మనోధైర్యం చెందుద్దని అండగా ఉంటామని వారిని పరామర్శించారు ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ నాయకులు గుగులోతు బాలు నాయక్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సందీప్ నాయక్ మాజీ నీటి సంఘం డైరెక్టర్ వెంకట్రాం నాయక్ సర్దార్ నాయక్ నరేందర్ నాయక్ లకుపతి నాయక్ రవీందర్ నాయక్ నందా నాయక్ శ్రీను నాయక్ బచ్చలకూరి కోటయ్య నాగు నాయక్ లింగ నాయక్ లాలు నాయక్ గాంధీలాల్ రవి నాయక్ శ్రీను డోల తదితరులు పాల్గొన్నారు

పీసరి శ్రీకాంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి యూనిఫామ్ అందచేత

ఆలేరు ఆర్సీ, అక్టోబరు19/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం నాంచారిపేట గ్రామపంచాయతీ సిబ్బందికి పీసరి శ్రీకాంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందికి తన సొంత నిధులతో విజయదశమికి కొత్త బట్టలు మరియు గ్రామపంచాయతీ యూనిఫాం పంపిణీ చేశారు. సిబ్బంది మాట్లాడుతూ తను పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని తనకు తన కుటుంబానికి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనసు పూర్తిగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెల్లి మల్లేష్ ఉప సర్పంచ్ మల్ల రేణుక, వార్డు సభ్యులు గంధమల్ల లక్ష్మి,వరికుప్పల కవిత,పోతగాని వెంకటేశ్వర్లు, పైల మహేష్ రెడ్డి, గ్రామ పంచాయతీ కారోబార్ గంధమల్ల బిక్షపతి, సిబ్బంది గంధమల్ల రవి,నాగమణి, నరసమ్మ, అండాలు, గ్రామ ప్రజలు గంధ మల్ల అనిల్, కప్పే మల్లేష్ , యువత అందరూ పాల్గొని పీసరి శ్రీకాంత్ రెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగింది.

కొమ్మాలలో అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

ఆకట్టుకున్న మహిళల బతుకమ్మలు - చిన్నారుల నృత్య ప్రదర్శనలు

పాలడుగుల నాగరాజు, మీడియా టుడే,గీసుకొండ,అక్టోబర్ 19
గీసుకొండ మండలం కొమ్మాల గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రజా గ్రంథాలయం, యువజన సంఘాల సహకారంతో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ మహిళలు, ఆడపడుచులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.డీజే పాటలు,ఉయ్యాల పాటలతో బతుకమ్మ ప్రాంగణం సందడిగా మారింది.అందంగా అలంకరించిన బతుకమ్మలకు గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు అందజేయగా, ఆకట్టుకున్న మరో రెండు బతుకమ్మలకు ప్రజా గ్రంథాలయం తరఫున బహుమతులు ప్రదానం చేశారు. పురుషుల కోలాటం,చిన్నారుల భరతనాట్యం, పేరిణి నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో



పాల్గొన్న చిన్నారులకు హనుమకొండ మహి అండ్ ఐకాన్ హాస్పిటల్ మేనేజర్ మంద సృజన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కన్నెబోయిన యమున ప్రవీణ్ యాదవ్ వేడుకలను విజయవంతం చేసిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు,సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి మురళీకృష్ణ,జీపీఓ రవికుమార్,గ్రామ పెద్దలు,ప్రజా గ్రంథాలయం అధ్యక్షుడు మండల రాజు, ఉపాధ్యక్షుడు తాళ్లపెల్లి సతీష్, గ్రంథాలయ కమిటీ సభ్యులు,సాధన యూత్,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు,గ్రామ యువకులు పాల్గొన్నారు.

గద్వాలలో అంబేద్కర్ విగ్రహం పునర్నిర్మాణం కొరకు సమీక్ష సమావేశం

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు అక్టోబర్ 19
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ నాయకులు చింతరేవుల ముని నాయకత్వంలో నిర్వహించిన గద్వాల జిల్లా కేంద్రంలో ఉన్న భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పునర్నిర్మాణం కొరకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని స్థానిక నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవిని,గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని, కాంగ్రెస్ నాయకులు గొర్రెలు మేకలు తెలంగాణ రాష్ట్ర చైర్మన్ సరిత తిరుపతయ్యని గద్వాల్ మున్సిపల్ చైర్పర్సన్ తుమ్మల జయలక్ష్మి కౌన్సిల్ సభ్యులను కలుపుకొని శిథిలావస్థలో ఉన్నటువంటి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తొందరలో పునర్నిర్మాణము చేపట్టడానికి ఒక కమిటీని నిర్ణయించి కమిటీ నిర్ణయం మేరకు అంబేద్కర్ వారసులు అఖిలపక్ష కమిటీ నాయకులు వివిధ ప్రజా సంఘ నాయకులు కుల సంఘ నాయకులు కార్యాచరణలో పాలుపంచుకోవాలని ఈ సందర్భంగా కమిటీ నిర్ణయం తీసుకున్నది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, ప్రజా సంఘాలు, సామాజిక ఉద్యమ నాయకులు, దళిత బహుజన నాయకులు, దళిత ఉద్యమ నాయకులు, అఖిలపక్ష కమిటీ నాయకులు, భీమ్ ఆర్మీ నాయకులు, స్వేరో నాయకులు పట్టణ ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు

చిగురుమామిడిలో ఘనంగా ఆర్ఎస్ఎస్ విజయదశమి ఉత్సవం

ధర్మాన్ని,సాంస్కృతిక విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 19
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ ఖండ కు చెందిన చిగురుమామిడి మండల కేంద్రంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విజయదశమి ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయంసేవకులు సంప్రదాయ గణవేష్ ధరించి శస్త్ర పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్ఎస్ఎస్ కరీంనగర్ ప్రచార ప్రముఖ్ గీకూరి శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి,శమీ పూజ నిర్వహించిన అనంతరం స్వయంసేవకులను ఉద్దేశించి ప్రసంగించారు. విజయదశమి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని,సమాజంలో ధర్మాన్ని, సాంస్కృతిక విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆర్ఎస్ఎస్ గత 100సంవత్సరాలుగా స్వచ్ఛందంగా దేశ సేవలో నిమగ్నమై ఉందని, వ్యక్తి నిర్మాణం ద్వారానే బలమైన,సమర్థవంతమైన దేశ నిర్మాణం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుత సమాజంలో యువత దేశభక్తిని పెంపొందించుకుని, సమాజ సేవా కార్యక్రమాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. కుల, మత భేదాలు లేకుండా సమాజమంతా ఏకతా భావంతో ముందుకు సాగినప్పుడే సుదృఢ భారత్ సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి స్వయంసేవకుడు పర్యావరణ పరిరక్షణ, కుటుంబ ప్రబోధన్, స్వదేశీ వస్తువుల వినియోగం వంటి పంచ పరివర్తన సిద్ధాంతాలను తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ఖండ కార్యవాహ ఆవుల కుమార్,మొగిలి సంపత్,మురళి పెద్ద సంఖ్యలో స్వయంసేవకులు,సంఘ పరివార్ నాయకులు,ప్రముఖులుగ్రామస్థులు పాల్గొన్నారు.

హైమాస్ లైట్లు ప్రారంభం

రాయికల్-మీడియా టుడే- అక్టోబర్ 19:

రాయికల్ మండలం రాజనగర్ తండాలో సోమవారం హైమాస్ లైట్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంపీ అరవింద్ హైమాస్ లైట్లకు నిధులు మంజూరు చేశారని... గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించిన ఎంపీకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో బిజెపి ఎల్లప్పుడు ముందుంటుందని గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని బిజెపి ఎస్టి మోర్చా జిల్లా మీడియా కన్వీనర్ గుగ్లావత్ జలపతి నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను నాయక్, నాగావత్ చందు, సభావాత్ గంగారం, గుగ్లవత్ శీల తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే

మంగళవారం,అక్టోబర్ 20, 2026

నస్పూర్ రోడ్డు ప్రమాద బాధితులకు న్యాయం చేయాలి

25 వేల పరిహారం అన్యాయం - నిరుద్యోగంతో యువత పెడదోవ పడుతుంది

భూగర్భ బావుల పునరుద్ధరణే శ్రేయస్కరం - టిడిపి పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు సంజయ్ కుమార్

మందమర్రి అక్టోబర్ 19

మందమర్రి, రామకృష్ణాపూర్ ప్రాంతాల్లో నెలకొన్న తీవ్ర ప్రజా సమస్యలపై, ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాద బాధితుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై టిడిపి పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మందమర్రి ఏరియా టిఎన్టియుసి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సెప్టెంబర్ మాసంలో నస్పూర్ క్రాస్ రోడ్ సమీపంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఆరుగురు నిరుపేద మహిళలు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. ఇటువంటి ఘోర విషాదం జరిగితే, బాధితుల కుటుంబాలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం కేవలం తూతూ మంత్రంగా 25 వేల రూపాయల ఆర్థిక సాయం అందించి చేతులు దులుపుకోవడం దారుణమని విమర్శించారు. కనీసం ఆ కుటుంబాలకు ఆసరాగా నిలిచేలా ప్రభుత్వ ఉద్యోగంతో పాటు మూడెకరాల భూమి కేటాయించి ప్రభుత్వం తన బాధ్యతను నిర్వర్తించాలని డిమాండ్ చేశారు.మందమర్రి, రామకృష్ణాపూర్ ప్రాంతాలు దాదాపు లక్ష జనాభాతో కళ కళ లాడుతున్నప్పటికీ, తగిన ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగ యువత దిక్కుతోచక చెడు అలవాట్లకు బానిసై తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే 40 వేల ఉద్యోగాలు ఇస్తామని ఘనంగా చెప్పిన మంత్రి అధికారంలోకి వచ్చాక ఉద్యోగాల భర్తీని విస్మరించి కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. ఈ ప్రాంతంలో పర్యావరణాన్ని, జీవనోపాధిని దెబ్బతీస్తున్న ఓపెన్ కాస్ట్ మైన్ల విస్తరణను ఆపాలని, స్థానిక ప్రజలకు మేలు జరిగేలా మళ్లీ భూగర్భ బావులను తెరిపించాలని స్పష్టం చేశారు. దీనివల్ల నిరుద్యోగులకు, స్థానికులకు పెద్ద ఎత్తున ఉపాధి లభించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వాసాల సంపత్, రాష్ట్ర ఎండి షరీఫా, ప్రధాన కార్యదర్శి కారం రాజు, మహిళా అధ్యక్షురాలు జూపాక సంధ్య, బునేని సుగుణ, ఉపాధ్యక్షులు కరేడే తిరుపతి, స్వప్న, విశాలక్ష్మి, అహల్య, జ్యోతి, పార్వతమ్మ, రాజేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మందమర్రి శివారులో గుట్టుగా పేకాట

టాస్క్‌ఫోర్స్ దాడుల్లో ఆరుగురి అరెస్ట్

86,230 నగదు, 6 సెల్‌ఫోన్లు, ఒక బైక్ సీజ్

మందమర్రి అక్టోబర్ 19

మందమర్రి ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు నిఘా కఠినతరం చేశారు. డబ్బులు పందెంగా పెట్టి గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు అకస్మాత్తుగా దాడులు నిర్వహించి, ముఠాను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని మందమర్రి శివారు ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్నట్లు టాస్క్‌ఫోర్స్ విభాగానికి పక్కా సమాచారం అందిన ఈ నేపథ్యంలో నార్కోటిక్ టీమ్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు నేతృత్వంలో ఎస్ఐ దీకొండ రమేష్, ఆర్ఎస్ఐ ప్రవీణ్ వారి సిబ్బంది సంయుక్తంగా ఆ ప్రాంతంపై ఆకస్మిక దాడి చేశారు. ఈ మెరుపు దాడిలో పేకాట ఆడుతున్న ఆరుగురు జూదరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి పేకాట కోసం ఉపయోగించిన 86,230 నగదుతో పాటు, 6 సెల్‌ఫోన్లు ఒక ద్విచక్ర వాహనంను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల అదుపులో ఉన్న ఆరుగురు నిందితుల్లో బెల్లంపల్లి, శాంతిఖని నివాసి వడ్డే కుమార్, బెల్లంపల్లి సోమగూడెంలోని దురిశెట్టి శ్రీనివాస్, మందమర్రికి చెందిన కర్ణ వెంకటేష్ ,మందమర్రి యాపల్ నివాసి సల్లు సతీష్, మందమర్రి మండలం మేడారానికి చెందిన సల్ల సాధానందం, బెల్లంపల్లి, సోమగూడెంకు చెందిన కొట్టే కిషోర్ లుగా గుర్తించిఅదుపులోకి తీసుకున్న నిందితులను, స్వాధీనం చేసుకున్న నగదు, సెల్‌ఫోన్లు, బైక్‌తో సహా తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం మందమర్రి పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. జూదం వంటి వ్యసనాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేసి సహకరించాలని వారు కోరుతున్నారు.

రైతులు ఫార్మర్ రిజిస్ట్రీని తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలి

చిగురుమామిడిలో జిల్లా వ్యవసాయ అధికారి చత్రు నాయక్..

చిగురుమామిడి అక్టోబర్ 19

చిగురుమామిడి మండల కేంద్రంలో రైతులకు సంబంధించి నిర్వహిస్తున్న ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు ప్రక్రియను జిల్లా వ్యవసాయ అధికారి,చిగురుమామిడి మండల ప్రత్యేక అధికారి చత్రు నాయక్ సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు.ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, రైతులు స్వయంగా రిజిస్ట్రేషన్ చేసుకునే సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ వ్యవసాయ పథకాలు, రైతులకు అందించే ప్రయోజనాలు పొందేందుకు ఫార్మర్ ఐడీ ఎంతో ముఖ్యమని తెలిపారు.మండల వ్యవసాయ అధికారి టీ పున్నశీచందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని,ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఉంటే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చిగురుమామిడి పాక్స్ చైర్మన్ చిట్టుమల్ల రవీందర్,ఏఈఓ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్ఎస్ఎస్ విజయదశమి ఉత్సవం

ధర్మాన్ని,సాంస్కృతిక విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది..

చిగురుమామిడి అక్టోబర్ 19

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ ఖండ కు చెందిన చిగురుమామిడి మండల కేంద్రంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విజయదశమి ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వయంసేవకులు సంప్రదాయ గణవేష్ ధరించి శస్త్ర పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్ఎస్ఎస్ కరీంనగర్ ప్రచార ప్రముఖ్ గీకూరి శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి,శమీ పూజ నిర్వహించిన అనంతరం స్వయంసేవకులను ఉద్దేశించి ప్రసంగించారు.విజయదశమి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని,సమాజంలో ధర్మాన్ని, సాంస్కృతిక విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఆర్ఎస్ఎస్ గత 100సంవత్సరాలుగా స్వచ్ఛందంగా దేశ సేవలో నిమగ్నమై ఉందని, వ్యక్తి నిర్మాణం ద్వారానే బలమైన,సమర్థవంతమైన దేశ నిర్మాణం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.ప్రస్తుత సమాజంలో యువత దేశభక్తిని పెంపొందించుకుని, సమాజ సేవా కార్యక్రమాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. కుల, మత భేదాలు లేకుండా సమాజమంతా ఏకతా భావంతో ముందుకు సాగినప్పుడే సుదృఢ భారత్ సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి స్వయంసేవకుడు పర్యావరణ పరిరక్షణ, కుటుంబ ప్రబోధన్, స్వదేశీ వస్తువుల వినియోగం వంటి పంచ పరివర్తన సిద్ధాంతాలను తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ఖండ కార్యవాహ ఆవుల కుమార్,మొగిలి సంపత్,మురళి పెద్ద సంఖ్యలో స్వయంసేవకులు,సంఘ పరివార్ నాయకులు,ప్రముఖులుగ్రామస్థులు పాల్గొన్నారు.

గీసుకొండలో అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

మహిళలతో కలిసి బతుకమ్మ పాటలకు నృత్యం చేసిన అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి

పాలడుగుల నాగరాజు, మీడియా టుడే, గీసుకొండ, అక్టోబర్ 19

గీసుకొండ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రాంగణంలో సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళల ఆటపాటలు, బతుకమ్మ పాటలు, నృత్యాలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి మహిళలతో కలిసి బతుకమ్మ పాటలకు నృత్యం చేసి ఉత్సాహాన్ని నింపారు.సంప్రదాయ బతుకమ్మ సంబరాల్లో భాగస్వాములై మహిళలతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని,మహిళల ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతిరూపమని పేర్కొన్నారు. గౌరమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలు ,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రమోదు, లక్ష్మీనారాయణ, రఘు,యాకోబు, జ్యోతి, సాంబ రెడ్డి, రామ్ రెడ్డి,గ్రామ పెద్దలు, యువకులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సాంప్రదాయ పాటలు,ఆటపాటలతో బతుకమ్మ వేడుకలను విజయవంతం చేశారు.

జేసీఐ నిర్మల్ స్ఫూర్తి ఆధ్వర్యంలో రెండు రోజుల ఎఫెక్టివ్

పబ్లిక్ స్పీకింగ్ EPS వర్క్‌షాప్ విజయవంతం

నిర్మల్: మీడియా టుడే: అక్టోబర్ 19, 2026:

నిర్మల్ పట్టణం లోని ఉత్సవ్ బంకెట్ హాల్ లో జేసీఐ నిర్మల్ స్ఫూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల ఎఫెక్టివ్ పబ్లిక్ స్పీకింగ్ (జూహ) వర్క్‌షాప్ విజయవంతంగా ముగిసింది. యువతలో వక్తృత్వ నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, సమర్థవంతమైన కమ్యూనికేషన్ మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ముఖ్య అతిథులు

ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి శ్రీ ఎప్ప ముత్యం రెడ్డి , డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే లయన్ వెంకట రమణ రెడ్డి , అధ్యక్షులు, లయన్స్ క్లబ్ ఆఫ్ నిర్మల్ గౌరవ అతిథిగా పాల్గొని కార్యక్రమానికి విశేష ప్రోత్సాహాన్ని అందించారు.

నిపుణుల ఆధ్వర్యంలో శిక్షణ

ఈ రెండు రోజుల వర్క్‌షాప్‌కు జేసీఐ ఇండియా 2024 నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మరియు జూహ 2026 పైలట్ ఫ్యాకల్టీ జేసీఐ రమేష్ దాడిగల ప్రధాన శిక్షకులుగా వ్యవహరించారు.అలాగే జేసీఐ సీనియర్ సభ్యులు, రీజియన్ డీ, జోన్ 12 జోనల్ వైస్ ప్రెసిడెంట్ జేజ× సేన్ మహేందర్ గుండం కో-పైలట్ ఫ్యాకల్టీగా పాల్గొని పాల్గొన్న వారికి విలువైన శిక్షణ అందించారు.వక్తృత్వంలో ఎదురయ్యే భయాన్ని అధిగమించడం, వేదికపై ఆత్మవిశ్వాసంతో మాట్లాడటం, ప్రసంగాన్ని సమర్థవంతంగా రూపొందించడం, ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా తమ అభిప్రాయాలను వ్యక్తపరచడం వంటి అంశాలపై ప్రాక్టికల్ శిక్షణ అందించారు.

అంగరంగ వైభవంగా నవ దుర్గా పీఠ క్షేత్రంలో అమ్మవారి ఉత్సవాలు..

ప్రతిరోజు శత చండీ యాగం...-నవరాత్రులు మహిళలచే ఒడిబియ్యం, ప్రత్యేక పూజలు..

అమ్మ ఆశీర్వాదం కోసం పసిపిల్లల తులభారం..- త్వరలోనే శృంగేరి పీఠాధిపతుల ఆదేశానుసారం జరగనున్న అమ్మవారి ప్రతిష్ట..

ఆలయ నిర్మాణం కోసం నిర్విర్యంగా కృషిచేసిన ట్రస్టు సభ్యులు..- తొమ్మిదవ రోజు మహిషాసుర మర్దినిగా అమ్మవారి అలంకారం..

నవరాత్రులు అన్న ప్రసాద వితరణ..- దాదాపు 200 నుండి 300 మంది స్వచ్ఛంద సేవకులు..

జగిత్యాల మీడియా టుడే- అక్టోబర్ 19

జగిత్యాల పట్టణంలోని నవదుర్గపీఠ క్షేత్రం వారు అమ్మవారి కృపాకటాక్షాలు జగిత్యాల పట్టణ వాసులందరిపై ఉండాలని 1996వ సంవత్సరంలో అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం ప్రారంభించారు..1999వ సంవత్సరంలో అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను పట్టణంలోని మార్కండేయ దేవాలయంలో 24 సంవత్సరములు ఎంతో ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు..

తదుపరి అమ్మవారి కోసం సొంత ఆలయాన్ని నిర్మించాలని తలంపుతో అమ్మవారి ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించి 24 సంవత్సరాల తర్వాత మార్కండేయ దేవాలయం నుండి అమ్మవారిని అంబారీ పై ఊరేగిస్తూ నవదుర్గ పీఠ క్షేత్రం వరకు భక్తుల స్వాగత తోరణాల మధ్య రహదారి అంత పవిత్ర జలముతో శుభ్రపరుస్తూ ఆకుపచ్చ తివారి పరిచి అమ్మవారిని భక్తులు ఘనంగా కీర్తిస్తూ మేళతాళాల మధ్య ఎదుర్కొని తీసుకురావడం జరిగింది..అమ్మ రజతోత్స వఉత్సవాలు నవదుర్గ పీఠాక్షేత్రంలో ఘనంగా జరిగాయి.. ఇప్పటికీ గత నాలుగు సంవత్సరాలుగా నవరాత్రి ఉత్సవాలు నవదుర్గ ఆలయంలో జరుగుతున్నాయి..ప్రస్తుతం ఆలయంలో అమ్మవారి గర్భగుడి నిర్మాణం పూర్తయినది.. అర్థం మండపం మహా మండప నిర్మాణాలు కొనసాగుతున్నాయి..

దేవాలయ నిర్మాణానికి దాతలు మరియు భక్తులు స్వచ్ఛందంగా సహకరిస్తున్నారు.

మహిషాసుర మర్దినిగా అమ్మవారి అలంకారం..

నవదుర్గపీఠ క్షేత్రం లో నవరాత్రి ఉత్సవాల లో భాగముగా అమ్మవారిని ప్రతిరోజు వివిధ రూపాలలో అలంకరించి భక్తులు పూజిస్తారు..తొమ్మిదవ రోజు అమ్మవారిని మహిషాసుర మర్దినిగా అలంకరించి భక్తులచే పూజలు అందుకుంది మా జగజ్జనని..

శృంగేరి పీఠాధిపతుల ఆదేశానుసారం జరగనున్న అమ్మవారి ప్రతిష్ట..

త్వరలోనే ఆ దుర్గమ్మ ఆశీస్సులతో శృంగేరి పీఠాధిపతుల ఆదేశానుసారం అమ్మవారి ఉత్సవాలు మరియు అమ్మవారి జరగనుందని భక్తులు విశ్వసిస్తున్నారు. అందుకొరకు ట్రస్ట్ సభ్యులు నిర్వీర్యంగా అమ్మవారి సేవలో భక్తితో పునీతులు అవుతున్నారు..

ప్రతిరోజు మహిళలచే అమ్మవారికి ఒడిబియ్యం, ప్రత్యేక పూజలు

దేవాలయంలో భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యమే కాకుండా మాతల చేత అమ్మవారికి నవరాత్రులు ఒడిబియ్యం సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది.. పట్టణంలోని చాలామంది మహిళలు అమ్మవారికి ఒడిబియ్యాన్ని సమర్పించి ప్రత్యేక పూజలలో పాల్గొంటూ అమ్మవారి కృపకు పాత్రులవుతున్నారు..

పసిపిల్లల తుల భారం

దేవాలయంలో పసిపిల్లలను అమ్మవారి ముందు తులభారం వేసే ఆనవాయితీ కూడా ఇక్కడ కొనసాగుతుంది.. సంతానం కాని చాలామంది ఇక్కడ అమ్మవారికి మొక్కుకున్న తర్వాత సంతానమైన సందర్భాలు అనేకం ఉన్నాయి అందులో భాగంగా వారు అమ్మ ముందు తులభారం వేస్తున్నట్టు తెలుస్తుంది, అంతేకాకుండా సాధారణ భక్తులు కూడా తమ పిల్లలు ఎలాంటి అనారోగ్య సమస్యలకు గురికా వద్దని భక్తితో అమ్మవారి ఎదుట వారిని తులభారం వేస్తున్నారు..

నవరాత్రులు అన్న ప్రసాద వితరణ..

పీఠాక్షేత్రం వారు నవరాత్రులు అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల కోసం మధ్యాహ్నం అల్పాహారం, రాత్రివేళ అన్న ప్రసాదం భక్తులకు అందిస్తున్నారు..ప్రతిరోజు దాదాపు పదివేల మంది భక్తులు అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరిస్తున్నారు. .ఇంతమంది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు రాకుండా చూసుకోవడానికి భక్తులు తమ వంతుగా సేవ చేస్తున్నారు..

రాయికల్ లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 19:

రాయికల్ పట్టణంలో సోమవారం బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. రంగు రంగుల పూలతో బతుకమ్మలు పేర్చి.. .సంప్రదాయ దుస్తులతో మహిళలు బతుకమ్మ ఆడారు. పట్టణంలోని అన్ని ప్రాంతాల నుండి బతుకమ్మతో వచ్చిన మహిళలు బస్టాండ్ లో మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లైంటింగ్, డిజె పాటలకు అనుగుణంగా నృత్యాలు చేశారు. అనంతరం బతకమ్మలను ఊరేగింపుగా పెద్ద చెరువు వద్దకు తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. బస్టాండ్ లో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పది అడుగుల బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా బతకమ్మ వేడుకలు జరిగాయి. మున్సిపల్ పాలకవర్గం, మహిళలు, యువతులు, చిన్నారులు, పట్టణ వాసులు తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరిపెల్లిలో శ్రీరామ హృదయ కలశ యాత్ర

రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 19:

రాయికల్ మండలం కుమ్మరిపెల్లి గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద సోమవారం జీయర్ స్వామి సప్తతి తిరునక్షత్ర శ్రీరామ హృదయ కలశ యాత్ర వికాస తరంగిణి బాధ్యులు వేల్పుల స్వామి యాదవ్, వేద పండితులు మరింగంటి రామగోపాల చార్యులు, రాజోజి సాయిరాంచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని, ధర్మబద్ధమైన కోరికలు నెరవేరాలని, లోక కళ్యాణం కోసం శ్రీరామ హృదయ కలశ యాత్ర జరుగుతుందని అన్నారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్, కొడిమ్యాల శేఖర్, రవి, శేఖర్, హరీష్, మనోజ్, సాయి, అజయ్, బాలు, నరేష్, శ్రీధర్, సుమ, లావణ్య, తేజ, సుష్మ, జ్యోతి, రజిత, సుజాత, లక్ష్మి, లత, భక్తులు తదితరులు పాల్గొన్నారు.